ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, ఆగస్టు 28, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VII నంబరు --2

శక సంవత్సరము - 1928, భాద్రపదం - 6

## MONDAY, THE 28th AUGUST, 2006

## 12 L.A. VII S. VOL-- VII No. - 2

6 - Bhadra, 1928 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఏడవ సమావేశము : ఎనిమిదవ రోజు )
సోమవారము, ఆగస్టు **28, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. సభా కార్యక్రమము

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. ప్రకటన

6. సంతాప ప్రతిపాదనలు

   1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కేతిరెడ్డి సూర్యప్రతాపరెడ్డి గారి మృతి పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. యానాది రెడ్డి గారి మృతి పట్ల
   3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఆనం సంజీవ రెడ్డి గారి మృతి పట్ల

7. ప్రభుత్వ బిల్లులు

   1. 2006, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు
   2. 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు
   3. 2006, ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు బిల్లు
   4. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ)(సవరణ) బిల్లు
   5. 2006, క్రిమినల్ ప్రక్రియా స్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
   6. 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాల మదింపు (సవరణ) బిల్లు

   (ప్రతిపాదించబడినవి)

8. లఘు చర్చ

   రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో నెలకొని ఉన్న వర్షాభావ పరిస్థితి గురించి (కొనసాగింపు)

------------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : First, let me read out the Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Dr. N. Janardhan Reddy Garu and others regarding " Failure of the Government in controlling Chickun Gunya and other Viral Fevers in the State."

2) An Adjournment Motion given notice of by Dr. Vijaya Rama Rao Garu and others regarding " The need to adopt a resolution for separate Telangana State."

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding " The problems of Telangana people due to inadequate irriagation and drinking water facilities inspite of the promises made by the Government."

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding " The measures to be taken for the development of irrigation facilities in Telangana Region."

5) An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu and others regarding " The celebration of Hyderabad Liberation Day by the Government."

6) An Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding " Expediting execution of railway line from Karimnagar to Nizamabad via Metpalli."

All these Adjournment Motions have been disallowed.

(టిఆర్ఎస్ శాసన సభ్యులు ప్లకార్డ్సు పట్టుకొని స్పీకర్ పోడియం వద్ద జై తెలంగాణా, జైజై తెలంగాణా అంటు నినాదాలు చేస్తూ నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్: చర్చ ద్వారా ఈ అంశాలన్నీ మాట్లాడడానికి స్కోపు వుంటుంది అల్లర్లు వల్ల కాదు. అన్నీ ఇస్యూస్ ఈ రోజు, నిన్న కాని అడ్జెర్నమెంటు మోషన్సులో ఇచ్చిన ప్రతి ఒక్క అంశాన్ని చర్చ ద్వారా టేకప్ చేద్దాము. ఫ్లోరు లీడర్సుతో మాట్లాడి చర్చకు తీసుకొని వద్దాము.

(Addressing Dr. G. Vijaya Rama Rao, who is standing at his seat) This is not the way that the House should continue. Your Party Members are testing everybody's patience. I am cautioning you. This is not the way to discuss issues in the House.

తెలంగాణా ఇష్యూ వున్నది, మిగతా సభ్యుల ఇష్యూస్ ఉన్నాయి. ఇవి అన్ని కూడా ఫ్లోర్‌లీడర్సుతో మాట్లాడి చర్చ టేకప్ చేద్దాము, మీరు ,మీ మీ స్థానాలలోకి పోయి కూర్చొండి, చర్చిద్దాము, ఆ విధంగా ఏదన్నా సాధించాలి కాని అల్లర్లతో కాదు. మీరు ప్రతి ఒక్కరి ఓపికను పరిక్షొఎడుతున్నారు.

(Repeated interruptions by TRS Members standing at the podium)

You can not hold this House for ever. Once again I am appealing to all the Hon'ble Members. Kindly resume your seats. You should not test everybody's patience. There is a limit for everything. విజయరామారావుగారు నేను మీకు ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. మీరు లేవనెత్తిన అంశాన్ని ఏ విధంగా చర్చించాలి ఫ్లోర్ లీడర్సుతో మాట్లాడి చర్చిద్దాము, మీరు సహకరించాలి. You can participate in the discussion. ఈ రోజు 4 వరోజు, 3 రోజుల నుంచి ఇదే అంశంపైన హౌస్ అడ్జెర్న్ అయినది. you have to help me.

(Repeated Interruptions)

మీరు వెళ్లి కూర్చొండి, నేను ఫ్లోర్‌లీడర్సును పిలిపించి మాట్లాడుతాను, మీరు మాట్లాడండి. చర్చ ఎప్పుడు ఏ విధంగా చర్చించడానికి స్కోప్ వున్నదో మాట్లాడి చర్చకు తీసుకొని వద్దాము. What more do you want? కాని ఈ విధంగా కాదు.

(టిఆర్ఎస్ శాసన సభ్యులు తెలంగాణాపై తీర్మానం చేయాలని నినాదాలు చేశారు)

మీరు చెప్పదల్చుకుంది చర్చ ద్వారా చెప్పండి, చర్చలో పార్టిసిపేట్ అయి చెప్పండి, ఈ విధంగా చెబితే ఏమి వస్తుంది. చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఈ అంశాన్ని మనం చర్చిద్దాము, చ ర్చ కూడా వుంది, సహకరించాలి. But I am sorry. This is not the way. If this is the case, I have to take necessary action. I can not allow the House to continue in this state.

(Interruptions)

విజయరామారావుగారు దయచేసి మీరు వినండి, మీరు మాట్లాడదల్చుకున్న అంశాన్ని లేవనెత్తిన అంశాన్ని చర్చ ద్వారా సభ ద్వారా ప్రజలకు చెప్పండి మీరు, కాని ఈ విధంగా కాదు. So much of flexibility has been adopted. We will discuss with all the Floor Leaders. ఏ విధంగా చర్చించాలో మాట్లాడుదాము. I am assuring you. We will take it up in the right form, but not like this. హౌస్ ఈ విధంగా కొనసాగడం బాగుండదు. ఎవరి ఓపికైనా ఒక లిమిట్ వుంటుంది అండీ. నేను మీకు స్కోప్ ఇస్తున్నాను, మార్గాలు చెబుతున్నాను, సహకరించాలి.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు, ప్రజలేమో చికిన్‌గున్యా పోరాటం, ప్రభుత్వ మేమో అవినీతికి ఆరటం అని ప్లకార్డ్సు ప్రదర్శించారు)

మీరు ఒక వేళ ఇదే విధంగా ఉండాలం టే, మీరు ఇదే పద్దతిలో ఉండాలి అంటే ... we can not go on like this. There is a limit for everybody's patience. I am once again requesting and appealing to all of you. ఈ విధంగా హౌస్ ఉండడానికి బాగుండందు, వీలుండదు. మీరు దయచేసి అర్ధం చేసుకోవాలి, మాట్లాడుదాము, మిగతా ఫ్లోర్‌లీడర్సుతో మాట్లాడి టేకప్ చేద్దాము.

(Repeated interruptions from TRS Members)

అవునండీ, ఇప్పుడు చర్చ టేకప్ చేయాలంటే హౌస్ ఆర్డర్లో కి రావాలి, ఈ విధంగా డిస్ ఆర్డర్లో ఉంటే ఇప్పుడు చర్చ ఏలా అవుతుంది? విజయరామరావుగారు రోజా మీతో అప్పీల్ చేస్తున్నాను ఇది చర్చిద్దాము, నేను ఫ్లోర్‌లీడర్సుతో మాట్లాడి సమయం దీనికి కేటాయిద్దామని చెబుతున్నాను. మీరు చెప్పదల్చుకుంది చర్చలో మాట్లాడండి, చెప్పండి కాని ఈ పద్దతి బాగుండదు.

Vijaya Rama Rao Garu, please come and meet me in my Chamber.

The House is now adjourned for half an hour.

**(The House then adjourned at 8-39 AM for half an hour)**

(సభ విరామానంతరం ఉదయం 9.32 నిమిషములకు తిరిగి సమావేశమైనది.)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌరవసభ్యులు స్పీకర్ పోడియంవద్ద నిలబడి నినదిస్తున్నారు. "జై తెలంగాణా, జైజై తెలంగాణా", " సాధిస్తాం, సాధిస్తాం, తెలంగాణా సాధిస్తాం", " తెలంగాణా అమరవీరులకు జోహార్, జోహార్", " తెలంగాణాపై శాసనసభలో చర్చ జరగాలి", " తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి", " చేయాలి, చేయాలి, తీర్మానం చేయాలి", " కె.సి.ఆర్. నాయకత్వం వర్ధిల్లాలి", " తెలంగాణా వ్యతిరేకుల్లారా, ఖబడ్దార్" అని ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు నినందించారు.)

MR. SPEAKER: Ample time has been given to you. ఈ అంశాన్ని ఏ పద్ధతుల్లో చర్చించాలో మీకు చెప్పాను. దయచేసి సహకరించండి.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): సర్, మైక్ ఇవ్వండి.

(అంతరాయం)

MR. SPEAKER: Once again I am appealing. దయచేసి మీరు మీ స్థానాల్లో కూర్చోండి. విజయరామారావుగారు, దీనిపై చర్చించటానికి మార్గం ఉందని చెబుతున్నాను. ఇదే పట్టింపుపైన ఉండటం సరికాదు. Now, Minister for Legislative Affairs.

(Interruptions)

Dr. Vijaya Rama Rao garu, please ask your Members to go back to their seats. I have told you earlier and I am once again requesting you that if you want to discuss the issue, I will give you an opportunity. But, you are all repeatedly stalling the proceedings. To-day is the fourth day. I request you to please go back to your seats. Kindly cooperate with the Chair.

(Interruptions)

It is my final appeal. Please go back to your seats. Yes. Minister for Legislative Affairs.

SRI K. ROSAIAH: Mr. Speaker, Sir, I beg to move:

"That under Sub-Rule 2 of Rule 300 of Rules of Procedures of Legislative Assembly, the following Members be suspended from the service of the House for the day"

Sarva Sri S. Bapu Rao, A. Chandra Sekhar, K.Eshwar, A. Govind Naik, Ch. Laxma Reddy, K. Laxma Reddy, V. Laxmikantha Rao, K. Lingaiah, K. Nagesh, Narayana Rao, N. Narsimha Reddy, T. Padma Rao, K. Prathap Reddy, S. Ramalinga Reddy, E. Ravinder Reddy, M. Satyanarayana Reddy, Dr. G. Vijaya Rama Rao, and Smt M. Padma Devender Reddy.

MR.SPEAKER: Motion moved. The question is:

"That under Sub-Rule 2 of Rule 300 of Rules of Procedures of Legislative Assembly, the following Members be suspended from the service of the House for the day"

Sarva Sri S. Bapu Rao, A. Chandra Sekhar, K.Eshwar, A. Govind Naik, Ch. Laxma Reddy, K. Laxma Reddy, V. Laxmikantha Rao, K. Lingaiah, K. Nagesh, Narayana Rao, N. Narsimha Reddy, T. Padma Rao, K. Prathap Reddy, S. Ramalinga Reddy, E. Ravinder Reddy, M. Satyanarayana Reddy, Dr. G. Vijaya Rama Rao, and Smt M. Padma Devender Reddy.

I request the suspended Members to kindly withdraw from the House.

(Interruptions)

I request you to kindly leave the House.

(At this stage, as the suspended Members were continued to stall the proceedings of the House, as directed by the Hon'ble Speaker, the Secretary of the Legislature Secretariat summoned the Marshals and accordingly, the suspended Members were taken out of the House by the marshals)

MR.SPEAKER: All the questions are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాౘ్రూప సమాధానములు (అనుబంధము -1)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House:

1. A copy of the Fifth Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2004-05, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

2. A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2004-05, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

3. A copy of the Fifth Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2004-05, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

## ప్రకటన

MR.SPEAKER: I have to make an announcement that Sri G. Kishan Reddy, M.L.A. along with others were arrested on 28-08-2006 while proceeding towards the Andhra Pradesh Legislative Assembly by raising slogans against the Government and for obstructing the public life, later he was released on personal bail on the same day.

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కేతిరెడ్డి సూర్యప్రతాపరెడ్డి గారి మృతి పట్ల

MR.SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri Kethireddi Surya Prathapa Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Kethireddi Surya Prathapa Reddy was born on 1st May, 1954. He repreasented as MLA from Dharmavaram Assembly Constituency in Ananthapur District during 1999-2004. He strived for the development of his Constituency.

He passed away on 17th April, 2006. He was 52 years.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. యానాది రెడ్డి గారి మృతి పట్ల

2. This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Yanadi Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri K. Yanadi Reddy was born on 2nd February, 1931. He represented as MLA from Kavali Assembly Constituency in Nellore District during 1978-83, 1985-89 and 1989-94. He served as Chairman to the Kavali Panchayathi Samithi. He served as a Minister for Endowments. He strived for the development of his Constituency.

He passed away on 05th May, 2006. He was 65 years.

### 3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఆనం సంజీవ రెడ్డి గారి మృతి పట్ల

3. This House places on record its deep sense of sorrow at the demise of Sri Anam Sanjeeva Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Anam Sanjeeva Reddy was born in 1923. He represented as MLA from Athmakur Assembly Constituency during 1959, 1962-67 and Rapur Assembly Constituency during 1967-72 in Nellor District. He served as a Minister for Civil Supplies in the Cabinet of Late Sri Kasu Brahmananda Reddy. He strived for the development of his Constituency.

He passed away on 08th May, 2006. He was 83 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed souls.

(The House then observed silence for two minutes as a mark of respect to the departed souls.)

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO: Mr. Speaker, Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2006"

MR.SPEAKER: Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2006"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

### 2. 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI J.C. DIWAKAR REDDY: Mr. Speaker, Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006"

MR.SPEAKER: Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

### 3. 2006, ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH: Mr. Speaker, Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Para Medical Board Bill, 2006"

MR.SPEAKER: Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Para Medical Board Bill, 2006"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

ఉ9.40

## 4. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ)(సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH: Mr. Speaker, Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2006"

MR.SPEAKER: Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2006"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

## 5. 2006, క్రిమినల్ ప్రక్రియా స్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. RAMAKRISHNA: Mr. Speaker, Sir, I beg to move:

"that leave be granted to introduce the Criminal Procedure Andhra Pradesh (Amendment) Bill, 2006"

MR.SPEAKER: Motion moved. The question is:

"that leave be granted to introduce the Criminal Procedure Andhra Pradesh (Amendment) Bill, 2006"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

## 6. 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాల మదింపు (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA: Mr. Speaker, Sir, I beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2006"

MR.SPEAKER: Motion moved. The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2006"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

## లఘు చర్చ

## రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో నెలకొని ఉన్న వర్షాభావ సరిస్థితి గురించి (కొనసాగింపు)

Now the discussion will be continued on the subject of drought.

శ్రీ కె. మోహన్ రెడ్డి ( నల్లమడ): అధ్యక్షా, కరువు మీద జరుగుతున్న చర్చలో పాల్గొనడానికి నాకు మొదటిసారిగా అవకాశం కల్పిస్తున్నందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ కరువు మీద చర్చలో పాల్గొనడానికి నేను వారం రోజుల నుంచి వెయిట్ చేస్తున్నాను. ఎందుకంటే మా అనంతపురం జిల్లాకు కరువు ఏమైనా పట్టుకుందేమోనన్న భయం పట్టుకుంది. ముఖ్యంగా మా అనంతపురం జిల్లా యొక్క కరువు ఆక్రందనలు వినిపించాలని నేను అవకాశం కోసం కాచుకోవడం జరిగింది.

ఉ.9.50

అనంతపురం జిల్లాలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ అరవై సంవత్సరాలలో దాదాపుగా 33 సార్లు కరువు రావడం జరిగింది. ఈ విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది. స్వతంత్ర్య భారతదేశంలో జైసల్మేర్ ప్రాంతం తర్వాత ఈవిధంగా కరువు బారిన పడిన జిల్లా అనంతపురం జిల్లాయేనని చెప్పవచ్చు . ఎందుకంటే మన భారతదేశ ంలో అత్యంత తక్కువ వర్షపాతం కల్గిన జిల్లా జైసల్మేర్ అయితే రెండవ జిల్లా అనంతపురం జిల్లాయని పేర్కొనడం జరిగింది. అనంతపురం 63 మండలాలు ఉన్న అతి పెద్ద జిల్లా . ఈ 63 మండలాల్లో జూన్, జూలై, ఆగస్ట్ మాసాలలో దాదాపు 35 మండలాలలో 50 శాతం తక్కువ వర్షం పడడం జరిగింది. మిగతా 25 మండలాలలో ఒకటి నుంచి యాభై శాతం పడినా, అది కూడా వేరుశనగ విత్తనాలు వేసుకోవడానికి అనుకూలంగా లేకుండా పోయింది. మా రాయలసీమలో గతంలో ఒక నానుడి ఉండేది. రాయలు ఏలిన రత్నాల సీమని అనేవారు. ఆవిధంగా వుందో లేదో , లేక ప్రాస కోసం ఆవిధంగా అన్నారో ఏమో తెలియదు గాని ఈరోజు అనంతపురం జిల్లాలో కనబడేవి బీడు భూములు, బోడి కొండలు, ఎండిపోయిన పంటలు, ఇంకిపోయిన చెరువులు, వలసలు, కబేళాలకు తరలిపోతున్న పశుసంపద, నిరుద్యోగం . అత్యంత ముఖ్యమైన విషయమేమంటే వ్యభిచార గృహాలకు తరలిపోతున్న యువతులు మనకు దర్శనమిస్తుంటారు.

ఈవిధంగా వ్యభిచార గృహాలకు యువతులు తరలిపోవడానికి ముఖ్య కారణం ఆర్థిక ఇబ్బందులే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. వారు ఇష్టంతో పోతున్నది కాదు, ఆర్థిక ఇబ్బందులే వారిని అటువైపు తీసుకెళుతున్నాయి. అన్నింటికంటె ముఖ్యమైనదేమంటే, తల్లిదండ్రులే ఈవిధంగా ప్రోత్సహించి పంపించడం జరుగుతోంది. ఇంతకు ముందు బ్రిటిష్ పాలకులు జరిపిన సర్వేలో కూడా అనంతపురం జిల్లా ఎడారి ప్రాంతం అయిపోతుందని చెప్పడం జరిగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు పి.వి. నర్సింహారావుగారి ఆధ్వర్యంలో అప్పటి కాంగ్రెస్ ఎంపీలు, ఎంఎల్ఏలు, విలేకర్లు జైసల్మేర్‌కు పోయి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి అంతకన్నా ఎక్కువగా అనంతపురం జిల్లా కరవు బారిన పడే ప్రమాదం ఉందని చెప్పడం జరిగింది. దాన్ని డిడిపి జిల్లాగా గుర్తించి రాష్ట్రం ఇచ్చే నిధులేగాకుండా కేంద్రప్రభుత్వం నుంచి కూడా అదనంగా నిధులు ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా ఈనాడు అనేక రకాలుగా నిధులు ఇస్తున్నా, మా ముఖ్యమైన బాధంతా సాగునీటికి సంబంధించే . ఎన్ని నిధులు ఇస్తున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా మా సాగునీటి సమస్యలను తీర్చలేకపోయాయి. దాదాపు 23 లక్షల ఎకరాలు సాగుకు అనుకూలంగా వుంటే దాంట్లో 21 లక్షల ఎకరాలు వర్షాధార భూములున్నాయి. 23 లక్షల ఎకరాలలో 21 లక్షల ఎకరాలు వర్షం మీద ఆధారపడి సాగు చేయడమంటే ఎంత కష్టమైన పని, ఏవిధంగా రైతులు నష్టపోతున్నారో గమనించాలని కోరుతున్నాను.

అనంతపురం జిల్లాలో చిత్రావతి, పాపాగ్ని, పెన్నా వంటి పెద్ద నదులున్నా, అవి ఎప్పుడూ పారిన దాఖలాలు లేవు. దాదాపు, పది ఇర వై సంవత్సరాల నుంచి చూస్తున్నాం, ఏ ఒక్క రోజు కూడా వాటిలో పూర్తి స్థాయిలో ప్రవాహం ఉన్నట్లు మేము చూడలేదు. మాకు పిఏబిఆర్, సిజిపి, పెడవల్లి వంటి పెద్ద జలాశయాలు ఉన్నా వాటికి నీళ్లు లేక ఎప్పుడూ ఎండిపోయే ఉంటాయి. గత సంవత్సరంలో మాత్రం ఎక్కువగా వర్షాలు రావడం మూలంగా చెరువులు నిండడం జరిగింది. ఎప్పుడో రాయల కాలంలో నిర్మించిన ఈ చెరువుల క్రింద సాగవుతున్న భూమి ఒక లక్ష ఎకరాలు మాత్రమే . 23 లక్షల ఎకరాలలో ఒక లక్ష ఎకరాలు మాత్రమే ఈచెరువుల క్రింద సాగయ్యే పరిస్థితి వుంది. ఈ జూన్, జూలై, ఆగస్ట్ మాసాలలో 220 ఎంఎం వర్షం రావలసి వుండగా, కేవలం ఈ మాసాలలో 103 ఎంఎం మాత్రమే వచ్చింది. వర్షం పడిన మండలాలలో వేసిన వేరుశనగ కూడా పూర్తిగా ఇప్పుడు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. మిగతా మండలాలలో ఈ వేరుశనగకు కావలసిన వర్షం పడక అక్కడి రైతులు విత్తనాలు కూడా అమ్ముకుంటున్న పరిస్థితి వుంది. వేరుశనగ పంట దాదాపు 8 లక్షల హెక్టార్లలో సాగు చేయవలసివుంటే ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగు చేయడం జరిగింది. వాటికి కూడా సరైన అదనులో వర్షాలు లేకపోవడం వల్ల అంతా ఎండిపోయే పరిస్థితి ఈరోజు ఏర్పడింది. చాలా దయనీయమైన పరిస్థితులు ఈనాడు జిల్లాలో నెలకొని వున్నాయని మనవి చేస్తున్నాను. కదిరి, నల్లమడ నియోజకవర్గాలలో దాదాపు 95 వేల హెక్టార్లలో సాగుచేయవలసి వుంటే కేవలం 35 వేల హెక్టార్లు మాత్రమే సాగు చేయడం జరిగింది. ఆ పంటలు కూడా ఎండిపోయే పరిస్థితి వచ్చింది. వర్షాభావ పరిస్థితుల వల్ల వేసిన పంట కూడా చేతికందక రైతు ఆర్థికంగా ఎంత దెబ్బతింటున్నాడో మనం జిల్లాలో చూస్తున్నాం .

అధ్యక్షా, ఈ కరవు పరిస్థితుల దృష్ట్యా 1956 లో తాడిపత్రిలో ఒక గంజి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తాడిపత్రికి వచ్చినపుడు ఈ గంజి కేంద్రాన్ని చూసి, అక్కడ ఏమి పోస్తున్నారు, ఏమిటది అని వాకబు చేస్తే – ఈ ప్రాంతంలో కరవు నెలకొని వుంది, ప్రజలకు గంజి పోస్తున్నారని అక్కడ వున్న వాళ్లు చెప్పడం జరిగింది. దాని రుచి చూడాలని చెప్పి అడిగి రుచి చూసిన తర్వాత ఆయన కంట తడిపెట్టారట . ఇంత దయనీయమైన పరిస్థితుల్లో ఈ జిల్లావాసులు ఎలా వుంటున్నారని

ఆయన ఆరోజు బాధపడడం జరిగింది. అంటే ఎన్నో సంవత్సరాలుగా మేము బాధలు పడుతున్నాం, బాధలు అనుభవిస్తున్నాం . అధ్యక్షా, కరువంటే కేవలం ఒక్క పంట పోవడమే కాదు. ఆర్థికపరమైన, సామాజికపరమైన, వైద్య, విద్య, రాజకీయపరమైన అనేక సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈరోజు ఫ్యాక్షనిజం అనంతపురం జిల్లాలో ఏర్పడిందంటే దానికి ముఖ్యమైన కారణం – వెనుకబాటుతనమే. ఎప్పుడైతే పంటలు బాగా పండకుండా, యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతుందో అప్పుడు పరిస్థితులు మారిపోతాయి. మా ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి లేకపోవడం వల్ల చాలా మంది ఉగ్రవాదం వైపు, ఫ్యాక్షనిజం వైపు మొగ్గుచూపడం జరుగుతోంది. కాబట్టి ఇన్ని విధాలుగా మా జిల్లా నష్టపోతోంది. అందుచేత మేము కోరేదేమంటే, ఏదో ఎప్పటికపుడు సంవత్సర కాలంలో పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్‌లు ఇవ్వడం కాదు. శాశ్వతంగా ఈ కరవును మా ప్రాంతం నుంచి పారద్రోలే పథకాలు కావాలి మాకు. ఏ ప్రభుత్వమైనా సరే, ప్రస్తుతం వున్న కాంగ్రెస్ ప్రభుత్వం గాని, ఇంతకు ముందున్న ప్రభుత్వాలు గాని ఆ దిశలో దోహదపడే పని చేయలేదని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఏ ప్రభుత్వం కూడా మా ప్రాంతం నుంచి కరవును శాశ్వతంగా పారద్రోలే చర్యలు చేపట్టలేదు. అయితే ఈరోజు ముఖ్యమంత్రిగారు ఆ దిశలో కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. హంద్రీ–నీవా పథకాన్ని చేపట్టడం వల్ల మా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశ్యం వల్ల కొంతలో కొంత మేలు జరుగుతోంది.

ఈరోజు అనేక నినాదాలు వస్తున్నాయి. తెలంగాణా వాదం, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తదితరవి వస్తున్నాయి. కాని మేము ఈరోజు సాగునీటి కోసం పోరాడడం లేదు. మేము అడుగుతున్నది తాగునీరు . తాగునీటికి కూడా నోచుకోని మేము మా ఆక్రందనలు వినిపించడంలో కూడా వెనుకబడి ఉన్నామంటే మా పరిస్థితులు ఎంత దయనీయంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈరోజు వరదల గురించి ప్రతి ఒక్కరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద సహాయం గురించి గాని, వరదల్లో నష్టపోయిన సోదరులను గాని నేను తప్పు పట్టడం లేదు. వరదలు తాత్కాలికంగా గొప్ప నష్టం కలుగజేస్తే, కరవన్నది సంవత్సరాల తరబడి మా జీవితాలతో ఆడుకుంటూ, రైతులను ఆత్మహత్యలకు ప్రేరేపించడం, కూలీలు వలసలు పోవడం, వారి ఆర్థిక పరిస్థితిని, కుటుంబాల జీవితాలను ను చిన్నాభిన్నం చేయడం జరుగుతోంది. ఆకలి చావుకన్నా, కరవు చావు కన్నా వరద చావు ఎంతో సుఖమని మాకనిపిస్తోంది. ఒకసారి ఏదో వరదలు వస్తాయి, మనకు నష్టం కలుగుతుంది . కాని ఈ కరవు మూలంగా ఆకలితో అలమటించి, కృశిస్తూ తరతరాలుగా కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి, ఎంతో నష్టాన్ని కలుగజేస్తోంది . ఈసందర్భంగా మీరు అనుమతిస్తే ఒక విషయాన్ని చెబుతాను. '' కరవు సీమలో నీళ్లు లేవన్నదెవరు, కబేళాలకు వెళుతున్న గోమాతల కళ్లల్లో చూడు నీళ్లు కన్నీళ్లు, కరవు సీమలో నీళ్లు లేవన్నదెవరు, కలకత్తా , బొంబాయి వేశ్యా గృహాలలో పడుపు వృత్తితో కడుపు నింపుకుంటున్న కరవు సీమ చెల్లెళ్ల కళ్లల్లో చూడు నీళ్లు కన్నీళ్లు , కరవు సీమలో నీళ్లు లేవన్నదెవరు, కరాళ కరవు సర్పం పడగనీడలో సర్వస్వమూ కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతన్నల కళ్లల్లో నీళ్లు చూడు కన్నీళ్లు . మేము ఈరోజు పడుతున్న తపన సాగునీటికి సంబంధించి కాదు. మా తపనంతా కూడా తాగునీటి కోసం . ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ విషయం మీద దృష్టి సారించకుండా ఎప్పటికపుడు తాత్కాలికంగా పంట నష్టపరిహారం ఇస్తున్నాం, ఇన్సూరెన్స్ ఇస్తున్నామని చెప్పి కాలం గడుపుతున్నారేగాని శాశ్వతంగా కరవునుండి ఈ అనంతపురం జిల్లాను బయటవేయడానికి ప్రణాళికలు రూపొందించకపోవడం చాలా శోచనీయం . అనేక చేతివృత్తులు మాయం కావడం జరుగుతోంది. రైతులు తమకుండే పశువులను కబేళాలకు తరలించడానికి, యుక్త వయసు వచ్చిన ఆడపిల్లలు వేశ్యా గృహాలకు తరలిపోవడానికి, యువత నిస్పృహకు గురై ఉగ్రవాదం వైపు, ఫ్యాక్షనిజం వైపు పోవడానికి ఈ కరవు అవకాశం కల్పిస్తోంది. ఎంతోమంది

రైతులు ఈరోజు పంట పెట్టడానికి వారి భార్యల తాళిబొట్లు కుదువబెట్టి, తర్వాత పంట రాక రైతులు బ్యాంకుల్లో అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

అనంతపురం జిల్లాలో దాదాపు 9.80 లక్షల పశు సంపద వుంది. మనకు తాగునీరు లేకపోతే ఏదో ఒక విధంగా చేసుకోవచ్చు గాని పశువులకు ఏర్పాటు చేయలేని పరిస్థితి వుంది. ఈ బాధలన్నీ పడలేక చాలా మంది రైతులు పశువులను పెంచలేక వాటిని కబేళాలకు తరలించడమన్నది చాలా సామాన్యమైన విషయం జిల్లాలో . పశువులకు సంబంధించి 18 లక్షల మెట్రిక్ టన్నుల గ్రాసం అవసరమైతే 14 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ ఉందని చెబుతున్నారు అధికారులు. ఈ సెప్టెంబర్ మాసానికి అది కూడా అయిపోతుంది. రాబోయే కాలంలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల గ్రాసం అవసరముంది, దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ. 10 .00

దానికి సంబంధించిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము. 1990లో రైతులు తీసుకున్న లోన్సు రు.65 కోట్లు ఉంటే 2000 సంవత్సరానికి రు.250కోట్లకు పెరిగింది. అంటే పది సంవత్సరాలలో 500 శాతం పెరిగింది. రాబోయే కాలంలో ఇంకెంత పెరుగుతుందో ఊహించుకోవచ్చు. రైతులు అప్పు చేసింది కాదు. వడ్డీకి వడ్డీ పెరగడం వల్ల బకాయిలు పెరగడం జరిగింది. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుంది. రాయలసీమలో కొన్ని కొన్ని ప్రాంతాలలో చాలామంది పెండ్లిళ్లు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. చిన్న, సన్నకారు రైతులు కాదు. 15, 20, 40 ఎకరాలు ఉండేవారుకూడా పెండ్లిళ్లు చేసుకోకుండా ఉన్నారు. ఒకటి , రెండు పెండ్లిళ్లు జరిగినా కొండల దగ్గరకో, తిరుపతికో జీపులో వెళ్లి చేసుకుని వస్తున్నారు. వారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో మీరు ఆలోచించాలి. రైతుల ఆత్మహత్యలు రాను రాను ఎక్కువ అవుతున్నాయి. కాని తగ్గే పరిస్థితి లేదు. 1997-98 నుండి ఇప్పటి వరకు ఈ పరంపర కొనసాగుతుంది. వివిధ పార్టీ నాయకులనూ, వామ పక్ష పార్టీలనూ , ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశంనూ ఆ దిశగా ఆలోచించాలని కోరుతున్నాము. మిగతా జిల్లాల లాగా కాకుండా అనంతపురం జిల్లా మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఆలోచించాలి. కరువుబారి నుండి బయటపడవేయాలని ముఖ్యమంత్రిగారిని, ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. నష్ట పరిహారం రాలేదని, సహాయం రాలేదని ప్రతి సంవత్సరం భిక్షకుల్లాగ ప్రతి ప్రభుత్వాన్ని అడుక్కుంటున్నాము. నీటిని గురించి మాట్లాడే హక్కు కూడా లేకుండా పోతుంది. త్రాగునీరు లేక కటకటలాడుతున్నాము. ఇళ్లలో ఉండి టివిలో చూస్తే సముద్రంలోనికి ఎంత నీరు వృధాగా వెళుతుందో చూస్తే చాలా బాధగా ఉంది. ఆ నీటిని మాకు ఎందుకు మళ్లించలేకపోతున్నారు? కె.ఎల్. రావుగారు, కాటన్ దొరగారు చాలా మంచి ప్రణాళికలు చెప్పారు. ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెడుతున్నాయి కాని ఎందుకు చేయలేరు? నదుల అనుసంధానం ఎందుకు చేయడం లేదు? సముద్రంలోకి పోయే నీటిని మేము ఎందుకు వినియోగించుకోకూడదు? దానికి సంబంధించిన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. వర్షాభావ పరిస్థితులున్నా మా రైతులకు కనికరం ఎక్కువ. అనంతపురం జిల్లా గురించి మీడియాలో మీరు చూస్తున్న హత్యలు, రాజకీయ హత్యలు, వ్యక్తిగత కక్షలు చూస్తే చాలా ఘోరమైన జిల్లా అని అనుకుంటారు. కాని కోస్తాలో వరదలు, తుఫానులు వచ్చినప్పుడు మా ప్రజల సహాయం తీసుకొని కరువు నిధులు మా చేతులతో పంపిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ కరువు జిల్లాకు సంబంధించి రైతులకు ప్రత్యేక మైన ప్యాకేజి ప్రకటించడం, సాగునీటికి సంబంధించి నికర జలాలు కేటాయించాలని మా డిమాండు. నాలుగైదు ఏళ్లకు వరద నీటిని కేటాయించడం కాకుండా ప్రత్యేక పథకం ద్వారా నికర జలాలు కేటాయించాలి. ఈ రోజు దాదాపు 8.5 లక్షలలో వేరుశెనగ సాగు చేస్తే ఐదు లక్షల

హెక్టార్సులోనే విత్తనాలు వేయడం జరిగింది. అయినా వర్షాలు లేక ఆ విత్తనాలు మొలవడం లేదు. ప్రతి సంవత్సరం వేరుశెనగ మీద ఆధారపడి రైతులు ఎంతో నష్టపోతున్నారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించి దానికి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలి. వాటికి సబ్సిడీ, విత్తనాలు ఇస్తామంటే సరిపోదు. ఆ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. గిట్టుబాటు ధర లేకుంటే ఆ ప్రత్యామ్నాయ పంటకు అర్థం లేదు. వేరుశెనగకు హిపర్క్యులోసిస్ రావడం వల్ల రైతులు చాలా నష్టపోవడం జరిగింది. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించవలసిన సమయం వచ్చింది. సబ్సిడీ ఇవ్వడం కంటే ఉత్పత్తికి అనుకూలమైన పంటలను ప్రోత్సహించాలి. ఉత్పత్తి ఏమీ లేకుండా చేసే ఆర్థిక సహాయం, పంటలు పండలేదని కన్నీళ్లు తుడిచి సహాయం చేస్తున్నామనే దానికన్నా ప్రత్యామ్నాయ పంటలు వేయించి ఆర్థిక స్వావలంబన కల్పిస్తే బాగుంటుంది. పంట రుణాలపై వడ్డీ మాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. ఇన్‌పుట్ సబ్సిడీలు, ఇన్స్యూరెన్సులు కాకుండా మా స్వంత కాళ్లమీద మేము నిలబడాలి. సాగునీటికి అనుకూలమైన పద్ధతిని మీరు ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. శాశ్వత ప్రాతిపదిక మీద చర్యలు చేపట్టకపోతే రాబోయే కాలంలో అనంతపురం జిల్లాఎడారి అవుతుందని ఏనాడో చెప్పడం జరిగింది. అందుకు గత ప్రభుత్వాల పద్ధతులు దానికి దోహదం చేస్తున్నాయి. కరువు వచ్చినప్పుడు, ఎలక్షన్సు వచ్చినప్పుడు ఆ విధంగా ప్రకటనలు చేయడం జరుగుతుంది. వామపక్ష నాయకులకు ఆ విధమైన సూచనలు ఇచ్చి సహాయం చేయాలని కోరుకుంటున్నాను. కంది, సజ్జ, మినుములు, ఉలవలు మొదలైన ప్రత్యామ్నాయ పంటలకు 75 శాతం సబ్సిడీ ఇచ్చి రైతులను ప్రోత్సహించాలి. పండ్ల తోటల పెంపకానికి పూర్తి సబ్సిడీతో ప్రోత్సాహం ఇవ్వాలి. చిత్తూరు జిల్లాలో లాగా పాల వెల్లువ ఇక్కడ కూడా పెట్టి ప్రతి నియోజక వర్గానికి బులక్ ఫుల్లర్స్‌ను పెట్టి, మిల్క్ చిల్లింగ్ సెంటర్ పెట్టి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ పథకాలు అనేకం వస్తున్నాయి. వాటిలో జరిగే అవినీతిని అరికట్టలేకపోవడం వల్ల ఆ పథకాలు లబ్ధిదారులకు చేరడం లేదు. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కొన్ని సరైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. రైతులకు అంతో, ఇంతో వెసులబాటు కల్పించడం జరిగింది. ఉచిత విద్యుత్తు ఇవ్వడం, పాత బకాయిలు మాఫీ చేయడం వల్ల వారికి కొంత ఉపశమనం కలిగింది. హంద్రి నీవా మొదటి, రెండవ దశ నిర్మాణాలు చేపట్టడం కొంత ఊరట కలిగించే విషయం . హెచ్ఎల్‌సికి అదనంగా పది టిఎమ్‌సిల నీటిని కేటాయించి దానికి సంబంధించి ఒక జి. ఓ. ఇష్యూ చేయడం జరిగింది. ఈ సంవత్సరంలో దాదాపు రు.133 కోట్ల ఇన్స్యూరెన్సు రావడం, వేరుశెనగ ఉత్పత్తికి విత్తన పంపిణీకి సంబంధించి రు.32 కోట్ల సబ్సిడీని భరించడం జరిగింది.

ఉ. 10.10

అంతేకాకుండా ఇన్‌పుట్ సబ్సిడీ 80 కోట్ల రూపాయల వరకు ఇవ్వడం జరిగింది. బ్యాంకు వడ్డీలను ఆరు శాతం తగ్గించడం, తక్షణ అవసరాల కోసం 9 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆత్మహత్య చేసుకున్న రైతులకు లక్ష యాభై వేల రూపాయల ప్యాకేజ్ ఇవ్వడం జరిగింది. కొంతలో కొంత వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. పైలెట్ ప్రాజెక్ట్‌లను కూడా ఈ ప్రభుత్వం అనౌన్స్ చెయ్యడం జరిగింది. దానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అదే విధంగా గొర్రెల బీమా పథకాన్ని పూర్తి స్థాయిలో అమలుజరపాలని కోరుకుంటున్నాను. జాతీయ ఉపాధి హామి పథకంలో కొన్ని లొసుగులు జరుగుతున్నాయి, అర్హులైన వారందరికి ఇవ్వాలని నేను కోరుతున్నాను. గత సంవత్సరం ఇచ్చిన పెన్షన్స్‌లో అనర్హులైన వారికి ఎక్కువగా ఇచ్చారు, అర్హులైన వారికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అన్నింటికి శాశ్వతమైన పద్ధతుల మీద చర్యలు తీసుకోవాలని, అయితే వీటన్నింటికీ మూల కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యం. కేశవ్ గారు మాట్లాడేటప్పుడు హంద్రీ-నీవా గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

హంద్రీనీవ అనేది ఆయన నియోజకవర్గం గుండా వస్తుంది. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో హంద్రీనీవాకి దాదాపు మూడుసార్లు శంఖుస్థాపన చెయ్యడం జరిగింది. ఈరోజు రైతుల మీద ఇంత ప్రేమ చూపిస్తున్నారు వీరు. మహానుభావుడు ఎన్.టి. రామారావు గారి గురించి ఏ విధమైన విమర్శ చెయ్యదలచుకోలేదు నేను. ఆయనకు మంచి సద్భావన ఉంది. ఆయన హంద్రీనీవాకు శంఖుస్థాపన చెయ్యడం జరిగింది కాని నిధులు కేటాయించలేదు. తరువాత దాదాపు రెండుసార్లు చంద్రబాబు నాయుడు గారు శంఖుస్థాపన చెయ్యడం జరిగింది. ఒకసారి నాలుగు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఎప్పుడు ఎలక్షన్స్ వస్తే అప్పుడు వీళ్లకి హంద్రీనీవా గుర్తుకు వస్తుంది. ఇప్పుడు వెంకట్రాంరెడ్డి గారు ప్రెజెంట్ ఎం.పి. ఆయన అప్పుడు అక్కడికి వెళ్తే, చొక్కాలు చింపించిన ఘనత కూడా వారికే దక్కుతుంది. మా ముఖ్యమంత్రి గారు వచ్చిన వెంటనే హంద్రీనీవా మొదటి దశ పనులను ప్రారంభించడం, దాదాపు పదమూడు వందల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా రెండవ దశ పనులను గత మార్చిలో ప్రారంభించడం, దానికి సంబంధించి పద్దెనిమిది కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. కేశవ్ గారి ఫాదర్ ముందు నుండి కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. మరి కేశవ్ గారు ఏ విధంగా తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులయ్యారో తెలియదు. వాళ్ల నాయకుడు చెప్పే కమ్మని ఉపన్యాసాలకు, మాటలకు లోబడి అక్కడికి పోయారో తెలియదు.

అధ్యక్షా, హెచ్.ఎల్.సికి సంబంధించి కాలువ మరమ్మత్తుల కోసం 20 కోట్ల రూపాయలు ఆ రోజు వాళ్లు విడుదల చెయ్యలేదు. ఈరోజు రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత రిపేర్స్ కోసం నలభై కోట్ల రూపాయలు విడుదల చెయ్యడం జరిగింది. రెండు కోట్ల రూపాయలు అడిగినా వాళ్లు విడుదల చెయ్యలేదు, చాలా బాధపడిపోయారు. ఆ కాలువ మరమ్మత్తుల కోసం సాగునీటిని తీసుకురావడం కూడా జరిగింది. ఎన్నికలప్పుడు మాటలు చెప్పి ఓట్లు దండుకోడానికి కాదు. శాశ్వతంగా కరువు పారద్రోలడానికి సూచనలు ఇవ్వాలని నేను ప్రతిపక్ష నాయకులను కోరుకుంటున్నాను. కేశవ్ గారు అనేక విషయాలు మాట్లాడారు. వరుణుడు మీతో ఉన్నాడో, లేడో కాని యముడు మీ పార్టీలో ఉన్నారు. యముడు ఎవరూ మా పార్టీలో లేరు. కాలయముడే వాళ్ల పార్టీలో ఉన్నారు. రైతులకు జరిగిన అన్యాయం గురించి మా అనంత రైతులను ఎవరిని అడిగినా చెబుతారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. వీళ్లకు రైతుల మీద అంత ప్రేమ ఉంటే ఎందుకు ఆరోజు హంద్రీనీవ ప్రాజెక్టును చేపట్టలేకపోయారు. శంఖుస్థాపన చేసి రెండు కోట్ల రూపాయలు కేటాయించి .....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

వినండి మీరు. కేశవ్ గారు మీరు మాట్లాడినప్పుడు విన్నాను. ఇప్పుడు నాకు అవకాశం వచ్చింది. మీరు వినండి. కరువు మీదే మాట్లాడుతున్నాను. కరువు మీద మీరు మాట్లాడుతూ అనేక అవాస్తవాలు, అబాండాలు మా ముఖ్యమంత్రి గారి మీద వెయ్యడం జరిగింది. ఈరోజు మిమ్మల్ని విమర్శిస్తే భరించలేకపోతున్నారేమిటి? ఒకసారి కాదు, మూడుసార్లు శంఖుస్థాపన చేశారు. అందరికీ బాగా తెలుసు. అందుకే ఆ ప్యాకేజ్ గురించి మాట్లాడకుండా పక్కన పెట్టారు. అనంతపురం ఆక్రందనలు వినండి. సాగునీటి గురించి మేము అడగడం లేదు, త్రాగునీటికోసమే మా ఆక్రందనలు. ఇన్‌పుడ్ సబ్సిడీలు, ఇన్సూరెన్స్‌లు కాదు. శాశ్వతంగా ఏ విధంగా అభివృద్ధి చెయ్యలనేది మాకు కావాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

ఆ కాలయముడు ఎవరో మీకు తెలుసు. ప్రజలందరికీ తెలిసి మీకు తెలియదంటే ఎట్లా?

అధ్యక్షా, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కరువబారిన పడిన జిల్లాల నుండి వలసలు పోకుండా ఉండడానికి ఎన్.ఆర్.ఐ.జి.పి ప్రోగ్రామ్‌ని తెచ్చిపెడితే విమర్శలు చేస్తున్నారు. ఏవైనా లోపాలు ఉంటే సరైన సూచనలు ఇవ్వాలి కాని .....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

కేశవ్ గారు! ఈ పథకాలన్నీ కూడా కరువుకు సంబంధించినవే. మీలాగ పనికి ఆహార పథకం పెట్టి కార్యకర్తల జేబులు నింపడానికి కాదు. కరువు బారిన పడిన ప్రజల కోసం, వలసలు పోతున్న కూలీల కోసం పెట్టిన పథకాలు ఇవి. వరదలు వచ్చినప్పుడు వ్యవసాయశాఖమంత్రి గారి గురించి విమర్శించారు. ఆయన అనంతపురం రావడం జరిగింది, దానికి సంబంధించి సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులను మోసం చేసామని అంటున్నారు. ఏవిధంగా మోసం చేసామో చెప్పండి? అన్ని బకాయిలు మాఫీ చేసి, ఉచిత విద్యుత్ అమలుచెయ్యడం రైతులను మోసం చెయ్యడమా? ఇన్‌కం ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం రైతులను మోసం చెయ్యడమా? మోసం చేస్తున్నామని ప్రచారం చెయ్యడం నీచానికి దిగజారడం అని తెలుస్తుంది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు 9 ఏళ్లు పరిపాలన చేసినప్పుడు దాదాపు 7 సంవత్సరాలు కరువుబారిన పడింది మా జిల్లా. రెండుసార్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. అది కూడా ఎలక్షన్స్ వచ్చినప్పుడు సెలక్ట్ చేసుకున్నారు. అప్పుడే అనౌన్స్ చేశారు. రైతులకు నిజంగా అవసరమైనప్పుడు ఇవ్వలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

రైతులను గురించి ఇన్ని మాటలు చెబుతున్న మీరు ఈ హెల్ప్‌లైన్ అంతా వేస్ట్‌లైన్ అని చెబుతున్నారు. అనేక విధాలుగా ఈ హెల్ప్‌లైన్ ద్వారా లాభం పొందుతున్న రైతులను అడగండి ఇది హెల్ప్‌లైనా వేస్ట్ లైనా అని. ప్రతి ఒక్కరికీ ఇస్తున్నాము.

అధ్యక్షా, ఇవన్నీ వాళ్లు ఎందుకు చెయ్యలేకపోయారు. అవకాశం ఉండి కూడా వాళ్లు చెయ్యలేకపోయారు. కరువు పెన్షన్స్ గురించి మాట్లాడుతున్నారు. కరువు పరిస్థితులలో కూడా డెబ్భై అయిదు రూపాయలు అని అన్నారే కాని ఎందుకు దానిని ఇంక్రీజ్ చెయ్యలేదని వారిని అడుగుతున్నాను. పెంచవద్దని మేము చెప్పలేదే! రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలను తీసుకొస్తుంది. కరువు పెన్షన్స్ డెబ్భై అయిదు రూపాయల రెండు వందలరూపాయలు చెయ్యడం జరుగుతుంది. దానిని పరిశీలిస్తున్నాము. వీళ్లు తొమ్మిదేళ్లలో తీసుకోలేని చర్యలను రాజశేఖర రెడ్డి గారు వచ్చిన రెండు సంవత్సరాలలో తీసుకున్నారు. దానిని తప్పుపట్టడం అంటే అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట. మన ముఖ్యమంత్రి గారు కడప జిల్లా వాసి అయినా అనంతపురం జిల్లాకు చాలా ప్రేమ ఉందని చెప్పుకుంటారు. ముఖ్యమంత్రి గారు చేసిన చర్యలు మాకు చాలా తక్కువ అని చాలవని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఉ.10.20

(డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శాశ్వతంగా మాకు సాగునీరు కావాలి. శాశ్వతంగా ఈ కరవును పారద్రోలే విధానం కావాలి. ఎవరి దయా దాక్షిణ్యాల మీద అనగా ఏదో వరదనీరు మాకు వస్తే ఏదో విధంగా బ్రతుకుతాము అనేది మాకు అవసరం లేదు. మా రైతులను ఏవిధంగా కరవుబారినుండి బయటపడవేయాలనేది ఆలోచించాలి. శాశ్వతంగా మాకు సాగునీరు కల్పించి, పరిశ్రమలు స్థాపించి ఈ వలసలను నివారించడం, రైతుల ఆత్మహత్యలు అరికట్టడానికి

ఏవిధంగా సూచనలు ఇస్తారో దయచేసి ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచించాలి. ప్రతిపక్ష నాయకులు కూడా అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో లోపాలు చేసి ఉండవచ్చు. దానిని సరిదిద్దుకొనే విధంగా ఇప్పుడు సూచనలు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఈ కరవు బారిన పడిన రైతులకు అనేక విధాలైన ప్రోత్సాహకాలు ఇచ్చి, అనంతపురం జిల్లాలో పరిశ్రమలు స్థాపించి ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు తెలంగాణాలో ఎంతో పోరాటం జరుగుతున్నది. ఆర్థికంగా మా జిల్లాకు ఏ సహాయమూ అందడంలేదు. మా జిల్లా ఎంతో వెనుకబడి ఉంది. ప్రత్యేక రాష్ట్రం కావాలన్నా, ఇంకేదైనా కోరుకున్నా ఆ అర్హత మా అనంతపురం జిల్లాకే ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన అరవై సంవత్సరాలలో ఇన్నేళ్లు మేము కరవు బారిన పడినా కూడా మేమెప్పుడూ విడిపోవాలని కోరడంలేదు. సమైక్య రాష్ట్రంలోనే మాకు వ్యవసాయాభివృద్ధిగానీ, పారిశ్రామికాభివృద్ధిగానీ కావాలని కోరుకుంటున్నాము. ఆ దిశగా చర్యలు తీసుకోవాలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ) : అధ్యక్షా, గౌరవసభ్యులు నాగురించి ప్రస్తావన తీసుకొచ్చారు.

చైర్‌పర్సన్: కేశవ్‌గారూ,క్లారిఫికేషన్‌లో అడగండి. గఫూర్‌గారూ మీరు మాట్లాడండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎం .ఎ.గఫూర్ (కర్నూలు) : దీనికి కూడా రాజకీయం ఎందుకు? ఏమి ఉందని ఇక్కడ సమాధానం చెబుతారు. స్పీకరుగారు దయచేసి నాకు అవకాశం ఇచ్చినందుకు నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. చాలారోజుల తర్వాత కరవుమీద ఈ రోజు చర్చ వచ్చింది. మొదట సభలో ఒక నోట్ ఇచ్చారు. ఆ నోట్‌లో ఆగస్టు 1వ తేదీనాటి పరిస్థితులు వివరించారు. వీరి దగ్గర సరైన లెక్కలు లేవని మేము అనుకొన్నాం . గౌరవ మంత్రిగారు 21వ తేదీవరకు ఉన్న పరిస్థితులు అనగా, వర్షపాతంగానీ, విత్తనాలు విత్తిన విస్తీర్ణంగానీ ఒక నోట్ ఇచ్చారు. నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఈ సభా వేదికలో చర్చ జరుగుతున్నప్పుడు గవర్నమెంటువైపునుంచి వీరు ఎంతో క్యాజువల్‌గా ఉన్నారు. ఇది ఈ సభను మోసం చేశారంటే పెద్ద పదమవుతుంది గానీ తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేశారని చెబుబతున్నాను. అనెక్జర్ రెండు, మూడులో లెక్కలు చూస్తుంటే మూడవ తరగతి పిల్లవానికి ఇచ్చినా ఈ లెక్కలు సరిగా చేస్తాడు. ఈ రకంగా తప్పుడు లెక్కలు ఎందుకు సభలో పెడతారని అడుగుతున్నాను. అనెక్జర్ రెండులో నార్మల్, యాక్చ్యు వల్ రెండు ఫిగర్స్ ఇచ్చారు. వరి 22.77 హెక్టార్లా, ఎకరాలా చెప్పలేదు. హెక్టార్లని అనుకొన్నాము. యాక్చ్యువల్ ఫిగర్ 13.77 శాతం ఎంతవుతుంది? 116 శాతం అవుతుందట. ఇది ఎలాంటి లెక్కో అర్థం కావడంలేదు. రెండవది దాని కిందనే జొవార్ ఇచ్చారు. మూడ వది బాజ్రా ఇచ్చారు. 0.45 గానీ పర్సెంటేజీ 56 అవుతుందట. నాల్గవది మైజ్ లెక్కలు ఇచ్చారు. 4.82 నార్మల్, యాక్చ్యువల్ 4.76, శాతం 102 అట. అనెక్జర్ మూడులో చూస్తే శ్రీకాకుళం జిల్లాలో districtwise area sown during 2006 - 2,52,839 హెక్టార్లని అనుకొంటున్నాం . దానిలో ఏమీ రాయలేదు. విత్తనాలు వేసింది 1,33,263. పర్సంటేజీ ఎంతవుతుంది. 80 శాతము అవుతుందట. ఇది ఎట్లా పర్సంటేజీలు, ఏమి లెక్కలు ఇస్తున్నారు శాసనసభకు? మాకు ఇచ్చిన ఫిగర్స్ గురించి మాత్రమే నేను మాట్లాడుతున్నాను. అదృశ్యంగా ఉండే లెక్కలు మీ దగ్గర ఉన్నాయేమో నాకు తెలియదు. మాకు ఇచ్చిన, మా కళ్లముందు ఉన్నవాటి గురించే మేము మాట్లాడుతున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః   ఈ విషయాన్ని గఫూర్‌గారు, పయ్యావుల కేశవ్‌గారు ప్రస్తావన చేశారు. ఈ ఫిగర్స్ కరెక్టే. నా నోటీసుకు తీసుకొచ్చారు. నేను రిప్లై ఇచ్చేటప్పుడు వివరిస్తాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ నుండి అంతరాయం)

చైర్‌పర్సన్‌ః క్లారిఫికేషన్‌లో అవన్నీ రాసుకొని మినిస్టర్‌గారు సమాధానం చెబుతారు. మీరు క్లారిఫికేషన్‌లో అడగండి.

శ్రీ ఎం .ఎ.గఫూర్‌ః అధ్యక్షా, మొదటగా ప్రభుత్వంవారు ఇచ్చిన నోట్‌లో మాకు కనబడుతున్న లెక్కలు అట్లా ఉన్నాయి. రెండవది యాక్షన్ ప్లాన్ లేదు. మీరు ఏమి చేయదలచుకొంటున్నారో లేదు. యధాతథ పరిస్థితి గురించి మీకు తెలిసిన కొన్ని విషయాలు చెప్పారు తప్ప సివియారిటీ ఆఫ్ ది డ్రౌట్ గురించి కాంప్రెహెన్సివ్ రిపోర్ట్‌గా లేదు. అంటే ప్రభుత్వం కరవునుగురించి సభలో సమయం హరించడంకోసం చర్చకు పెడుతున్నట్లు కనిపిస్తున్నది తప్ప సీరియస్‌గా ఆదుకోబోతున్నదనే విషయం ఈ నోట్‌లో లేదు. నేను చాలా బాధపడుతున్నాను. వలసలు ఇంకా జరుగుతున్నాయి. ఇప్పటికే రైతుల విత్తనాలు పోయినాయి, మొత్తం పెట్టుబడి పోయింది, రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం ఏమి మెస్సేజ్ ఇవ్వదలచుకొన్నదీ క్లారిఫికేషన్‌లో కాదు నోట్‌లో ఉండాలి కదా. మా సజెషన్స్ కదా ప్రభుత్వానికి కావలసింది. నోట్‌లో ఏమీ పెట్టకుండా చివర్లో అనౌన్స్ చేస్తామనడం సరైనది కాదని నేను మనవి చేస్తున్నాను. కొన్ని జిల్లాలో వరదలు ఉన్నాయి. చాలా బాధాకరమైన పరిస్థితి ఆ జిల్లాల్లో ఉంది. మరి సగం జిల్లాలో కరవు ఉంది. రాయలసీమ జిల్లాలో కరవు ఇంతకు ముందెన్నడూ లేనంత సివియర్ సిట్యుయేషన్ రాయలసీమలో తీవ్రంగా ఉంది. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందో, లేదో మంత్రిగారు చెప్పవలసిన అవసరముంది. నేను స్వయంగా అనంతపురం జిల్లాలో చూశాను. ఒక వైపు వర్షపాతం లేనందువల్ల విశాలమైన ప్రాంతాలలో విత్తనాలు వేయలేదు. విత్తనాలు వేయలేకపోయిన వారు అదృష్టవంతులు. ఎందుకంటే విత్తనాలు వేసిన పొలాల్లో మొలకలు కూడా పైకి రాలేదు. వచ్చిన మొలకలు కూడా ఎండిపోయినాయి. అంటే పెట్టుబడి కూడా కోల్పోయారు. విత్తనాలు వేయకుండా విశాలమైన ప్రాంతం ఉంది. వేరే పంటలు కూడా లేవు. అక్కడంతా ఎర్ర నేలలున్నాయి. వేసిన పంటలన్నీ కూడా ఎండిపోయినాయి. రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు. గతంలో మీరిచ్చిన సబ్సిడీ విత్తనాలు అట్లానే ఉన్నాయి. చాలా ఇండ్లలో మేము చూశాము. బస్తాలు, బస్తాలు విత్తనాలు అట్లానే ఉన్నాయి. అక్కడ వేరుశనగ ప్రధాన పంట. విత్తనాలు వేసే పరిస్థితి లేదు. రైతులకు ఏమి మెస్సేజ్ గవర్నమెంటు ఇవ్వదలచుకున్నదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కర్నూలు జిల్లాలోని ఒక భాగంలో అయితే అనేక కాలువలు ఉన్నాయి ఫర్వాలేదు గానీ, ప్రధానంగా పశ్చిమ భాగం అనగా ఆదోని, పత్తికొండ, ఆలూరు, కోడుమూరు ప్రాంతాల్లో చాలా తీవ్రమైన కరవు ఉంది. జిల్లాలోని విశాల ప్రాంతాలలో విత్తనాలు కూడా వేయలేదు. విత్తనాలు వేసినా కూడా పంట వచ్చే పరిస్థితి లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇలాంటి పరిస్థితే ఉంది. చిత్తూరు, కడప జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, ప్రకాశం, నల్గొండ జిల్లాల్లో కూడా చాలా తీవ్రమైన కరవు ఉంది. దీనిగురించి ప్రభుత్వం స్పందించాల్సిన అవసరముంది. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరముందని నేను మనవిచేస్తున్నాను. మాకు ఇచ్చినటువంటి లెక్కలే మేము చెబుతున్నాము, మరి అవి కరెక్టో, కాదో ప్రభుత్వం చెప్పాలి. అనంతపురం జిల్లాలో 9,40,000 హెక్టార్లకు గాను 5,11,000 హెక్టార్లలో మాత్రమే విత్తనాలు వేశారు. 8,46,000 హెక్టార్లలో వేరుశెనగ విత్తనాలు వేయాల్సి ఉండగా 4,71,000 హెక్టార్లలో మాత్రమే విత్తనాలు వేశారు. అట్లాగే కర్నూలు జిల్లాలో 5,41,000 హెక్టార్లకు

గాను 3,23,000 హెక్టార్లలో మాత్రమే విత్తనాలు వేశారు. చిత్తూరు జిల్లాలో ఇంకా చాలా అన్యాయమైన పరిస్థితి ఉంది.

ఉ. 1030

ఇది దేవుడి ప్రభుత్వం ' అని చెప్పినట్లుగా ఈ మధ్య పత్రికల్లో వచ్చింది. దేవుడి ప్రభుత్వం కాబట్టి దేవుడే చూసుకుంటాడని వొదిలి వేశారా? మానవ ప్రయత్నం మనం కూడా చేయాలనేది ఆలోచించారా, లేదా? ఎందుకు చెబుతున్నానంటే ఈ ప్రభుత్వం కొత్తగా ఏర్పడినప్పుడు మేఘ మధనం చేస్తామని అన్నారు. దాన్ని నేను కూడా బలపరుస్తున్నాను. మేఘాలు వర్షించని చోట , సీజన్‌లో డ్రౌట్ ఏర్పడినప్పుడు తక్షణమే మఘాలను మధించడం ద్వారా కరువు ప్రాంతాలను ఆదుకోవడానికి ప్రయత్నాలు చేశారా? ఈ సంవత్సరం ఏమి చేశారు? ఒకవైపు వరదలు వచ్చాయి. విశాలమైన ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నాయి. మరొక వైపు కరవు వున్నది. మేఘాలను మళ్లించడానికి, కురవని మేఘాలను కురిపించడానికి ప్రణాళికలను రూపొందించారా? ఆ వైపు ప్రయత్నించి ఫలప్రదం కాలేదంటే అర్థం వుంది. కరువు నివారణ కోసం మానవ ప్రయత్నం చేశారా, లేదా? లేక ప్రకృతిపై, దేవునిపై భారం వేసి కూర్చున్నారా అనేది తేల్చుకోదలచుకున్నాను. రెండు, ఈ గవర్నమెంట్ లెక్కల ప్రకారమే పోతే వాస్తవాలు బయటకు రావు. మాకు , ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతంలో జూన్‌లో వర్షాలు బాగా కురిశాయి. చాలా చోట్ల విత్తనాలు వేశారు. కానీ తరువాత వర్షాలు రాకపోవడం వల్ల మొత్తం పంట నష్టపోయిన పరిస్థితి వుంది. మండలాల వారీగా ప్రభుత్వం లెక్కలు తెప్పిస్తే లెక్కల్లో మరింత స్పష్టత వుండేది. ఆ రకంగా లెక్కలు తెప్పించి హౌస్ ముందు పెడితే బాగుంటుంది. ఏవరేజ్‌న ఎంత ప్రాంతంలో సీడ్స్ వేసిందీ చూపుతూ ఆ ప్రకారం పోవడం తప్పు. మీకు లెక్కలు తృప్తికరంగా కనబడుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి ఆ రకంగా లేదు. వాస్తవ పరిస్థితి చాలా భయానకంగా వుందనే విషయం మనవి చేస్తున్నాను. మరొక అంశం కూడా వుంది. స్వంత భూమి వున్న రైతులు విత్తనం వేయడం వల్ల వారు విత్తనం, పెట్టుబడి నష్టపోయారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా వుంది. కౌలు డబ్బు చెల్లించి, విత్తనాలు వేస్తే మొత్తం నష్టపోయి, ఆ నష్టాలు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గతంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ప్రభుత్వం మొదట్లో చర్యలు తీసుకున్నప్పటికీ, తరువాత పక్కకు పెట్టిందేమో మరి, ఈనాడు రైతుల ఆత్మహత్యలు మరలా ప్రారంభం అయినాయి. అనంతపురం జిల్లాకు సంబంధించి పత్రికల్లో వచ్చిన విషయం – ఆంధ్ర జ్యోతి వార్తా పత్రికలో వచ్చిన విషయం – రిఫర్ చేస్తున్నాను. ఆ వార్తా పత్రిక లెక్కల ప్రకారం అనంతపురం జిల్లాలో 47 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అదే వార్తాపత్రిక కథనం ప్రకారం కర్నూల్ జిల్లాలో 7 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. చిత్తూరు జిల్లాలో యిద్దరో, ముగ్గురో ఆత్మహత్యలు చేసుకున్నారు. కరువు ప్రాంతాలలో ఆత్మహత్యలు ప్రారంభం అవుతున్నాయి. వెంటనే ఆదుకోకపోతే వేగంగా ఆత్మహత్యల సంఖ్య పెరిగే ప్రమాదం కనబడుతోంది. ఎటూ దిక్కు తోచని పరిస్థితి వుంది. మరలా విత్తనాలు వేద్దామంటే సీజన్ దాటిపోయింది. బ్యాంక్ అప్పులే కాకుండా ప్రైవేటు అప్పులు కూడా ఎక్కువ అయినాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. కరువుకు సంబంధించి ప్రభుత్వానికి తెలియదని నేను చెప్పడం లేదు. ప్రజాప్రతినిధులు ప్రజల్లో వుంటారు కాబట్టి వారికి విషయాలు తెలిసే వుంటాయి. కానీ వారిలో కరువుకు సంబంధించి స్పందన కరువయ్యింది. వరదలు మొదలైన వాటి నష్టం లిమిటెడ్ పీరియడ్‌లో వుంటుంది. కానీ కరవు స్లో పాయిజన్ లాగా ప్రజా జీవితంలో నష్టం కలిగిస్తుంది. కరవు ప్రాంతాలలోని రైతులు అప్పులపాలైనప్పుడు వలసలు పోయే పరిస్థితి వుంది. రైతులు వలసలు పోతున్న పరిస్థితుల్లో తమ పిల్లలను కూడా తీసుకొని పోతున్నారు. అందువల్ల వారి చదువులు పోతున్నాయి. ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువులు

మానివేస్తే , బాగా చదువుకోవాలనే కోరిక వున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలను చూస్తున్నాము. ఆ పరిస్థితి తిరిగి రాకుండా ఆ విద్యార్థులను ఆదుకునే విషయం ప్రభుత్వం చెప్పాలి. వైద్యం విషయంలో ప్రభుత్వం వారిని ఏ రకంగా ఆదుకుంటుంది? డబ్బు ఎవరి దగ్గరా లేదు. మొత్తం ప్రజల పైన కరవు ప్రభావం అన్ని విధాలా వుంటున్నప్పుడు ప్రజలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వారిని అన్ని విధాలా ఆదుకుంటూ ముందుకు పోవలసిన అవసరం వుంది. గతంలో యిటువంటి పరిస్థితి వచ్చింది. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ' జయతీ ఘోష్ కమిషన్'ను నియమించారు. వ్యవసాయ రంగాన్ని బాగుచేయడం కోసం సూచనలను యివ్వవలసిందిగా వారిని కోరితే వారు కొన్ని సూచనలు యిచ్చారు. అందులో నుంచి కొన్ని విషయాలను ప్రస్థావించదలచాను. ఆ కమిషన్ ' ఎపి స్టేట్ డిస్ట్రెస్ ఫండ్' ఏర్పాటు చేయవలసిందిగా చెప్పింది. ఆ రకంగా ఫండ్ ఏర్పాటు చేయడం ద్వారా , ఈ ఫండ్ నుండి బ్యాంకులకు హామీ యివ్వడం ద్వారా రైతులకు అప్పు యివ్వడానికి బ్యాంక్స్ వెనక్కు పోకుండా ఏర్పాటు చేయవలసిందిగా సజషన్ యిచ్చింది. ఒక ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించిన తరువాత రిషెడ్యూల్‌మెంట్ ఆఫ్ లోన్స్ ఆటోమేటిక్‌గా జరగాలి. ఇంటరెస్ట్ వెయివర్ కూడా వుండాలి. ఆ ఇంటరెస్టును ప్రభుత్వమే భరించాలని రికమెండ్ చేశారు. అంతే కాకుండా యింటరెస్ట్ రేటు తగ్గించాలని కూడా రికమండ్ చేశారు. అదే విధంగా కరవు ప్రాంతాలలో రైతుల విషయం తీసుకుంటే అసలుకంటే వడ్డీ మించిపోయే పరిస్థితి వుంటోంది. అసలుకంటే వడ్డీ మించకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా వారు రికమండ్ చేశారు. క్రాప్ లోన్‌కు సంబంధించి 25 శాతం రైతు వాటా వుండాలనే నిబంధనను తొలిగించడం కోసం బ్యాంక్స్‌తో చర్చించాలని కూడా వారు సూచించారు. బ్యాంకులతో మాట్లాడడం ద్వారా కరవు ప్రాంతాలలోని రైతులకు డబ్బు అందుబాటులోకి తీసుకురావడం కోసం, పెట్టుబడి కోసం, వారిని ఆదుకోవడం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం జయతీ ఘోష్ కమిషన్‌ను నియమించి రిపోర్ట్ తీసుకోవడం వరకు బాగుంది. యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌లో యస్‌యల్‌బిసికి, నాబార్డ్‌కి, ఆర్‌బిఐకి పంపించి నెగోషియేట్ చేస్తాము అని చెప్పారు. ఆ నెగోషియేషన్స్ ఏమి అయినాయి? ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు స్వాంతన చేకూర్చడం కోసం రు. 1000 కోట్లు లేదా రు. 2000 కోట్లతో డిస్ట్రెస్ ఫండ్‌ను ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని, ఇంటరెస్ట్ వెయివ్ చేస్తామని, ఫ్రెష్ లోన్స్ యిస్తామని ప్రభుత్వం చెబితే బాగుంటుంది. లేకపోతే రైతు నిలదొక్కుకునే పరిస్థితి లేదు. ఆ విధంగా ప్రభుత్వం ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. రైతులకు సంబంధించినంతవరకు ప్రభుత్వం జనరల్‌గా ఏమి చేస్తుందనేది రెండు ప్రభుత్వాల్లో చూశాము. ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందంటే ' మేము యిన్‌పుట్ సబ్సిడీ యిస్తాము' అంటారు. పంటలు వేసిన రైతులు ఆల్‌రెడీ ఎకరానికి రు. 5000 నష్టపోయారు. ఐదు ఎకరాలకు రు. 25 వేల నుండి రు. 30 వేల దాకా పెట్టుబడి పెట్టిన తరువాత, నష్టపోయిన రైతుకు యిన్‌పుట్ సబ్సిడీ యిస్తాము అంటే సరిపోదు. అందువల్ల నష్టపరిహారం రాబట్టడం కోసం ట్రై చేయండి. ఇన్సూరెన్స్ వారితో, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడండి. నేచురల్ కెలామిటీ అంటే వరదల వల్ల ఊళ్లు కొట్టుకుపోవడం మాత్రమే కాదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి లక్షలాది రైతాంగం దిక్కుతోచని పరిస్థితుల్లో వున్నప్పుడు , ఈ పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ప్రత్యేక సహాయం తీసుకురావలసిన అవసరం వుంది. రైతులకు నష్టపరిహారం యివ్వాలి. ప్రత్యామ్నాయ పంటలకు యిన్‌పుట్ సబ్సిడీ యివ్వండి. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో మా ప్రాంతంలో మేము కొన్ని సమస్యలనుబ ఫేస్ చేస్తున్నాము. 5 ఎకరాలకు మించితే యిన్‌పుట్ సబ్సిడీ యివ్వడం లేదు. కరవు ప్రాంతంలో 25, 30 ఎకరాల రైతు కూడా దివాలా తీస్తున్నాడు. ఈ నిబంధన వల్ల రైతుకు న్యాయం జరగడం లేదు. అందువల్ల ప్రత్యేక నిబంధనలను రూపొందించండి. కామన్ పారా మీటర్స్ వల్ల కరవు పీడిత ప్రాంత రైతులకు న్యాయం జరగదు. పారా మీటర్స్ మార్చ వలసిందిగా ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కరవు ప్రాంతాలలో ప్రత్యామ్నాయ పంటలు వేయవలసిందిగా ఏ రకంగా చెబుతున్నారో, అదే విధంగా ప్రత్యామ్నాయ ఉపాధి కోసం , రైతులను ఆదుకోవడం కోసం పాడి పరిశ్రమను డెవలప్ చేయండి. అందువల్ల రైతుట కొంతవరకైనా చావకుండా బ్రతికే అవకాశం ఏర్పడుతుంది. పాడి పరిశ్రమకు కావలసిన పశుగ్రాసం సరఫరా చేసే పద్ధతిలో కార్యాచరణ పథకాన్ని రూపొందించండి. వ్యవసాయ కూలీల పరిస్థితి దుర్భరంగా వుంది. వ్యవసాయ కూలీల కోసం నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ ఒకటి వుంది. అది కొన్ని జిల్లాలలో అమల్లోవుంది, కొన్ని జిల్లాలలో లేదు .

ఉ.10.40

ఈ ఉండే జిల్లాల్లో ఎప్పుడయితే వర్షాలు మొదలయ్యాయో అప్పుడు స్టాప్ చేసేశారు. ఎందుకంటే వర్షాలు వచ్చాయి, వ్యవసాయ పనులు మొదలవుతాయి కాబట్టి పనులు లేవన్నారు. కాని ఇప్పుడు వ్యవసాయం మొత్తం కుదించికుపోతున్నది. వ్యవసాయం మొత్తం నాశనం అయిపోతున్నది. కాబట్టి నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్‌ను ఇప్పుడు పెట్టకపోతే, ఎప్పుడు పెడతారు వ్యవసాయ కూలీలకు? ఈ రోజు మా కర్నూలు జిల్లాలోని ఆదోని బస్ స్టాండ్ మొత్తం కిటకిటలాడిపోతున్నది వలస ప్రజలతో. ఇక్కడ పనులు దొరక్క, బెంగళూరులో పనులు దొరుకుతాయనే ఉద్దేశ్యంతో బెంగళూరు వైపు వెళ్లే బస్సులన్నీ నిండుగా పోతున్నాయి. దాని వల్ల ఆర్టీసి బస్సుల్లో ఓ.ఆర్. కూడా బాగా పెరిగింది. అనంతపురం జిల్లా నుండి లక్షల సంఖ్యలో ప్రజలు వలస పోతున్నారు. ఇందాక గౌ.సభ్యులు మోహన్‌రెడ్డిగారు చెప్పారు. చాలా బాధాకరమైనది, హృదయాన్ని కలచివేసే విధంగా ఎదిగొచ్చిన అమ్మాయిల్ని బ్రోతల్ హౌజ్‌కు అమ్ముకునే గ్రామీణ దుస్థితి, గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న పేదల్ని ఆదుకోవడం కోసం ఎట్లా మనం స్పందించాలో ప్రభుత్వం వైపు నుండి ఆలోచించవలసిన అవసరం ఉంది. కాబట్టి మేము డిమాండ్ చేసేదేమిటంటే, ఈ సంవత్సరం మీరు ప్రారంభించిన గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని వెంటనే కొనసాగించేటట్లుగా కేంద్రం నుండి పర్మిషన్ తెచ్చుకోండి. ఏ జిల్లాలో అయితే ఈ పథకం లేదో, ఆ జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని అక్కడ ఆ పథకాన్ని అమలుచేయండి. అదే norms పెట్టండి. ఆ రకంగా వ్యవసాయ కూలీలతో మీకు అన్నం పెడతాం, వలసలు పోవలసిన అవసరం లేదు, మీరు గ్రామాల్లోనే ఉండండి అనే పద్ధతిలో ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అట్లాగే కరవు పెన్షన్లు. మొన్న మీరు పెన్షన్లు పెంచారు. మేము అప్రిషియేట్ చేస్తున్నాము. కాని ఎవరికి పెంచారు? ఇందిరా గ్రామాల్లో మాత్రమే సంఖ్య పెంచారు. అయితే ఇందిరా గ్రామాల జాబితాలో చోటు చేసుకోనివి two-thirds గ్రామాలు ఉన్నాయి. కరవు కేవలం ఇందిరా గ్రామాలకే ఇప్పుడు రాలేదు కదా. కరవు అన్ని గ్రామాలకు వచ్చింది. కాబట్టి ఈ కరవు పరిస్థితులను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని ఆ గ్రామాల్లో కూడా కరవు పెన్షన్లు మీరు ప్రకటించండి. ఇక్కడొక ప్రత్యేక పరిస్థితి ఉంది. ఏమిటంటే, కండలు ఉండేవాడు, పనులు చేయగలిగే వాడు అందరూ తరలిపోతే, ముసలి, ముతక తిండి లేక చచ్చిపోతున్నారు. అటువంటి వారి కోసం కరవు పెన్షన్లు కేవలం ఇందిరా గ్రామాలకు మాత్రమే పరిమితం చేయకుండా అన్ని గ్రామాలకు ఇవ్వండని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(బెల్ )

వృత్తిదార్లకు సంబంధించి స్పందించవలసిన అవసరం ఉంది. చేనేత కార్మికుల ఆత్మహత్యలు మొదలయ్యాయి. వృత్తిదార్లకు పని దొరకడం లేదు. బి.సి. కార్పొరేషన్ పట్టి పోయింది. కార్పొరేషన్ దగ్గర డబ్బులేవి లేవు. ఒక్క చిన్న సహాయం కూడా బి.సి. కార్పొరేషన్ చేసే పరిస్థితి లేదు. వృత్తిదార్లను ఆదుకోవడం

కోసం ఈ కరవు పరిస్థితులను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని ఒక ప్రత్యేక పథకాన్ని మీరు రూపొందించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మేడమ్, ఇవన్నీ తాత్కాలిక సహాయక చర్యలు. కాని నేను గౌ.ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని రాదలిచాను. ఎందుకంటే మా బాధలు, మా కష్టాలు, మా అగచాట్లు, మా రైతుల ఆత్మహత్యలు ముఖ్యమంత్రిగారికి తెలుసు. కాని మేము మనవి చేసేదేమిటంటే, రాయలసీమను ప్రత్యేకించి అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాల్ని కరవు నుండి శాశ్వతంగా నివారించలేమా? మీరు జలయజ్ఞం చేస్తున్నారు. చాలా పెద్ద ఎత్తున మీరు కార్యక్రమం తీసుకుంటున్నారు. మేము సిపిఐ(ఎం) పార్టీ వైపు నుండి ఒక్క పోలవరం విషయంలో తప్ప మిగతా ఏ విషయంలో కూడా ప్రభుత్వంతో తగాదా పడటం లేదు. పోలవరం విషయంలో కొన్ని సందేహాలున్నాయి. అది వేరే విషయం. కనుక మేము చెపుతున్నది మీ ప్రాజక్టుల్లో ఎల్లప్పుడు కరవుతో బాధ పడే అనంతపురం జిల్లాను బాగు చేయడం కోసం, శాశ్వతంగా కరవు పీడిత ప్రాంతాల్లో ఉన్న కర్నూలు పడమటి ప్రాంతం బాగు చేయడం కోసం తగినటువంటి ప్రతిపాదనలు చేర్చండి. తుంగభద్ర ప్రాజక్టుకు సంబంధించి నా దగ్గర 1982 నుండి 2005 సంవత్సరం వరకు లెక్కలున్నాయి. ప్రతి సంవత్సరం యావరేజ్‌గా 120,130 టిఎంసిల నీరు క్రిందకు పోతున్నది. నేను వృధా అవుతున్నదని చెప్పడం లేదు. కిందకు వస్తున్నాయి. ఈ నీటిని కనుక పై ప్రాంతాలకు మళ్లించుకుంటే అనంతపురం జిల్లాను శాశ్వతంగా బాగు చేయవచ్చు కర్నూలు జిల్లాను శాశ్వతంగా బాగు చేయవచ్చును. మీరు కిందకు తీసుకుని వచ్చిన తరువాత , పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి ఇస్తామని చెపుతున్నారు. పోతిరెడ్డిపాడు నుండి మీరు ఉన్న నీళ్లను ఇచ్చినట్లయితే, అది కర్నూలు జిల్లాలోని ఒక భాగానికి, కడప జిల్లాలో ఒక బాగానికే ఉపయోగపడుతుంది. పై ప్రాంతాలకు ఉపయోగపడదు. కాబట్టి మేము మనవి చేసేదేమిటంటే, ముఖ్యమంత్రిగారు చొరవతో స్పందించవలసిన అవసరం ఉంది. ఈరోజు తుంగభద్ర నదీ జలాలు పై ప్రాంతాల నుండి కిందకు వస్తున్నప్పుడు, ఆ నీటిని ఆయా జిల్లాల్లోని పై ప్రాంతాల్లోనే వాడుకుంటే, 700,800 అడుగుల పైనే నీరు దొరుకతుంది మనకు. కాని ఆ విధంగా చేయకపోవడం వల్ల ప్రతి సంవత్సరం 120 టిఎంసిల నీరు కిందకు పోతున్నది. దీని గురించి కర్ణాటక ప్రభుత్వంతో చర్చించండి. కృష్ణా ట్రిబ్యునల్ ముందు చర్చించండి. మీరు రాష్ట్రానికి చెందిన జలాల్ని రీ-అలొకేట్ చేయండి. ఆ రకంగా చేసి అనంతపురం, కర్నూలు జిల్లాలకు నీటిని రీఅలొకేట్ చేసి నికర జలాలుగా మీరు వాటిని చూపించి, మేము వాడుకుంటామనే ప్రతిపాదనలు పెట్టండి. సమాంతర కాలువ అన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు తెస్తామన్నారు. వారు పోయారు. మీరు తెస్తామన్నారు. కాని మీరు కూడా స్పందించడం లేదు.....

(బెల్ )

ఇటువంటప్పుడు మా బాధ చెప్పుకోకపోతే ఎప్పుడు చెప్పుకుంటాము? నేను వృధాగా ఆరోపణలు చేయడం లేదు. నేను సమయాన్ని వృధా చేయడం లేదు.

ఛైర్‌పర్సన్ : మీరు మొదలుపెట్టి 25 నిమిషాలయింది. పది నిమిషాలు మాట్లాడవలసింది, 25 నిమిషాలు తీసుకున్నారు.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : అయిదు నిమిషాల్లో ముగిస్తాను మేడమ్.

తుంగభద్రలో 75% dependibility తీసుకుంటే 120,130 టిఎంసిల నీరు ఉన్నప్పుడు ఈ నీరు అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాల్ని దాటుకుని కిందకు వస్తున్నప్పుడు, తుంగభద్ర నీళ్లను మీరు తుంగభద్ర

డ్యామ్ నుండి తీసుకుంటారా? లేకపోతే, ఆర్.డి.ఎస్. దగ్గర బ్యారేజ్ కట్టి రైట్ కెనాల్ నుండి తీసుకుంటారా? లేకుంటే లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి తీసుకుంటారా? ఏ రకంగా తీసుకుంటారో నిపుణులతో సర్వే చేయించి, ఆ మేరకు ప్రతిపాదనలు చేయండి. నేను ప్రభుత్వాన్ని ఇప్పటికిప్పుడే సమాధానం చెప్పమని కోరడం లేదు. నేను చెప్పేది ఏమిటంటే, 130 టిఎంసిల నీరు కిందకు వచ్చేస్తున్నది. ఈ కరవు ప్రాంతాల్లో తుంగ భద్ర ప్రాజక్టు ఒక్కటే శరణ్యము. అయితే తుంగభద్ర ప్రాజెక్టు మొత్తం సిల్టేషన్ అయిపోతోంది. దాని వల్ల సంవత్సరానికి 30,40 టిఎంసిల నీరు కిందకు వచ్చేస్తోంది. ఆ మేరకు సిల్టేషన్ వల్ల మన రాష్ట్ర కోటా తగ్గిపోతోంది. రెండవది, ఆ కోటా నీటిని కూడా కర్ణాటక అక్రమంగా కాల్వలకు గండ్లు పెట్టి వాడుకోవడం వల్ల అసలు నీళ్లు రావడం లేదు. హెచ్ఎల్సి, ఎల్ఎల్సి రైతుల కడగండ్లు చెప్పలేము. ఈరోజున అక్కడి రైతులందరూ రాస్తా రోకోలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తుంగభద్ర నీళ్ల గురించి ప్రత్యేకంగా మీరు ఆలోచించండి. ఆ రకంగా అనంతపురం జిల్లా, కర్నూలు పడమటి ప్రాంతాలకు న్యాయం చేయడానికి ఇది తప్ప మరో మార్గం లేదు అనేది మేము మనవి చేస్తున్నాము. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో తుంగభద్ర నిండుగా ప్రవహిస్తోంది. ఈ నీటిని వాడుకోవడానికి మీరు కృషి చేయవలసిన అవసరం ఉంది. కరవు ప్రాంతాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం హంద్రీ నీవా సుజల స్రవంతి పథకాన్ని తెచ్చి, కాల్వలు త్రవ్విస్తున్నారు. నేను మనవి చేసేదేమిటంటే, ఆ ప్రాంతాల్లో మీరు ఎట్లా చేయాలో చెప్పడం లేదు. కాని కరవు ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలని కోరుతున్నాము. 40 టిఎంసిలు కాదు, మీరు దయచేసి 70 టిఎంసిలుకు పెంచండి. చెరువుల్ని, కుంటల్ని నింపండి. కొత్తది ఏదీ మేము అడగడం లేదు. కొత్తగా కాల్వలు, కుంటలు తవ్వవలసిన అవసరం లేదు. ఆల్రెడీ సిస్టమ్ ఉంది. వర్షాలు లేక చెరువులు, కుంటలు నిండటం లేదు. దయచేసి వాటిని నింపండి. పచ్చ గడ్డి వస్తుంది. పశువులకు మేత దొరుకుతుంది. నీళ్లు దొరుకుతాయి. మా ప్రాంతం బాగుపడుతుంది. మేము ఏదో మిగతా ప్రాంతాలతో పోటీపడి బ్రహ్మాండంగా డెవలప్ కావాలని కోరుకోవడం లేదు. బ్రతకడానికి అవకాశం ఇవ్వండి. అక్కడ జరుగుతున్న బలవంతపు మరణాల్ని అరికట్టడానికి, ఆత్మహత్యల్ని అరికట్టడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, తక్షణమే శాశ్వత కరవు నివారణ పనులు చేపట్టండి. ఈ రెండింటి విషయంలో ప్రభుత్వం స్పందించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కోరుతున్నాను.

ఇప్పటికే కర్నూలు డిడిఆర్సి ఒక తీర్మానాన్ని చేసింది. నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వస్తున్నాను. తుంగభద్ర నదీ జలాల్ని సర్వే చేయడం కోసం ఒక నిపుణుల కమిటీని నియమించాలని ప్రభుత్వానికి రికమెండ్ చేసింది. ఆ రికమెండేషన్పై ప్రభుత్వం వెంటనే స్పందించి కరవు ప్రాంత ప్రజల్ని ఆదుకోవడానికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, తక్షణమే అమలు చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఒక విచిత్రకరమైన పరిస్థితిని మనం చూడటం జరుగుతోంది. ఈ వర్షాకాలపు సమావేశాల మొదటి రోజుల్లో రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున వరదలు వచ్చాయి. దాని వల్ల అనేక జిల్లాలకు నష్టం జరగడంతోపాటు, ఆ ప్రాంతంలో నివసించే ప్రజల్లో దాదాపు 130 మంది చనిపోవడం జరిగిందని మనం పెద్ద ఎత్తున చర్చించుకున్నాము. అయితే ఇదే సమావేశాల్లో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో నెలకొన్నటువంటి కరవు పరిస్థితిని గురించి కూడా చర్చించుకునే పరిస్థితిని మనమందరం కూడా గమనించడం జరుగుతోంది. అధ్యక్షా, ఒకసారి, ఈ సంవత్సరపు నైఋతి ఋతుపవనాల తీరును చూస్తే, కేవలం నాలుగు జిల్లాల్లో మాత్రమే అధిక వర్షపాతం నమోదయింది. కోస్తాంధ్ర ప్రాంతంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో మత్రమే అత్యధిక వర్షాలు పడ్డాయి. తెలంగాణ ప్రాంతంలో ఒక్క

నిజామాబాద్ జిల్లాలోనే ఎక్కువ వర్షపాతం నమోదయింది సాధారణ వర్షపాతం కన్నా. అది కూడా కేవలం 0.34 శాతం మాత్రమే. మిగిలిన 19 జిల్లాల్లో తెలంగాణలో కానివ్వండి, రాయలసీమలో కానివ్వండి, కోస్తాంధ్ర ప్రాంతంలో కానివ్వండి చాలా చోట్ల మైనస్ 40 శాతం పైబడి వర్షపాతం తక్కువుగా నమోదయిన పరిస్థితిని మనం ఈ రోజు గమనిస్తున్నాం.

ఉ. 10.50

విచిత్రం ఏమిటంటే, ఇంత తక్కువ వర్షపాతం ఈ 19 జిల్లాలలో ఉన్నప్పటికీ మనం ఈ సంవత్సరం వరదలను చూడటం జరిగింది. దానికి కారణం ఏమిటంటే, ఈ కృష్ణా, గోదావరి, తుంగభద్ర, బీమా నదులకు ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటక వంటి క్యాచ్‌మెంటు ఏరియాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కావడం, ఈ అత్యధిక వర్షాల వల్ల చివరి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఏ జిల్లాలలో ఈ నదులు ప్రవహిస్తున్నాయో అక్కడ వరదలతో ముంచెత్తడం జరిగిందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. మన రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా నమోదు అయినప్పటికీ ఎగువ రాష్ట్రాలలో క్యాచ్‌మెంటు ఏరియాలలో వర్షాలు బాగా పడటం వల్ల ఈ సంవత్సరం గాని, పోయిన సంవత్సరం గాని చాలా పెద్ద ఎత్తున మన రాష్ట్రంలో ఉన్న నదుల ద్వారా నీరు అధికంగా వచ్చి సముద్రం పాలయింది. ఈ సంవత్సరం కూడా దాదాపు కృష్ణా నదిలో 600 టిఎంసి, గోదావరిలో 2 వేల టిఎంసిలకు పైబడి నీళ్లు సముద్రంలో కలిసిపోతూ వుంటే మనం చూస్తూ ఊరుకున్నాము. ఈ నాడు కరువుతో బాధ పడుతున్న జిల్లాల గురించి గాని, ప్రజల గురించి గాని మాట్లాడుతున్నాము. అయితే ప్రభుత్వం ఏం చేస్తారని ప్రజలు నిలదీసే పరిస్థితి ఈనాడు చూస్తున్నాము. ఈనాడు సముద్రంలో వృధాగా కలిసిపోతున్న నదులలోని వరద నీటిని మళ్లించుకోగలిగితే, కరువు ప్రాంతాల ప్రజలు ప్రతి సంవత్సరం బాధ పడుతున్న తెలంగాణాకు గాని, రాయలసీమలోని జిల్లాలకు గాని ఈ నీటిని తరలించగలిగితే, కరువును శాశ్వతంగా ఎదుర్కోగలుగుతామని సవినయంగా మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం పెద్ద ఎత్తున జలయజ్ఞం పేరుతో రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ పెండింగు ప్రాజెక్టులు పూర్తి అయితే, వరదలను నివారించుకుని, కరువుకు శాశ్వత పరిష్కారాన్ని తీసుకురాగలుగుతామని మనవి చేస్తున్నాను. ఇది ఒక్కటే కరువుకు శాశ్వత పరిష్కారమని తమ ద్వారా సవినయంగా మనవి చేస్తూ, అదే ప్రకారం ఈ నాడు తెలంగాణా ప్రాంతంలో కరువు అంటే మొట్టమొదటగా మహబూబునగరు జిల్లాను, రాయలసీమ ప్రాంతంలో అయితే అనంతపురం జిల్లాను పేర్కొంటాము. అదే ప్రకారం కడపలోను, చిత్తూరులోను కూడా విపరీతమైన వర్షాభావ పరిస్థితులను చూస్తున్నాము. కర్నూలులో వర్షాభావ పరిస్థితులు కొంత మేరకు ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రాంతంలో కూడా కరువును చూస్తున్నాము. కోస్తా ఆంధ్రలో ప్రకాశం గాని, గుంటూరు గాని, నెల్లూరు గాని, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో గాని మొన్నటి వరకూ వరదలతో ప్రజలు బాధ పడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లాలో మైనస్ 31 శాతం వర్షపాతం ఉందని మనవి చేస్తున్నాను. కృష్ణాలో కూడా మైనస్ 36 శాతం వర్షపాతం నమోదు అయింది. గుంటూరులో మైనస్ 45 శాతం, ప్రకాశంలో మైనస్ 42 శాతం, నెల్లూరులో మైనస్ 40 శాతం సాధారణ వర్షపాతంతో పోలిస్తే తక్కువగా నమోదు అయిందని మనవి చేస్తున్నాను. అదే ప్రకారం రాయలసీమలో దాదాపు అన్ని జిల్లాలలో ముఖ్యంగా కడప, అనంతపూరు జిల్లాలలో 40 శాతం పైబడి తక్కువ వర్షపాతం నమోదు అయింది. అదే విధంగా చిత్తూరు గాని, కర్నూలు గాని దాదాపు మైనస్ 30 శాతం వర్షపాతం నమోదు అయింది. తెలంగాణాలో మహబూబునగరు, నల్గొండ ఈ 2 జిల్లాలలో మైనస్ 41 శాతం వర్షపాతం నమోదయింది. అదే

ప్రకారం ఈ నాడు మహబూబునగరు గాని, వరంగల్ గాని, రంగారెడ్డి గాని, మెదక్‌లో గాని దాదాపు 23, 21, 19, మైనస్ 13 ఈ మాదిరిగా తక్కువ వర్షపాతం నమోదయిందని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ప్రభుత్వం తరపున ఏదైతే నోట్ ఇచ్చారో ఆ నోట్‌లో ప్రకాశం జిల్లాలో మనం సాధారణంగా విత్తనాలు వేసే విస్తీర్ణంలో కేవలం 35 శాతం భూ విస్తీర్ణంలో మాత్రమే విత్తనాలు వేయడం జరిగింది. చిత్తూరులో నార్మల్ ఏరియాతో పోలిస్తే 55 శాతం విస్తీర్ణంలో మాత్రమే విత్తనాలు వేయడం జరిగింది. అనంతపురంలో 57 శాతం, కడపలో కేవలం 27 శాతం మాత్రమే విత్తనాలను వేయడం జరిగింది. కర్నూలులో 54 శాతం విస్తీర్ణంలో విత్తనాలు వేయగా, మహబూబునగరు జిల్లాలో అత్యధికంగా 91 శాతం విస్తీర్ణంలో విత్తనాలు వేయడం జరిగింది. మహబూబునగరు జిల్లాలో మే నెలలో గాని, జూన్ మాసంలో గాని నైరుతి రుతు పవనాలు బాగా ఉండి వర్షాలు బాగా పడటం వల్ల మొట్టమొదటగా వర్షపాతం బాగుంటుందని రైతులు చాలా ఉత్సాహంగా విత్తనాలు వేయడం జరిగింది. తర్వాత జులైలో నెల మొత్తం వర్షాలు లేకపోవడం వల్ల అదే పరిస్థితి ఆగస్టులో కూడా కొనసాగడం వల్ల మొదట వేసిన విత్తనాలు మొలకెత్తి పంట ఏపుగా పెరుగుతున్న సమయంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, పంట బాగా దెబ్బ తిన్నదని మనవి చేస్తున్నాను.

ఈ విస్తీర్ణాల గురించి చెప్పే ఉద్దేశ్యం ఏమిటంటే, గఫూరు గారు, మోహనరెడ్డి గారు, కేశవ్ గారు మాట్లాడినపుడు చెప్పినట్లు రైతులకు మొదట్లోనే వర్షాలు లేకపోతే పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉండదు. కాని తొలకరి వర్షాలు బాగా పడినపుడు రైతులు ఆశతో విత్తనాలు, ఎరువులు కొనుక్కుని రావడం, కూలీలపై ఖర్చు వంటివి పెద్ద ఎత్తున చేసిన సందర్భంలో ఒకసారి విత్తనాలు వేశాక పంట పెరుగుతున్న సమయంలో వర్షాభావ పరిస్థితులు వస్తే, పెట్టిన పెట్టుబడి నష్టపోతాము. పంట దిగుబడి రాకపోవడం వల్ల రైతు రెండు విధాల నష్టపోతాడు. అందుకని ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేసేది, మెట్టపంటలు వేసే మహబూబునగరు జిల్లాలో అత్యధికంగా 91 శాతం విస్తీర్ణంలో పంటలు వేసి, విత్తనాలు వేశారు. దాదాపు నెల, నెలా పదిహేను రోజులు వర్షాలు బాగుండటం వల్ల పంట పైకి వచ్చింది. దాదాపు నెల రోజులు వర్షాభావ పరిస్థితుల వల్ల పంట దెబ్బ తింటున్న ఈ ప్రాంతాలలో ప్రభుత్వం మేఘమధనం పెడితే స్టాండింగ్ క్రాప్పుకు మేలు అవుతుందని ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే మేఘమధనం చేయడానికి వ్యవస్థను పూర్తిగా సమకూర్చుకున్నాము. కాని ఆగస్టు 2 నుంచి 5వ తేదీ వరకు ఆ 4 రోజులలో విపరీతంగా కురిసిన వర్షాల వల్ల వరదలు, వరదలు అంటూ ప్రతి ఒక్కరూ వరదల గురించి మాట్లాడుకుంటూ పోయాము. కాని వర్షాభావ పరిస్థితులన్న జిల్లాల గురించి అందరూ మరచిపోయారు. ఒక పక్క వరదలు ఉండగా మేఘమథనం అనడం కొత్తగా అనిపిస్తుంది కానీ, తమ ద్వారా నేను మనవి చేసేది, స్టాండింగ్ క్రాప్పు కాపాడుకోవడానికి మేఘమథనం బాగా ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. మహబూబునగరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలలో 50 శాతం విత్తనాలు వేయడం జరిగింది. కాని ఇక్కడ 91 శాతం విస్తీర్ణంలో పంటలు వేసినందున మేఘమథనం చేపట్టి పంటలను కాపాడాలని మనవి చేస్తున్నాను.

ఉ.11.00

అదే విధంగా కరువు వస్తే మహబూబునగరు జిల్లాలో వలసలు తప్పవని నానుడి. రాష్ట్రంలో అత్యధికంగా వలసలు పోయే రాష్ట్రం మహబూబునగరు జిల్లా. మొన్న స్థానిక సంస్థలు, ఎంపిటిసి, జడ్‌పిటిసి, సర్పంచి ఎన్నికలు వచ్చినపుడు ప్రతి అభ్యర్థి చర్చించుకునేది, హైదరాబాదుకు వెళ్లి, మన రాష్ట్రం నుంచి వలస పోయి, పని చేస్తున్న వారిని తీసుకు రావాలని. ఏదైనా ప్రాజెక్టు కొరకు వలస పోయిన వారిని తీసుకురావాలని

ప్రతి అభ్యర్థి ఆలోచించిన విషయం మనకు తెలుసు. ప్రతి ఊరు నుంచి కనీసం 100 – 150 మంది మహబూబునగరు జిల్లా నుంచి వలస పోయి పని చేస్తున్న పరిస్థితి ఉంది. ఆ విధంగా రాజకీయాలలో పోటీ తీవ్రత పెరుగుతూ ఉంది కాబట్టి, ఎవరు ఎంత ఖర్చు చేసి అయినా సరే వారిని తీసుకు వస్తే, వారి గెలుపుకు అవకాశం ఉంటుందని, కొన్ని వేల రూపాయల ఖర్చుతో కూడుకున్నప్పటికీ, వారి శక్తి మేరకు బస్సునో, డిసిఎం వ్యానునో, లారీనో ఏర్పాటు చేసి, లేబరును తీసుకు వచ్చిన పరిస్థితి మొన్న ఎన్నికలలో మనందరం చూశాము. తొలకరి వర్షాలు బాగున్నపుడు జిల్లాలో వర్షాల పరిస్థితి బాగుంటుందని, వర్షాలు బాగుంటే వ్యవసాయం బాగుంటుంది అనుకునే పరిస్థితిలోనే ఆ మాదిరిగా వలసలు ఉంటే, ఇప్పుడు నెలా పదిహేను రోజుల నుంచి వర్షాలు లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితిలో వలసలను ఆపడం చాలా కష్టసాధ్యం.

ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అవినీతికి తావు లేకుండా ప్రతి గ్రామంలో అమలు చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. దీని వల్ల చాలా వరకు ప్రత్యామ్నాయ ఉపాధి గ్రామీణ ప్రాంతంలో, వారి వారి స్వంత ఊళ్లలో చూపగలిగితే ఈ వలసలను ఆపగలుగుతామని మనవి చేస్తున్నాను.

ఎక్కడైనా పంట ఎండిపోతే, పంట వేసుకున్న ప్రాంతంలో కంటిన్జెన్సీ ప్రకారం షార్టు డ్యూరేషను విత్తనాలు, ఎరువులు సమకూర్చే సదుపాయం కల్పించాలని మనవి చేస్తున్నాను. వరదల గురించి పెద్ద ఎత్తున ఏ విధంగా గగ్గోలు పెడుతున్నామో అదే విధంగా కరువు మీద కూడా పెద్ద ఎత్తున స్పందించవలసిన అవసరం ఉంది. ' ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ ' తో ముందుకు పోవాలని, వర్షాభావ పరిస్థితులు ఏర్పడినపుడు ఆ రైతు కుటుంబాలు సగౌరవంగా బ్రతకడానికి ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో అనగా 2 గేదెలనో, 10 గొర్రె పిల్లలనో ఇప్పించడం, కిచెన్ పౌల్ట్రేషన్ ఏర్పాటు చేయడం వంటివి చేయాలని సవినయంగా మనవి చేస్తున్నాను. రైతుల ఆత్మహత్యలను ఆపడానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తు న్నది. విదర్భ ప్యాకేజ్ ఇచ్చారు. అట్లాగే ఆంధ్రప్రదేశ్‌కు కూడా రూ.10 వేలు లేక 15 వేల కోట్లతో ప్యాకేజిని ఇవ్వడానికి ఆలోచిస్తున్నారని వింటున్నాము. ఈ వర్షాభావ పరిస్థితులలో ఎక్కువగా ఆత్మహత్యలు ఉండే ప్రాంతంలో వారికి ప్యాకేజీని ఇచ్చినట్లయితే వారిని రుణ విముక్తులను చేయగలుగుతామని మనవి చేస్తున్నాను. వారికి వడ్డీ పైన వడ్డీ, చక్రవడ్డీల వల్ల అసలు కన్నా వడ్డీ పెరిగిపోయే పరిస్థితి ఉంది కాబట్టి, ప్రతి కుటుంబానికి కొన్ని గే దెలను, గొర్రెలను ఇవ్వడం, పౌల్ట్రీ కి సహకరించడం వంటివి చేసి, ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో వారిని ప్రోత్సహించి, దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా తోడ్పాటు నిచ్చి, రైతుకు సహకరించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారు. వ్యవసాయం అంటే శుద్ధ దండుగ అనే ప్రభుత్వాన్ని గతంలో చూశాము. కాని ఈనాడు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం తప్ప వేరే వృత్తి లేదు. పట్టణాలలో అయితే వేరే వృత్తులు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో మాత్రం 70 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వ్యవసాయం పైన ఆధారపడి ఉంటున్నారు. ప్రభుత్వం వారి కొరకు ఎన్నో చర్యలు చేపడుతున్నది. ఇంకా పెద్ద ఎత్తున కరువు ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది. ఒక సంవత్సరం వర్షాలు లేకపోవడం వల్ల పంట రాబడి లేకపోవడం వల్ల ఆయా రైతు కుటుంబాలు ఏ విధంగా బ్రతుకుతాయనే ఆలోచన ప్రభుత్వం చేసి, తగిన చర్యలను అమలు చేయవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఉద్యానవన వనాలను కూడా చాలా పెద్ద ఎత్తున తీసుకురావలసిన అవసరం కూడా ఉంది. వీటి వల్ల తక్కువ నీటితో ఎక్కువ ఫలసాయం పొందడానికి అవకాశం ఉంటుంది. ఆ ప్రకారంగా ముఖ్యంగా

కరువు ప్రాం తాలలో మహబూబునగరు, నల్గొండ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని అప్‌ల్యాండ్ ఏరియాలు, రాయలసీమలోని 4 జిల్లాలలో ఉద్యానవనాల పంటలపై ప్రభుత్వం ఎక్కువ దృష్టిని పెట్టి, సబ్సిడీ ఇచ్చి, డ్రిప్ ఇరిగేషను ఇప్పుడిస్తున్న దానిని ఇంకా పెంచి, రైతుకు అందుబాటులో ఉండే విధంగా, రైతు మీద భారం పడకుండా తీసుకువస్తే దాని వల్ల ' ఈకలాజికల్ బేలన్సు' తీసుకురావచ్చును. వర్షపాతం విషయం చూస్తే, హైదరాబాదులో మైనస్ 7.5 శాతం రెయిన్‌ఫోల్ నమోదు అయింది. హైదరాబాదు చుట్టుపక్కల రంగారెడ్డి జిల్లాలో మైనస్ 23 శాతం వర్షపాతం నమోదు అయింది. హైదరాబాదులో గ్రీనరీ ఉండటం వల్ల, చెట్లు ఎక్కువ పెంచడం వల్ల ఎక్కువ శాతం వర్షం నమోదు అయింది. రంగారెడ్డి జిల్లాలో 33 శాతం ట్రీ కవరేజ్, ఫారెస్టు ఏరియా లేకపోవడం వల్ల వర్షపాతం తక్కువ నమోదు అయింది. ప్రాపర్ ఈకలాజికల్ బేలన్సు ఉండటానికి 33 శాతం అడవులు, చెట్లు ఉండవలసిన అవసరం ఉంది. దానిని ఉద్యానవనాలను ప్రోత్సహించడం ద్వారా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి ప్రాంతాలలో కానుగ చెట్లు ఎక్కువ పెంచాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. డీగ్రేడెడ్ ఫారెస్టులలో ఈ కానుగ చెట్లను పెంచడానికి అవకాశం ఉంటుంది. ఈ కానుగ చెట్లు వేస్తే మేకలు, పశువులు వాటిని తినే పరిస్థితి ఉండదు. ఎకలాజికల్ బేలన్సు, బయోడీజిల్ వృద్ధి చేయడానికి కూడా అవకాశం ఉంటుంది. కరువు వచ్చినపుడు మనం చేపట్టవలసిన తాత్కాలిక ఉపశమనంతో బాటు శాశ్వత ఉపశమనానికి అవసరమైన చర్యలు చేపట్టడం అవసరం. రైతుకు ఇవ్వవలసిన కంటెజెన్సీ ప్లాను, ఋణ సదుపాయం, ప్రత్యామ్నాయ పంటలు చేపట్టడం, నష్టపోయిన పంట నష్టాన్ని ప్రభుత్వం భరించడం వంటివి తాత్కాలికంగా చేసే పరిస్థితి. అదే ప్రకారంగా వ్యవసాయం పైన ఆధారపడే కూలీలకు ప్రత్యామ్నాయ పనులు చూపించడం తాత్కాలిక ఉపశమనం. శాశ్వతంగా చూస్తే ఎక్కువ వర్షపాతం పొందడానికి మనకు చెట్లు, ట్రీ కవరేజ్ పెంచడం, వృధాగా పోతున్న నీటిని వాడుకుంటూ సద్వినియోగం చేసుకోవడానికి పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం వంటివి. కృష్ణా నదిలో నీరు తక్కువ ఉందని చెప్పడం జరుగుతోంది. గోదావరిలో ప్రతి సంవత్సరం కొన్ని వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నది. కాబట్టి ఈ రెండు నదులను అనుసంధానం చేసుకోగలిగితే, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సరైన న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది.

కరువు పరిస్థితిలో ముఖ్యంగా పశువులకు పశుగ్రాసం దొరకని పరిస్థితి ఉంటుందని అనుకోవడం లేదు. సెప్టెంబరు నెలతో వర్షాకాలం ముగుస్తుంది కాబట్టి, కనీసం సెప్టెంబరు మాసంలో నైనా మంచి వర్షాలు పడాలని కోరుకుందాము. సెప్టెంబరు నెలలో అయినా మంచి వర్షాలు పడితే, రెండవ పంట పండించుకోవచ్చును. ఒకవేళ సెప్టెంబరులో కూడా ఇదే పరిస్థితి ఉంటే, వర్షాభావ పరిస్థితులు ఉన్న జిల్లాలలో రాబోయే రోజులలో ముఖ్యంగా ఎండాకాలంలో పశువులకు పశు గ్రాసం కొరత వచ్చే పరిస్థితి ఉంటుందని, కాబట్టి ప్రభుత్వం ఇప్పటి నుంచే సరైన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయ మంత్రి గారిని కోరుతున్నాను. సమాధానం చెప్పబోతున్న సమయంలో నేను సవినయంగా మనవి చేసేది ఏమిటంటే, వరదలు వస్తే ప్రభుత్వం అప్రమత్తంగా, జాగ్రత్తతో ఆ పరిస్థితిని ఎదుర్కొన్నది.

ఉ 11 .10

ఈ కరువు పరిస్థితులలో, ప్రజలు, రైతాంగం ఏ మాత్రం అధైర్యపడకుండా , మేము అండగా ఉన్నాము, ఎలాంటి సమస్య వచ్చినా , కష్టాలు వచ్చినా అండగా ఉంటామనే ధైర్యం ప్రభుత్వం, ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని సవినయంగా మనవిచేస్తూ, నాకిచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఆర్ రవీంద్రకుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, ఈ కరువు స్టేట్‌మెంట్‌కు సంబంధించి గౌరవ మంత్రిగారు 1.. 8 . 2006న ఆనాటి పరిస్థితుల గురించి స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది . ఈ రోజు 28వ తేదీన , 22వ తేది మంత్రిగారు సభలో ప్రవేశపెట్టిన స్టేట్‌మెంట్ గురించి చర్చించుకుంటున్నాము, అంటే దాదాపు 22 రోజుల క్రితం ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల గురించి ఈ స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఇప్పుడు కూడా రాష్ట్రంలో ఇంకా అనేక జిల్లాల్లో ఈ కరువు పరిస్థితులు విలయతాండవం చేస్తున్నాయి . రాష్ట్రంలో ఎంతో వేగంగా కంప్యూటర్ యుగం అని చెప్పుకునే పరిస్థితులలో 20 రోజుల తరువాత శాసనసభలో స్టేట్‌మెంట్ ఇంత ఆలస్యంగా ఇవ్వడం చాలా దురదృష్టకరమైనదిగా భావిస్తున్నాను . కరువుకు సంబంధించి ఆంధ్రరాష్ట్రంలో చూస్తే, తెలంగాణా జిల్లాల్లో మహబూబ్ నగర్, నల్గొండ, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమలోని 4 జిల్లాల్లో అత్యధికంగా కరువు బారిన పడుతున్న జిల్లాలను గమనిస్తున్నాము . మరీ ముఖ్యంగా రాయలసీమతో పాటు, తెలంగాణా జిల్లాలో కరువు ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వలెక్కలలో తేలినట్లు పత్రికలలో ప్రతిరోజూ చూస్తూనే ఉన్నాము . మహబూబ్‌నగర్ జిల్లాలో చూస్తే ఇప్పటికే 40 శాతం పంట తగ్గిపోయే అవకాశం ఉందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు . ఈ జిల్లాలో ఇప్పటికే అత్యధికంగా 95 శాతం పెసర నష్టపోయినట్లు, కాటన్ అత్యధికంగా వేసిన రైతులు నష్టపోయినట్లు అంచనా వేయడం జరిగింది . అనంతపూర్ జిల్లాను ఒకసారి చూస్తే వాస్తవానికి ఈ జిల్లాలో 23 .55 లక్షల ఎకరాలలో సాగు కావలసిన పంట 8 .86 లక్షల ఎకరాలలో మాత్రమే తొలకరి వానలు కురిసినపుడు రైతులు పంటలు వేసుకున్నారు . రాష్ట్రంలో 35 లక్షల ఎకరాలలో వేరుశెనగ పంట వేస్తే, ఒక్క అనంతపూర్ జిల్లాలో 20 లక్షల ఎకరాలలో వేరుశెనగ వేసే రైతులు ఇప్పటివరకు 8 . 86 లక్షల ఎకరాలలో పంటలు వేసుకునే దుర్భరమైన పరిస్థితులలో ఉన్నారు . ఈ జిల్లాలో దాదాపు రు . 190 కోట్లు పంటలకు పెట్టుబడి పెట్టి వర్షాలు లేకపోవడం వలన ఆ మొత్తం రైతులు భూమిలో వృధాగా పోసినట్లుగా ఈ నాడు బాధపడుతున్న పరిస్థితిని మీ దృష్టికి తెస్తున్నాను . కడప జిల్లాలో కూడా కొంత భూమికి తెలుగుగంగ, కెసికెనాల్ తప్ప మిగతాభాగం మొత్తం కరువు బారిన పడి కడప జిల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు . ముఖ్యంగా 5 నియోజకవర్గాలు రాయచోటి, లక్కిరెడ్డి పల్లె, కమలాపురం, పులివెందుల, జమ్మల మడుగు ఈ 5 నియోజకవర్గాలలో కరువుబారిన పడి ఇప్పటివరకు ఎలాంటిపంటలు వేసుకోలేని పరిస్థితి ఉంది . వేసిన పంట కొన్నిచోట్ల మొలకెత్తి, కొన్ని చోట్ల మొలకెత్తకుండా నష్టపోయిన సందర్భం కడప జిల్లాలో చూస్తున్నాము . ఈ మధ్య కాలంలో , గత వారం రోజులలోనే రాయలసీమలో ఒకసారి చూస్తే అనంతపూర్ జిల్లాలో 11 మంది, కర్నూలులో 7,, చిత్తూరు జిల్లాలో 1 ఈ వారం రోజులలోనే రైతు ఆత్మహత్యలు జరిగాయి . రాయలసీమ జిల్లాలో కరువు మూలంగా పెట్టిన పెట్టుబడి పోయి, అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రైతుల అత్మహత్యలు ప్రారంభం అయినాయి . రాయలసీమ జిల్లాలను కరువు ఏ రకంగా పట్టి పీడిస్తున్నది అనేదానికి ఇది ఒక ఉదాహరణ . చిత్తూరు జిల్లాలో 5 లక్షల 90 వేల ఎకరాలకు గాను 2 లక్షల 20 వేల ఎకరాలు మాత్రమే సాగవుతున్నట్లు మనకు లెక్కలలో తేలుతున్నది . చిత్తురు జిల్లాలో రైతులకు ఇవ్వాల్సిన రూణాలకు గాను బ్యాంకులు రు 586 కోట్లు టార్గెట్‌గా పెట్టుకుంటే ఇంతవరకు రు 200 కోట్లు మాత్రమే ఇచ్చినట్లు తెలుస్తున్నది . రైతులు పంట వేసుకుని రుణాల కొరకు బ్యాంకుల చుట్టూ తిరగడం , బ్యాంకులు పెట్టుకున్న టార్గెట్ కూడా ఎచీవ్ కావడంలేదని ఈ ఉదాహరణ ద్వారా మనకు అర్థం అవుతున్నది . చిత్తూరు జిల్లాకు సంబంధించి మాకు తెలిసిన లెక్కల ప్రకారం పెట్టుబడుల రూపంలో రు . 55 కోట్ల నష్టం వచ్చినట్లుగా అర్థం అవుతున్నది . ఆ జిల్లాలో ఈ విధంగా కరువు బారిన పడి ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవలసిన అవసరం ఉందని తమరిద్వారా ప్రభుత్వాన్ని

కోరుతున్నాను . కర్నూలు జిల్లాలో 18 మండలాల్లో అత్యధిక గ్రామాలు అసలే పంటలు వేయలేదు . ఈ జిల్లాలో 18 మండలాలు అంటే, దాదాపు జిల్లాలో సగం మండలాలు పంటలు వేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు . వారికి జాతీయ ఉపాధి హామీ పథకం కాడా లేదు . రైతులు వర్షాలు లేక పంటలు వేసుకోలేదు . వారు కనీసం కూలి చేసుకోవాలన్నా జాతీయ ఉపాధి హామీ పథకం అమలుచేయలేదు . తప్పకుండా కర్నూలు జిల్లాను దృష్టిలో ఉంచుకుని వెంటనే జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి రైతులను, రైతుకూలీలను ఆదుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఇప్పుడు రైతులు ఏమి భావిస్తున్నారంటే అసలు వర్షాలు లేకపోతే బాగుండేది, తొలకరి వర్షాలు రాకపోతే అనేక జిల్లాలో విత్తనాలు విత్తి, విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసి, కూలీలకు ఖర్చుబెట్టి, విత్తనాలు వేసిన తరువాత అనేకరకాలుగా ఇబ్బంది పడుతున్నారు . తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతున్నది, పంట బయటకు రావడంలేదు . విత్తనాలు వేయకుండా ఉంటే బాగుండేదని అనేక మంది రైతులు బాధ పడుతున్న విషయం మీదృష్టికి తెస్తున్నాను . నల్గొండ, కరీంనగర్, ఖమ్మం తెలంగాణా జిల్లాలో చూస్తే ఎక్కడచూసినా కరువు విపరీతంగా ఉంది . నల్గొండ జిల్లాలో కొంత భాగం నాగార్జున సాగర్ ఎడమకాలువ తప్ప మిగతా నియోజకవర్గాలలో , అనేక మండలాల్లో చూచినపుడు, మొన్న జరిగిన డిడిఆర్‌సి మీటింగ్‌లో గౌరవ శాసనసభ్యులు అందరం కూర్చుని అధికారుల ద్వారా లెక్కలు వేయించితే 59 మండలాలకు గాను కేవలం 4 మండలాలు మినహా 55 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలనీ, వేసినపంట సరిగా మొలకెత్తని పరిస్థితి ఉందని ప్రభుత్వానికి డిడిఆర్‌సి మీటింగ్ ద్వారా తీర్మానం చేశాము . అంటే మా నల్గొండ జిల్లాలో కరువు ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది . తమరిదృష్టికి తెచ్చేది, ఈ న ల్గొండ జిల్లాలో అత్యధికంగా గిరిజనులు ఉన్నారు . రైతులు గానీ, వ్యవసాయ కూలీలు గానీ వర్షాలు, పంటలు లేక అనేక సంవత్సరాలుగా గిరిజనులు ఆడశిశువులను అమ్ముకునే పరిస్థితి మా నల్గొండ జిల్లా, దేవరకొండ లో అత్యధికంగా ఉంది . అలాంటి జిల్లాలను వెంటనే గుర్తించి గిరిజన రైతులను, కూలీలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రత్యేక ప్యాకేజ్ అమలుచేయడానికి చర్యలు తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఉ.11.20

ప్రకాశం జిల్లాలో 5.68 లక్షల హెక్టార్లలో పంట వేయాల్సి వుండగా, దాదాపుగా 2.00 లక్షల హెక్టార్లలో మాత్రమే పంట వేసినట్లుగా మనకు సమాచారం తెలుస్తోంది. రైతులు ఇప్పటికే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎవరైతే కౌలుదారీ రైతులు అంటే, పెద్ద రైతుల దగ్గర నుంచి కాని, దేవాదాయ శాఖ నుంచి కాని భూములను కౌలుకు తీసుకుని, వ్యవసాయం చేసుకుంటున్నారో, అటువంటి రైతులు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చేటపుడు పట్టాదారు పాస్ పుస్తకాలు వున్న వారికి మాత్రమే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటోంది. ఆ సందర్భంలో ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందక కౌలుదారీ రైతులు నష్టపోయే పరిస్థితులను దృష్టిలో వుంచుకుని అటువంటి రైతులకు కూడా నష్ట పరిహారాన్ని ఇప్పించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని మరీ మరీ కోరుతున్నాను.

ఈ సంవత్సరం ఇప్పటికే కరువు చాలా తీవ్రంగా వుంది. దాదాపుగా అన్ని జిల్లాలలోనూ త్రాగునీటి సమస్య అధికంగా వుంది. సుమారుగా 5,663 బోర్ బావులు ఎండిపోయాయి. ఇప్పుడు మనం ఇంకా ఆగస్ట్

నెలలో వున్నాము. ఇప్పుడే 5,663 బోర్ బావులు ఎండిపోతే, ఇక ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏ విధంగా వుంటుందో, మంచినీటి ఎద్దడి ఏ విధంగా వుంటుందో ఊహలకే అందడం లేదు. అందువల్ల ఈ పరిస్థితులను ప్రభుత్వం గమనంలోకి తీసుకుని, వున్న బోర్ బావులను ఇంకా స్ట్రెంగ్దెన్ చేయడమా, లేక కొత్తగా బోర్ బావులను వేయడమా అనేది ఆలోచించి మంచినీటిని సరఫరా చేసేందుకై ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. కరువు మండలాలను వెంటనే గుర్తించి, వాటిని ప్రకటించి, కరువు బారిన పడిన రైతులకు ఎకరానికి కనీసం రు.2,500 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను. అదే విధంగా పంటల బీమా పథకాన్ని సవరించి, సమగ్ర పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. గ్రామాలలో రైతులు కరెంట్ ఇబ్బందులతో చాలా తీవ్రమైన బాధలు పడుతున్నారు. వాస్తవంగా పగలు 2, 3 గంటలు, రాత్రి సమయాలలో 4, 5 గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. రైతులు దిక్కు తోచని పరిస్థితులలో వున్నారు. వారి సమస్యలను గురించి ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఆలోచించాలి.

వర్షాలు బాగా పడి, భూగర్భ జలాలు బాగా పెరిగిన చోట్ల కూడా కరెంట్ సమస్య చాలా ఎక్కువగా వుంది. జలాశయాలలో నీరు సమృద్ధిగా వుంది. మరి జల విద్యుదుత్పాదన ఎక్కువగా వుంది, బయట రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడం లేదని పేపర్లలో చూస్తున్నాము. అందుచేత ఎవరికైతే బోర్ బావులలో నీరు సమృద్ధిగా వుందో, అటువంటి మెట్ట ప్రాంతాల రైతులకు కావలసినంత సేపు అంటే, కనీసం 12 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరుతున్నాను.

ఒకవేళ వర్షాలు కనుక ఇప్పుడు పడితే ప్రత్యామ్నాయ పంటలు ఏమి వేయాలి, విత్తనాలు ఏమి వేయాలి, ఎరువులు ఏ విధంగా వేయాలనేది రైతులకు సమగ్రంగా వివరించి, వాటిని సబ్సిడీ మీద రైతులకు అందజేయాలని మరియు పంట రుణాలను ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా చేనేత కార్మికులు అనేక మంది ఆకలి చావులు చస్తున్నారు. అర్హులైన చేనేత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే పశుగ్రాసం విషయానికొస్తే, ఇప్పటికే పశుగ్రాసం కొరత చాలా తీవ్రంగా వుంది. సాధారణంగా ఎప్పుడైనా ఇటువంటి పరిస్థితులు ఎదురైతే ప్రభుత్వం గడ్డి కొనుగోలు చేసి సరఫరా చేస్తూ వుంటుంది. అయితే గడ్డి కొనుగోలు కంటే, ట్రాన్స్‌పోర్ట్ చేయడానికే ఖర్చు ఎక్కువవుతోంది. అందువల్ల ఎక్కడైతే నీటి లభ్యత ఎక్కువగా వుందో, ఎక్కడైతే చెరువుల వద్ద కాని, బోర్ బావుల క్రింద కాని పశుగ్రాసాన్ని పెంచుకునే వీలు వుందో, అటువంటి చోట్ల, రైతులను గుర్తించి, వారికి గడ్డి విత్తనాలను ఇచ్చి, వారి ద్వారానే గడ్డిని చుట్టు ప్రక్కల ప్రాంతాలకు సరఫరా చేస్తే ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చు తగ్గిపోతుంది. ఆ విధంగా పశుగ్రాసం కొరత తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా తీవ్రంగా కరువు బారిన పడుతున్న జిల్లాలను గుర్తించి, అక్కడ పంట రుణాలను తీసుకున్న రైతుల యొక్క రుణాలు రు.1.00 లక్ష వరకూ వున్న వాటిని రద్దు చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో ఒక సర్వే జరిగింది. భారత దేశంలో అత్యధికంగా రైతుల ఆత్మహత్యలు ఎక్కడ జరిగాయనే విషయాన్ని సర్వే చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా జరిగినట్లుగా వారి పరిశోధనలో వెల్లడైనట్లుగా తెలిసింది. అయితే డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత కొంత మేరకు

రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు ప్రయత్నాలు చేసారు, అందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మొత్తం 31 జిల్లాలలో సర్వే జరిపితే, అందులో 16 జిల్లాలు ఆంధ్ర ప్రదేశ్‌లోనూ, 6 జిల్లాలు మహారాష్ట్రలోనూ, 6 జిల్లాలు కర్ణాటకలోనూ, 3 జిల్లాలు కేరళలోనూ వున్నట్లుగా తేలింది. అందువల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకున్న అత్యధిక జిల్లాలు మన రాష్ట్రంలోనే వున్నాయి.

ఇప్పుడు కరువు విపరీతంగా వున్న నేపద్యంలో ఇంకా రైతులు ఆత్మహత్యలు చేసుకునే అవకాశం వుంది కాబట్టి ఆత్మహత్యల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా నివారించేందుకు గాను ప్రభుత్వం అటువంటి రైతులను గుర్తించి ఒక్కొక్కరికి రు.10,000 చెల్లించే ఆలోచనలో వున్నట్లుగా మాకు తెలిసింది. ఆ మొత్తాన్ని రు.50,000 పెంచవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వర్షాలు పడి, పంటలు వేసుకునే రైతులకు 4 శాతం వడ్డీకి రుణాలను అందించాలనే ఒక ప్రతిపాదనను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

రైతులు ఒక వైపున వరదల వల్ల నష్టపోయారు, మరొక వైపున కరువు వల్ల నష్టపోయారు. మనకు పొరుగున వున్న కర్నాటక, మహా రాష్ట్ర జిల్లాలలో మంచి వర్షాలు పడి వరదలు బాగా వచ్చినా, ఆ నీరు తిరిగి సముద్రంలోకి వెళ్లిపోవడం వల్ల వర్షం వచ్చినా కరువు తీవ్ర రూపంలో వుంది కాబట్టి, కరువు జిల్లాలను శాస్త్రీయమైన పద్ధతిలో గుర్తించి, ఆయా జిల్లాలలో వున్న మండలాలలో కరువు సహాయక చర్యలను చేపడితే తప్ప రైతులకు ఊరట కలగదు. అందువల్ల పై విషయాలను ప్రభుత్వం దృష్టిలో వుంచుకుని, వెంటనే కరువు మండలాలను ప్రకటించి, అక్కడ కరువు సహాయక చర్యలను చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) ః అధ్యక్షా, మన రాష్ట్రంలో కరువు వరుసగా 5వ సంవత్సరం కూడా రావడం జరిగింది. కరువుకు సంబంధించిన నివారణా చర్యలను చేపట్టడంలో కాని, కరువు బారి నుంచి ప్రజలను రక్షించడం కోసం ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించే దిశలో కాని ప్రభుత్వం ఇంత వరకూ ఎటువంటి చర్యలూ చేపట్టినట్లుగా కనిపించడం లేదు. ఈ రోజు రాష్ట్రంలో ఎన్ని మండలాలు కరువు మండలాలుగా వున్నాయి, ఏ రకంగా ప్రభుత్వం వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు బారిన పడిన మండలాలలోని ప్రజలను ఆదుకోబోతోంది, పశుగ్రాసం కొరత వున్న మండలాలను ఏ రకంగా ప్రభుత్వం గుర్తించబోతోంది అనేటటువంటి విషయాలపై ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించలేదని నేను భావిస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు కరువు ప్రాంతాలలో పంటల బీమా పథకాన్ని వర్తింపజేసే విషయంలో, వర్షపాతాన్ని కొలమానంగా చేసుకుని, గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందుకు సంబంధించి, వర్షపాతాన్ని కొలిచే పరికరాలను అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసి, గ్రామాల వారీగా వర్షపాతాన్ని రికార్డు చేయాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

ఇక డ్రింకింగ్ వాటర్‌కు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, ఆ సమస్యను తీర్చవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో అనేక రోజులుగా ప్రజలు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేసి, విశాల దృక్పథంతో, నష్టపోయిన అన్ని వర్గాల రైతులూ లాభపడే విధంగా

ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఉదాహరణకు ఒక్క అనంతపురం జిల్లాలో చూస్తే, ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో 5 ఎకరాలకు పైన ఒక్క సెంట్ ఎక్కువగా వున్నా కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వము అని ప్రభుత్వం ఒక నిబంధన విధించింది.

ఆ కారణంగా రైతులు అనేకమంది నష్టపోతున్నారు, ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు 2.5 లక్షల మంది రైతులు అనర్హులయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. వారు ఇన్‌సూరెన్స్ అందక, ఇన్‌పుట్ సబ్సిడీ అందక నష్టపోతున్నారు. ఆ విషయం గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఒక్క అనంతపురం జిల్లాలోనే 980 రెవిన్యూ గ్రామాలు వుంటే అందులో కేవలం 433 గ్రామాలకు మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ వర్తిస్తుంది. మిగతా రెవిన్యూ గ్రామాలన్నీ నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ గ్రామాలలో ఇన్‌సూరెన్స్ వచ్చింది కేవలం 5 నుంచి 10 శాతం మాత్రమే. మిగతా రైతులు నష్టపోతున్నారు కాబట్టి, ఆ విధంగా నష్టపోతున్న రైతాంగమందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ. 11.30

ఈ గ్రామంలో 5 నుండి 10 శాతం వరకూ ఇన్స్యూరెన్స్ వచ్చింది. మిగతా రైతులంతా నష్టపోతున్నారు కాబట్టి అటువంటి వారందరికి ఇన్‌పుట్ సబ్సిడి వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ నాడు త్రాగునీటికి సంబంధించి ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. కరువు ప్రాంతాలలో ఈ రోజు వృద్ధులకు వండిన ఆహారాన్ని అందించే విషయంలో చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. బయోఫ్యూల్ ప్లాన్‌టేషన్‌లో కరువు ప్రాంతాలను ప్రోత్సహించే పథకాన్ని మళ్లీ ఈమధ్య నీరుకార్చారు. బయో ఫ్యూల్ ప్లాన్‌టేషన్ విషయంలో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. లెస్ వాటర్ ఇన్సెంటివ్ స్కీమ్స్‌ని కూడా ప్రభుత్వం ప్రతిపాదించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈనాడు రెగ్యులర్‌గా మన రాష్ట్రంలో అనేక జిల్లాల్లో వరుసగా ఐదారు సార్లు కరువు వచ్చింది . ఇంతకుముందే ఒక సభ్యుడు చెప్పడం జరిగింది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనంతపురం జిల్లాలో 33 సార్లు కరువు వచ్చిందని చెప్పారు. కాబట్టి లెస్ వాటర్ ఇన్సెంటివ్ స్కీమ్స్‌ని ప్రతిపాదించవలసిన అవసరం ఉంది. రైతుల ఉత్పత్తి, మార్కెటింగ్, ప్రత్యామ్నాయ పంటల మార్కెటింగ్‌గానీ దాని గిట్టుబాటు ధరల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. క్రాప్ ఇన్సూరెన్స్‌తోబాటు రెయిన్ ఇన్సూరెన్స్ స్కీమ్ కూడా ప్రవేశపెట్టవలసిన అవసరం ఉందని తమ ద్వారా కోరుతున్నాను. సంవత్సరానికి 41 వర్షపు దినాలు ఉండాలి. ప్రతి రోజు 2.5 మి. మీ. వర్షపాతం ఉండాలి. ఆ విధంగా ఉంటేనే ఆ జిల్లాకు సంబంధించి వ్యవసాయానికి, త్రాగునీటికి న్యాయం జరుగుతుంది. ఆ విషయంలో ఆలోచించనట్లయితే ప్రభుత్వం ఇబ్బంది పడుతుంది. ఈనాడు కరువు విషయంలో గత సంవత్సరం మనకు కరువుకు సంబంధించి అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరం కరువు వచ్చినప్పుడు మనం కేంద్ర ప్రభుత్వానికి సహాయం కోసం మార్చ్,2005లో అర్థించాము. మన రాష్ట్ర ప్రభుత్వం రు.1,200 కోట్లు సెంట్రల్ అసెస్టెంట్ ఈ కరువు కోసం అడగడం జరిగింది. గత సంవత్సరం కరువు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం రు.40 కోట్లు మాత్రమే ఇచ్చింది. రు.22.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం గత సంవత్సరం మార్చ్ నెలలో కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే మనకు ఇచ్చింది 2.20 మెట్రిక్ టన్నులు మాత్రమే. అడిగిన దానిలో సగమయినా ఎందుకు రాబట్టలేదు. ఆర్థిక సహాయం, బియ్యం అడిగాము. కరువు, వరద, తుఫాను వచ్చినప్పుడు మిగతా అన్ని రంగాలలో అన్యాయం జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఊరికే చూస్తూ ఉంటుంది? ఈరోజు ఉదాహరణ తీసుకున్నట్లయితే, కరువు విషయంలో రు.1200 కోట్లు అడిగితే మనకు ఇచ్చింది రు.40 కోట్లు. 22.50 లక్షల మెట్రిక్ టన్నుల

బియ్యం అడిగితే 2.20 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారు. సెప్టెంబరు 20,21లో వరదకి సంబంధించి కేంద్రాన్ని రు.3,002 కోట్లు కోరితే రు.220 కోట్లు మాత్రమే సహాయం చేశారు. 12.74 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అడిగితే 1.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారు. గత రెండున్నర సంవత్సరాలు కేంద్రంలో యు.పి.ఏ., ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరువు విషయంలో తుఫాను విషయంలో వరదల విషయంలో మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతూ ఉంటే మన రాష్ట్రం సహాయాన్ని తీసుకురావడంలో ఎందుకు విఫలం చెందిందో తెలియడం లేదు. కేంద్ర ప్రభుత్వాన్ని అడగడానికి భయంగా ఉందా? కేంద్ర సహాయం అవసరం లేదా? వేల కో ట్లతో ప్రాజెక్టులు కడతామంటున్నారు. ఆ పేరున ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం సహాయం తీసుకువచ్చిందాఅని అడుగుతున్నాను. మన రాష్ట్ర హక్కులను కాపాడవలసిన బాధ్యత ఈనాడు ప్రభుత్వం మీద ఉందా లేదాఅని అడుగుతున్నాను. మన రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా ఉన్నవారున్నారు. వరదలు వచ్చినప్పుడు సదరు మంత్రులు పట్టించుకోరు. మన రాష్ట్రానికి న్యాయంగా రావలసిన బియ్యం విషయంలో, నేషనల్ హై వేల విషయంలోకానీ, కిరోసిన్ కోత విషయంలోకానీ వంట గ్యాస్ కొరత విషయంలోకానీ, ఇతరత్రా విషయాల్లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతూ ఉంటే రాష్ట్రానికి సంబంధించిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఈ రాష్ట్రానికి న్యాయం చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని అడగవలసిన బాధ్యత లేదాఅని అడుగుతున్నాను. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, పనికి ఆహారం విషయంలో, బియ్యం సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేస్తోంది? ఈవిషయంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు అనంతపురం జిల్లాలో రైతులు రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. మా జిల్లాలో మేఘ మథనం కనబడలేదు. ఎందుకు చేపట్టలేదు? ఈరోజు 12 , 13 కరువు జిల్లాల్లో వర్షపాతం తక్కువగా ఉందని నివేదికలో ఇచ్చారు. మేగమథనం ఎందుకు చేపట్టలేదు. 13 జిల్లాల్లో, కరువు ఉన్నప్పుడు మేఘ రాజు ఎక్కడికి వెళ్లారు? ఆయన ఆస్ట్రేలియాకి వెళ్లారు. వారు మేఘ మథన విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదు? వర్షపాతం పట్ల ప్రభుత్వం సంతృప్తి చెందిందాఅని అడుగుతున్నాను. వర్షపాతంపట్ల ప్రభుత్వం సంతృప్తి చెందినట్లయితే, మేఘ మథనం చేయవద్దు, సంతృప్తి చెందనట్లయితే ఎందుకు మేఘ మథనం చేయడం లేదని అడుగుతున్నాను. డ్రౌట్ కాన్సెప్ట్ సిన్సియర్‌గా అమలుచేయవలసిన అవసరం ఉంది. కరువు నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇటువంటి కరువు ప్రాంతాలను గుర్తించే కార్యక్రమం చేయాలి. దీనికి సంబంధించి నివారణా కార్యక్రమాలను మనం చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరువు ప్రాంతాలలో మిడ్ డే మీల్స్ స్కీమ్ ఈనాడు హైస్కూల్‌లో లేని కారణంగా హైస్కూల్‌లో విద్యార్థుల పర్సంటేజ్ తగ్గుతోంది. హైస్కూల్‌లో ఈ పథకాన్ని అమలుచేయాలనీ, విదార్థులకు సంబంధించి ఫీజులన్ని మాఫీ చేయాలని కోరుతున్నాను. అన్ని వర్గాలకు సంబంధించి విద్యార్థులకు సంబంధించి వృత్తివిద్యా కోర్సులు, ఇతర ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజులు రీఇంబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి అనేక కార్యక్రమాలు ఆలోచిస్తున్నామని చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకొనే చర్యల్లో సిన్సియారిటి కనిపించవలసిన అవసరం ఉంది. కరువు ప్రాంతాల వారంతా వలసపోతున్నారు. మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వలస పోతునాట్నరు. వలసను నివారించే కార్యక్రమం చేయాలి. వారికి పని కల్పించే విషయంలో, ఆ గ్రామాలలో ఉన్న వృద్ధులకు గంజి కేంద్రాలు ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం ఒక సమగ్రమైన యాక్షన్ ప్లాన్‌ని రూపొందించవలసిన అవసరం ఉంది. ఈ కరువు కొత్తగా వచ్చింది కాదు. అనేక సంవత్సరాలుగా మన రాష్ట్రంలో తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల్లో కరువుకు సంబంధించిన అనేక కార్యక్రమాలను ప్రతి సంవత్సరం అసెంబ్లీలో చర్చించుకుంటున్నాము. ఈ కరువు వచ్చినప్పుడు దానికి సంబంధించి ప్రతిపక్షాలు డిమాండ్, ప్రభుత్వం కరువు ప్రాంతాల పర్యటన, కేంద్ర బృందాల పర్యటన తూ, తూ మంత్రంగా నడుస్తున్నాయితప్ప ఆ కరువు నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది

దానికి సంబంధించిన సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఈ కరువును నివారించవలసిన అవసరం ఉంది. మన బడ్జెట్‌లో ఈ కరువుకి సంబంధించి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ఆ డబ్బులు సక్రమంగా దాని కోసమే ఉపయోగ పడకుండా ఈ కరువుకి సంబంధించిన చర్యలు చేపట్టకుండా ఉంటే ఇబ్బంది. ఈ విషయంలో ప్రభుత్వం అన్ని జిల్లాలవారీగా, అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. కరువు, వరదలకు సంబంధించి ప్రతిపక్ష పార్టీలతో మాట్లాడే సాంప్రదాయం ప్రభుత్వం విరమించుకుంది. రాజకీయ విభేదాలను విస్మరించి ఆపదలో ఉన్న కరువు ప్రాంత ప్రజలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. కరువు, తుఫాను ప్రాంతాలున్నాయి. దీనికి సంబంధించి ఒక సమగ్రమైన పునరావాస కార్యక్రమాన్ని చేపట్టేందుకు తగు చర్యలు గైకొనవలసిన అవసరం ఉంది.

ఉ.11.40

ప్రజల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలి. రైతులు వలసలు పోకుండా అవసరమైన చర్యలు ప్రభుత్వం గైకొని వారిని ఆదుకొంటుందనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా ప్రభుత్వం, ఈ శాసనసభలో జరిపిన ఈ చర్చ ద్వారా, రైతుల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తునాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు) :- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఒకవైపు కరువు, మరో వైపు వరదలతో తీవ్రమైన దుర్భిక్ష, కరువు, పరిస్థితులను మనం చూస్తున్నాము. నిన్న నేను అనంతపూర్ జిల్లా వెళ్లి రావడం జరిగింది. ఆగస్టు మాసం పూర్తి కావస్తున్నా ఇంతవరకు అక్కడ కొన్ని ప్రాంతాల్లో విత్తనాలు వేసుకోని పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేరుశనగ పూర్తిగా వాడుబట్టింది. వర్షాలు పడ్డా, వాటి వల్ల ఉపయోగం లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అనంతపూర్, మహబూబ్‌నగర్, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం వంటి జిల్లాల్లో తీవ్రమైన కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. వరదల గురించి మాట్లాడినప్పుడు, వాటికి మనం ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాము. వీటి విషయంలో అత్యవసరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే వాటి ప్రభావం ప్రజలపై వెంటనే చూపిస్తుంది. అందుకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నాము. కానీ కరువు ప్రాంతాల్లోని ప్రజలు వరుస కరువుకి గురై, ముఖ్యంగా విద్యార్థులు 'ఎమ్‌సెట్' వంటి పరీక్షల్లో మెరిట్‌లో ఉత్తీర్ణులైనా, ఫీజులు కట్టలేక చదువుకోకపోవడాన్ని చూస్తుంటే, ఈ కరువు ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో ఆలోచించవచ్చు. ఆడపిల్లల పెళ్లిళ్ల విషయంలోనూ, ఇతర విషయాల్లోనూ ఎంతో ఇబ్బందికి ఈ కరువు ప్రాంత వాసులు గురౌతున్నారు. ఈ కరువుపై పూర్తి స్థాయిలో చర్చించి శాశ్వత పరిష్కారాన్ని కనుక్కోవాలని తెలియజేస్తున్నాను.

కరువు ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉంటుంది. భూగర్భ జలాలు ఇంకిపోవడం వల్ల ఈ ఫ్లోరైడ్ సమస్య, ఐరన్ సమస్య త్రాగునీటిలో వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు.

వరుస కరువు వల్ల రైతులు అప్పుల బారినపడి, ఆత్మహత్యలకు గురౌతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలి. దీన్ని రాజకీయం చేయాల్సిన పని లేదు. రైతుల ఆత్మహత్యల నివారణ గురించి ఎన్నో విధాలుగా వివరించి చెప్పాము. ఈనాడు, ఈ ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను నివారించడానికి ఒక యాక్షన్‌ప్లాన్ తయారుచేసుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఋణాలపై వడ్డీని మాఫీ చేయాలి. రీ

షెడ్యూల్ చేసి రైతులకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో 'ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్' విషయంలో మా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నది. ఆనాడు వీరు 14 లక్షల మంది వలసవెళ్లారని అన్నారు. మరి గత రెండు సంవత్సరాలుగా వీరు పరిపాలన చేస్తున్నారు. వీరి హయాంలో వలసలు తగ్గాయా అని అడుగుతున్నాను. వర్షాలుపడ్డా ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ పూర్తిగా విఫలమయింది. ఈ ప్రభుత్వంలోని మంత్రులు కానీ, ముఖ్యమంత్రి గానీ ఈ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలి. వీరికి పని దొరకని పరిస్థితులు నేడు ఉన్నాయి. వీరికి పని కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను. మా జిల్లాలో మొక్కజొన్న కంకులు బేబీ కార్న్ మాదిరిగా చిన్నవై పోతున్నాయి. దీని వల్ల రైతుల పరిస్థితి హృదయవిదారకంగా తయారైంతది.

(అంతరాయం)

మీ 'సైమన్ రెడ్డి' లాంటి వారు ఐదారు వేల ప్యాకేజీ తీసుకువస్తే బాగుంటుంది. అటువంటి ప్యాకేజీ అన్ని కరువు ప్రాంతాలకు తీసుకువస్తే కూడా బాగుంటుందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ప్రత్తి విషయానికి వస్తే, అది కూడా పూర్తిగా వాడుపట్టి పోతోంది. వర్షాలు వచ్చినా కోలుకోలేని పరిస్థితి ఉంది. విద్యుత్‌శాఖ మంత్రి గారు సభలో లేరు. వచ్చినా ఆయన ఉండరు. రిజర్వాయర్స్ అన్ని నిండుగా ఉన్నాయి. ఈనాడు ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి జరుగుతున్నా రైతులకు సక్రమంగా అందించలేకపోతున్నారు. బయట రాష్ట్రాలకు కూడా అమ్మలేకపోతున్న పరిస్థితులు ఉన్నాయి. మీ అడ్మినిస్ట్రేషన్ ఎక్కడకి వెళుతోందని ప్రశ్నిస్తున్నాను. మీరు సక్రమంగా విద్యుత్‌ని ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. రైతాంగానికి 9 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. ఉచిత కరెంటు ఇస్తామన్నారు. 9 గంటల పాటు కాక 7 గంటలపాటు నిరంతరాయంగా ఇస్తామని తరువాత చెప్పారు. 9 గంటల నుండి 7 గంటలకు తగ్గించి ఇచ్చినప్పుడు దాదాపు రూ.860కోట్లు మిగులుతాయి. మీరు బయటి రాష్ట్రాలకు అమ్ముకొంటోంది ఎంత? మీరు ఉచిత కరంటు పేరుతో రైతులకు ఇవ్వాల్సిన కరెంటుని అమ్ముతున్నారు. కనీసం 7 గంటలపాటైన సక్రమంగా కరెంటు ఇవ్వడం లేదు. మీరు కనీసం మూడు, నాలుగు గంటలపాటు కూడా ఇవ్వలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించింది. రైతులు ఆందోళనలో ఉన్నారు. మీరు అంతా బాగానే ఉందని శాసనసభలో సంతృప్తి పడితే, రైతులు సరైన సమయంలో సరైన విధంగా సమాధానం చెపుతారని తెలియజేస్తున్నాను.

మేఘమధనం రావు గారు ఎప్పుడు ఈ శాసనసభలో ఆయన సీట్లో కూర్చోరు. కరువు గురించి చర్చిస్తున్నా, ఆయన కనిపించడు. ఈనాడు రఘువీరారెడ్డి గారి జిల్లా అయిన అనంతపూర్‌లో కరువు పరిస్థితులు హృదయ విదారకంగా ఉంటే ఆయన ఆస్ట్రేలియా టూర్‌కి వెళతాడు. చినుకు పడక రైతులకు కునుకు లేకుండా ఉంటే ఆయన ఆస్ట్రేలియాలో విహార యాత్ర చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నేడు దాపురించింది. మేఘమదనం గురించి గతంలో మేము చేసింది, కర్నాటక ప్రభుత్వం చేసిన దాన్నే మేము అమలు చేయమని, మాకు టైమ్ లేక వారినే చేయమని చెపితే, ఆనాడు మమ్ములను తప్పు పట్టారు. దాదాపు వంద కోట్ల రూపాయలు మీరు మేఘమదనం ద్వారా ఖర్చుచేసి మీరు ఏమి సాధించారు. దీనివల్ల ప్రజలకు ఏమైనా ఉపయోగం కలిగిందా అని అడుగుతున్నాను. మేఘమధనం కార్యక్రమాన్ని చేస్తామని ఆగస్ట్ 15వ తేదీన ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇప్పుడు మేఘమదనం చేస్తే లాభమా? దీనికి సరైన ప్లానింగ్ చేసుకోవాల్సిన

అవసరం ఉందా లేదా. మీ ప్రభుత్వం వరదలవైపు చూస్తోందే, కానీ కరువు రైతులవైపు చూడడం లేదు. మేఘమదనం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళికను మీరెందుకు చేసుకోవడం లేదని ముఖ్యమంత్రి గార్ని అడుగుతున్నాను. మొక్కజొన్న పాడైపోయింది. మేఘాలు లేనప్పుడు మేఘమదనం చేసే పరిస్థితికి మీరు వస్తున్నారు. ఇది ఎట్లా ఉందంటే ఎద్దు ఈనింది అంటే దూడని కట్టు అన్న చందంగా ఉంది. మేఘాలు లేనప్పుడు మేఘమదనం ఎట్లా చేస్తారో ఆలోచించాలని కోరుతున్నాను.

ఈ రోజు మీరు ప్రాజెక్టుల విషయంలో చాలా మాట్లాడారు. ముఖ్యమంత్రి గార్కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. జస్టిస్ బ్రిజేష్ కుమార్ మిశ్రా నాయకత్వంలో కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యూనల్ వేశారు. అక్కడ కర్నాటక ప్రభుత్వం మా ఆర్.డి.ఎస్.పైన వై.వి. సుబ్బారెడ్డి గారు ' స్వర్ణ మినీ హైడల్ ప్రాజెక్టు' ని నిర్మిస్తున్నారు. దాని గురించి, ఆ కర్నాటక ప్రభుత్వం 'దీని వల్ల నష్టంలేదని , దీన్ని మేము క్రస్ట్ లెవల్ కంటే 15 మీటర్ల పైకే నీరు తీసుకొంటున్నామని' అంటే మన ప్రభుత్వం సమాధానం ఇవ్వదండి. మన ప్రభుత్వం మన డాటా ఆ ట్రిబ్యునల్ ముందు పెట్టలేదు. ఈ రోజు ట్రిబ్యూనల్ ఇంటీరియం ఆర్డర్ ఇచ్చింది. రేపు వై.వి. సుబ్బారెడ్డి గారు అక్కడ హైడల్ ప్రాజెక్టు కడితే, ఈ ఆర్.డి.ఎస్. పూర్తిగా ముండమోసిపోతుంది. ఈ ఆర్.డి.ఎస్.ను . సారీ

ఉ. 11.50

ఆర్డిఎస్ ఈ రోజు పూర్తిగా నాశనం అయిపోతున్నది. ముఖ్యమంత్రి గారూ మీ తప్పిదం వల్ల మాకు ఇది శాపం కాకూడదు. వై.వి. సుబ్బా రెడ్డి గారికి మనం న్యాయం చేస్తామా? లేక ఆర్డిఎస్ విషయంలో మీరు ఎందుకు ట్రిబ్యునల్ ముందు మాట్లాడలేదు? సైమన్ రెడ్డి గారూ మీరు ఒక రోజు , ఈ విషయమై మాట్లాడినప్పుడు ఆర్డిఎస్ భూములు అన్నీ తెరవాలని అంటే, రాత్రి పూట బస్సు ఎక్కేప్పుడు చూడకుండా ఫైల్పై సంతకం పెట్టారు. ఇక్కడ ముఖ్యమంత్రిని, సైమన్ రెడ్డి కమీషన్తో పోల్చినప్పుడు పాపం చచ్చిపోయిన బాగా రెడ్డి సంతకం పెట్టవలసి ఉంటే, అదీ చూడకుండా సంతకం పెట్టారు. బాధ్యత కలిగిన శాసన సభ్యులు జిల్లాలో ఇంత మంది ఉన్నారు ఈ విధంగా మీరు చేయడం సరైనదేనా ? ఈ రోజు ఇంటీరియం ఆర్డరు వచ్చింది.

(అంతరాయం)

ఆర్డిఎస్ ' స్వర్ణ మినీ హైడల్ ప్రాజెక్టు ' మీద ఇంటీరియం ఆర్డరు వచ్చింది. అంటే , శాసన సభ్యులందరూ నిద్రపోతున్నారా? మీకు, మీ పార్టీ శాసన సభ్యులకు రైతుల ప్రయోజనాల గురించి అవసరం లేదా అని అడుగుతున్నాను. ఎందుకు మీరు దీనికి అడ్డుపడతారు? చిన్నా రెడ్డి గారూ మీరు అడ్డు పడకండి. మీరు సైమన్ ప్యాకేజీలు చాలా తెచ్చుకోండి, మేము వద్దనడం లేదు.

ముఖ్యంగా ఒక్కటే ఈ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. తీవ్రమైనటువంటి ఈ కరువులో , శాశ్వత కరువుకు, వరుస కరువులకు గురి అయ్యే ఈ ప్రాంతాలలో ఉండే పేద కూలీలను, రైతు కూలీలను ఆదుకోవలసిన అవసరం మనకు ఉంది. వారికి ఇన్పుట్ సబ్సిడీ అందించాలి. 100 శాతం సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలి. రుణాలు రీ షెడ్యూలు చేయాలి. రుణాలపై వడ్డీ మాఫీ చేయాలి. కొత్త రుణాలు అందించాలి. ఎండిపోయిన పంటలకుగాను రైతులందరికీ నష్ట పరిహారం ఇవ్వాలి. విద్యార్థులకు ఫీజుల మాఫీ చేయాలి. అదే విధంగా పేద ప్రజలకు, రైతులకు గతంలో పెన్షన్స్ ఇచ్చాము. అవి ఇవ్వాలి. అలాగే బియ్యం రూపంలో , ఇంకో రూపంలోనో పెన్షన్సు ఇవ్వాలని, ఆ విధంగా అన్ని కుటుంబాల వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి

ఉంది. అనంతపురం జిల్లాలో పశు గ్రాసం కొరత అతి తీవ్రంగా ఉంది. దానిని తీర్చాలి. ఈ విషయాలలో మీరు ముందుగా మేలుకోండి. రఘు వీరారెడ్డి గారూ, రెవెన్యూ మినిష్టరు గారూ, ముఖ్యమంత్రి గారూ, యానిమల్ హజ్బండరీ మినిష్టరు గారు అందరూ అనంతపురంలో పశుగ్రాసం కొరత తీర్చడం కొరకు పశుగ్రాసం అందించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా మా జిల్లా బొమ్మరాసిపల్లి మండలంలో గత పంట కాలంలో 11 గ్రామాలలో వడగళ్లు పడి పంటలు పూర్తిగా నష్టపోయాయి. ఆ విషయమ్మై ఈ ప్రభుత్వానికి కలెక్టరు నుంచి రిపోర్టు వచ్చింది. మరి వారికి సహాయం అందజేయడంలో రెవెన్యూ మినిష్టరు గారు ఏవరేమి చేస్తున్నారో తెలియదు? అక్కడ పంటలు నష్టపోయిన రైతులకు ఎటువంటి సహాయం అందలేదని రెవెన్యూ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి వెంటనే వారికి పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను.

రాష్ట్రంలోని పరిస్థితులను గురించి అడుగుతుంటే, చికున్ గన్యా ఉంది, దానిని గురించి చర్యలు తీసుకోవాలి అని మేమంటే , ఈ రోజు వారు చికున్ గన్యా అదే వస్తుంది, అదే పోతుంది, వరదలు వస్తే అవే వస్తాయి, అవే పోతాయి అన్న తీరుగా మాట్లాడుతున్నారు. పరిస్థితి అలా ఉంది. ఈ ప్రభుత్వం '' నిమ్మకు నీరెత్తినట్లుగా '' ఉంది. ముఖ్యంగా మీరు నిద్రలేవండి.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కరువు, వరదలలో పంటలను నష్ట పోయిన రైతులను , ప్రజలను కాపాడవలసిందిగా తమరిని కోరుతున్నాను. రైతులను ప్రజలను బ్రతకనీయమని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రెవెన్యూ మంత్రి గారికి ఒక చిన్న విజ్ఞప్తి . అది ఏమంటే, నేను మొన్న కూడా రిపోర్టు ఇచ్చినప్పుడు చెప్పాను. ఈ రోజు రిపోర్టు గురించి చెప్పదలచుకున్నది ఏమంటే ఈ ఎనెగ్జర్ –1 కు సంబంధించి ఇచ్చినటువంటివి వాటిలో అన్నీ తప్పుల తడకలే ఉన్నాయి.

( అధికార పార్టీ నుంచి గఫూర్ గారు చెప్పారు అంటూ అంతరాయం )

మీరు వద్దంటే చెప్పండి మాట్లాడను. అవునండీ, గఫూర్ మాట్లాడినప్పుడు తక్కువ సమయం ఇచ్చారు. ఆయన తక్కువ సమయం మాట్లాడారయ్యా! మీకు భయం ఎందుకు? భయపడకండి. ఈ రిపోర్టుకు సంబంధించి ఇంతకు ముందే నేను పూర్తిగా చెప్పాను. వరదల గురించి అప్పుడూ చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. ఈ రిపోర్టు మీ దగ్గర ఉన్న స్టాఫ్ తమ వద్ద ఉన్న మెటీరియల్‌తో రిపోర్టు తయారు చేసినది. ఆ విధంగా వారు రిపోర్టు తయారు చేస్తున్నారు. క్షేత్ర స్థాయి వాస్తవాలతో ఉన్న మెటీరియల్ లేదు. అది అర్థం చేసుకోమని చెబుతున్నాను. వ్యవసాయ మంత్రి గారు చాలా ఆందోళన, ఆదుర్దా పడుతున్నారు. అసలు ఈ సిస్టం తప్పు. కరువును నిర్ధారించ వలసిన సిస్టాన్ని గురించి ఒక రైతుగా వ్యవసాయ మంత్రి గారు ఆలోచించాలి. బ్రిటిష్ కాలం నాటి పద్ధతి ఇంకా నేటికీ కొనసాగుతున్నది. కరువును డిక్లేర్ చేయడంలో ఒక 100 గజాలకు మరో 100 గజాలకూ వర్షం పడే తీరులో తేడా ఉంది. కానీ కరువును నిర్ధారించడంలో ఆ రకమైన ఆలోచన మనకు లేదు. కాబట్టి ప్రభుత్వం దయచేసి దీని మీద సీరియస్‌గా రియాక్టై ఈ పద్ధతిలో చేయాలని, దానిని ఒకసారి మనం ఆలోచించవలసిన అవసరం ఉందని, దానిని గురించి తమకు చెప్ప దలచుకున్నాను.

ఇకపోతే , మేడం, నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. విద్యార్థులకు ఫీజుల రీయింబర్స్‌మెంట్ గానీ, ఉపకార వేతనం గతంలో, పోయిన సంవత్సరం కరువు జిల్లాలకు, కరువు మండలాలకు అంతకు ముందు 3 – 4 సార్లు గానీ ఇచ్చింది పుచ్చుకుందీ ఏమీ లేదు. '' ఇచ్చుకున్న వాయనం, పుచ్చుకున్న వాయనం '' అని సరిపోయింది. వ్యవసాయ మంత్రి గారికి దాకా పోతే, విద్యార్థులకు పోలేదు. ఈ విషయం ముఖ్యమైంది. నేను ఈ విషయంలో క్యాటగారికల్‌గా చెప్పమని అంటున్నాను. మనకు సంబంధించి నటువంటి గ్రాంట్సు, అది కేంద్రం ఇచ్చినా, రాష్ట్రం ఇచ్చినా, ఆ గ్రాంట్సు జిల్లాలలో అక్యుమలేట్ చేసి పంపిణీ చేయబడ లేదు. మరొక దానికి ఖర్చు పెడుతున్నారు. ఇటువంటి జిల్లాలు చాలా ఉన్నాయి. అదీ కాకుండా సరైన విధంగా తక్షణం ఇచ్చే సహాయం గురించి అఖిల పక్షాలను మీరు కూర్చోబెట్టి మాట్లాడిన తర్వాత , మీరు ఇవ్వవలసినది వాస్తవంగా ఉన్నటువంటి విధానం ద్వారా కరువు పీడిత ప్రజలకు ఇవ్వడానికి వీలు ఉందో లేదో చూడండి.

చేతి వృత్తుల వారికి సంబంధించి ఈ రోజు బంగారం పని చేసే వారు, నేతపని వారు, క్షౌరం పని చేసే వారు, బట్టలు ఉతికే వారు ఈ విధంగా చిన్న చిన్న సేవలు , సేవా భావంతో చేస్తున్న వారు ఉన్నారు. వీరిని సన్న పని వారంటారు. వారికి వారు చేసే పనుల వల్ల కడుపులు నిండవు. ఇప్పుడు కరువు వచ్చింది. అలాంటప్పుడు వారికి తిండి దొరకదు. వాళ్లకు సంబంధించిన హామీ ఏ విధంగానూ లేదు. వారు తమ వృత్తి చేసుకోవడానికి కూడా కుదరడం లేదు. అందువల్ల ఈ సన్న పని వారికి సంబంధించి గ్రామాలలో ప్రత్యేకంగా ఏదైనా ఒక ప్యాకేజీ పెడితే వారికి ఉపయోగం జరుగుతుంది. కానీ ఆ విధంగా చేయదలచుకున్నట్లుగా ఎక్కడా రిపోర్టులో లేదు. ప్రభుత్వం ఆ విధమైన ఆలోచనతో , వారి వైపు ఆలోచించాలని కోరుతున్నాను. అది లేకపోవడం వల్ల వారంతా ఆకలి చావులు చస్తున్నారు. వివిధ పట్టణాలకు వెడుతున్నారు. కాబట్టి, దీనికి సంబంధించి కూడా ఆలోచించి, దానిని అరికట్టే ఆరక్రమణం చేయాలి.

ఇకపోతే, మనకు రైతు రాజ్యాంగం అనే ఒక కాన్సెప్ట్ ఉంది. అంతోఇంతో వరదలు వచ్చాయని చెప్పి భూగర్భ జలాలు ఉన్న చోట్ల దానికి ఉపయోగం కలిగే చోట్ల ఎమ్ఆర్ఐ రిపోర్టు పెట్టి సబ్‌స్టేషన్‌ల వారిగా ఉద్యోగుల మీద చర్యలు తీసుకుంటున్నారు. ఒక వైపు రైతు రాజ్యం అని మనం అంటున్నాము. వాళ్లది ప్రపంచ బ్యాంకు రాజ్యం అని చెప్పి మీరే అన్నారు. ఇప్పుడు ఒక వైపు విద్యుత్ కొనే వాడు లేడు. అలాగే, వాడుకునే వాడు కూడా లేడు. ఇప్పుడు రైతు రాజ్యం అంటున్నారు. కనీసం ఒక 3 – 4 గంటలు విద్యుత్‌ను వారికి అదనంగా ఇస్తే బాగుంటుంది. మన రిక్వైర్‌మెంట్‌ను బట్టి విద్యుత్తును ఇవ్వడానికి మీరు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు? ఏమి ఇబ్బంది ఉంది. అప్పు ఇచ్చే సంస్థ నుండీ ఏమి ఇబ్బంది ఉందని నేను అడుగుతున్నాను? ఈ విషయమై మీరు ఆలోచించారా? రైతాంగాన్ని కరువు సందర్భంలో ఆదుకోవలసిన అవసరం ఉంది. నిన్న మా డిఆర్‌సి మీటింగ్ అయింది. మా మంత్రులు ఇద్దరు కన్నా లక్ష్మీ నారాయణ, జానా రెడ్డి 25 శాతం పై చిలుకు విత్తనాలు పోయాయని అన్నారు. ఇప్పుడు వ్యవసాయ మంత్రి గారి వద్ద 90 శాతం విత్తనాలు వేయకుండానే పోయాయని అన్నారు. మీరు దీనిని ఎమ్మార్వోలు, అగ్రికల్చర్ అధికారులతో జాయింట్ కలెక్టరు వద్దకు వెళ్లి వారి ద్వారా అయిడెంటిఫై చేయించి ఈ విత్తనాలను షార్టు డ్యూరేషన్‌లో వేయడానికి అవకాశం ఉందో లేదో తెలుసుకోవాలి. ఉన్నట్లయితే ఏ విధంగా చేయాలి అనే ఆలోచన మీ రిపోర్టులో ఉంటే , మేము దాని గురించి మళ్లీ మాట్లాడవలసిన అవసరం లేదు.

మాట్లాడుతున్నాం అంటే మీ రిపోర్టు సమగ్రంగా లేదు. ఆ రకంగా దానిని తయారు చేశారు. మీరు ఏం చేస్తారు? కాబట్టి దానిని మేము చెప్పిన విధంగా తయారు చేయవలసిన అవసరం ఉంది.

ఇక పోతే, ఇప్పుడున్న పరిస్థితులలో తెలంగాణా చాలా అభివృద్ధి చెందిందని ఈ మధ్య చాలా మంది పెద్ద మనుషులు అటు వైపు నుంచి అంటున్నారు. అభివృద్ధి జరిగిందో జరగలేదో అక్కడ క్షేత్ర స్థాయిలో అర్థం అవుతుంది.

నేను ఒక్క ఉదాహరణ చెప్పదలచుకున్నాను. తెలంగాణా జిల్లాలలో లక్షలాది ఎకరాల భూమిలో మనం బారు కట్టకు ఇస్తామని అనుకున్నాము. ఆ విషయాన్ని కాగితాల మీద అధికారులు మ్యానిప్లేట్ చేసి పంపించారు. వాస్తవంగా అది సేద్యం కావడం లేదు. ఉదాహరణ ఒక్కటే. మా వద్ద ఎస్.ఆర్.ఎస్.పి. కాల్వ ఉంది. తెలుగు దేశం వ్యవసాయ ప్రాధాన్యత కలిగిన ప్రభుత్వం కాకపోయినా, ఆ కాలువను కొంత వరకూ త్రవ్వించడం జరిగింది. ఇంకా కొద్దిగా కాలువ తవ్వవలసింది మిగిలింది. ఆ కొద్దిగా మిగిలిన దానిలో 2 కి.మీ. రాతిని కొట్టి ఉంటే ఈ రోజు అల్లాడుతున్న ' తుంగతుర్తి కానీ, సూర్యాపేట గానీ, నకిరేకల్ లో గానీ' కొంత భాగానికి ఆ నీళ్లు వాడుకునే అవకాశం ఉండేది. ఈ నాడు శ్రీరాంసాగర్‌లోని నీళ్లు కూడా సముద్రంలోకి పోతున్నాయి. దీని గురించి ఒక్కసారి కూడా సమీక్ష జరగలేదు. అది చూడవలసిన అవసరం , దాని గురించి సమీక్ష చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చూడవలసిందిగా చెబుతున్నాను.

వ్యవసాయ రుణాలకు సంబంధించి , రాయలసీమ ప్రాంతానికి సంబంధించి 65 మంది ఆత్మహత్యలు చేసుకున్నారంటున్నారు. కృష్ణా జిల్లాలో 50 శాతం, ప్రైయివేటు అప్పులకు పైన ఉన్నాయి. గుంటూరు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. అన్ని జిల్లాలలో మరీ తెలంగాణాలో అప్పులు అందక రైతులు అల్లాడుతున్న పరిస్థితులు ఉన్నాయి. వాటిని మానిటర్ చేయడం కోసం, రెవెన్యూ, వ్యవసాయానికి సంబంధించిన శాఖల జిల్లా అధికారులతో ఆలోచించి మానిటర్ చేసినట్లైతే సమగ్రమైన లాభం జరుగుతుంది. దీని గురించి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఆలోచించలేదు. అసలు ఆ రిపోర్టు సక్రమంగా లేదు. ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించడంలో గైడ్ చేసేటువంటి యంత్రాంగం సమగ్రంగా పని చేయడం లేదు. ప్రభుత్వం నిద్రపోతున్నట్లుగా ఉందని దీనిని బట్టి అర్థమవుతున్నది.

మ.12.00

అసలు ప్రభుత్వం నిద్ర పోయినట్టు వున్నదని దీనిని బట్టి అర్థం అవుతుంది. అందుకనే మీరు అటువైపు పోకుండా చూడండి. వ్యవసాయానికి సంబంధించి సాయం చేశామని చెబుతున్నారు. మీరు ఇప్పుడు చెప్పినట్టుగానే, జనార్ధనరెడ్డిగారు చెప్పినారు తెలుగుదేశం పార్టీ వైపు నుంచి అటు వైపు దాడి చేయడం కాదు. చేసినటువంటివి సద్విమర్శలు చాలా వున్నాయి. మీరు సద్విమర్శలు కూడా పరిగణలోకి తీసుకొని విధానాల విషయంలో కేంద్ర, రాష్ట్రం ఇచ్చే డబ్బులు జిల్లాలకు అందే విషయంలో కాని, విద్యార్థుల ఫీజ్, చేతి వృత్తి దారులకు ఇవ్వవలసిన పెన్షన్సు, మీరు రెవ్యూ చేయకపోవడంవల్ల సముద్రం పాలైన నీరు, పశుగ్రాసం,, పశువులకు సంబంధించిన దాణా, మనం సబ్సిడీ ఇచ్చే విషయంలో కాని, కరువుకు సంబంధించి రాని సంవత్సరం అనేది 10 సంవత్సరాలలో7 సంవత్సరాలు కరువే, మీరు అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు, మీకు రాష్ట్రంలో సుదీర్ఘమైన చరిత్ర వుంది. అందుకని మీరు దీనిని ఆ రకంగా కాకుండా ఆషామాషీగా కాకుండా కాస్త శ్రద్ధ పెట్టి వీటిని ఆదుకోడానికి సిద్ధంగా వుందా లేదా మీ రిపోర్టు ప్రకారంగానే మీ ఆన్సర్ వుండకుండా క్షేత్ర

స్థాయిలో ఉండేటటువంటి నిజాలను తీసుకోకపోతే మన ప్రజలు తప్పకుండా తిరస్కరిస్తారని గమనంలోకి తీసుకొని మీ ద్వారా అన్ని విషయాలను తెలియచేయాలని మా వైపు నుంచి తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం .మహీధర్‌రెడ్డి (కందుకూరు): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రకాశం జిల్లా కరువు పీడిత జిల్లాలో అన్నిటి కన్నా కూడా ఈ రోజు చాలా దుర్భరమైన పరిస్థితిలో వున్నది. ప్రభుత్వం ఇచ్చిన అంకెలు చూస్తే మేజర్ పార్టు అది కూడా ప్రకాశం జిల్లాలో మొదటి నుంచి కూడా రెయిన్‌షాడో ఏరియా క్రింద ఉన్న సంగతి అందరికి తెలిసిందే. కొద్దిపార్టు మాత్రమే ఇక్కడ నాగార్జునసాగర్ కెనాల్సువల్ల, రెయిన్ షాడో ఏరియాలోను దానివల్ల కొద్ది పాటి వర్షపాతాన్ని జిల్లాలో మొత్తం మీద చూపించి ఈరోజు ప్రకాశం జిల్లాలో మైనస్ 46 శాతం రెయిన్‌ఫాల్ డివియేషన్ ఉంది అని చెప్పి ఇచ్చారు. కాని పూర్తిగా కరువు పీడిత ప్రాంతంగా అనేక సంవత్సరాల నుంచి కందుకూరు, మార్కాపురం రెవెన్యు డివిజన్సులో చుక్కనీటికి నోచుకోలేని పరిస్థితులలో గత కొన్ని సంవత్సరాల నుంచి వేసిన పండ్ల తోటలు ఎండి పోతున్న ప్రజలు నానా రకాలైన ఇబ్బందులు పడుతున్న సంగతి కూడా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడిన మాటలు అన్నీ విన్న తరువాత నాకు ఒక విషయం గోచరిస్తుంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలం నుంచి కూడా ప్రజలు సహృదయంతో ఇప్పుడు ఏ రకంగా అయితే తీర్పును ఇచ్చారో ఆ తీర్పు ప్రకారం కనుక రాజశేఖరరెడ్డిగారిని అప్పుడే ముఖ్యమంత్రిగా చేసి వుంటే ఈ ప్రాజెక్టులు 10 సంవత్సరాల ముందే చేపట్టి వుంటే ఈ దుర్గతి ఈ రాష్ట్రానికి పట్టి వుండేది కాదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. కేవలం ఇంకుడు గుంటలు అని చెప్పి, చెక్‌డ్యామ్‌ల పేరిట కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినారు. రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో ఈ రోజు కరువుకోరల్లోకి నెట్టిన ఘనత ఆ పార్టీ వారిది అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఈ రోజు ఏ ముఖం పెట్టుకొని ఈ ప్రభుత్వానికి కేవలం రెండు సంవత్సరాలలో కాలంలో కరువుపై తీసుకొన్న చర్యలు గురించి నిలదీసి మట్లాడడానికి ఏరకంగా వాళ్లు మనస్సు ఒప్పింది అర్థం కావడం లేదు, ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గంలో చిన్నపాము విత్తన అభివృద్ధి క్షేత్రం అని చెప్పి ప్రభుత్వం సీడ్ మల్టిప్లేషన్ ఫారం 520 ఎకరాలలో వున్నది. ఈ 520 ఎకరాలలో గతంలో మంచి భవనాలు నిర్మించి నెల్లూరు ప్రకాశం జిల్లాలకు సంబంధించిన మెరుగైన విత్తనాల ఇవ్వాలని ఉద్దేశ్యంతోటి భవనాలు నిర్మించి యంత్రసామగ్రిని ఇచ్చి ఉద్యోగస్థుల గురించి క్వార్టర్సు కట్టించి, అన్ని ఏర్పాట్లు చేసి భూమిని సాగులోకి తీసుకొచ్చి తద్వారా మొలకొలకులు అనే వెరైటీని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పెడితే ఏమి చేశారు? మహానుభావులు తెలియనిది కాదు. ఈ రోజు చూసేదానికి అక్కడ భవంతికి సంబంధించి ఇటుకరాయి కూడా మిగిలకుండా చేసిన ఘనత మీ దగ్గర పెట్టుకొని ఈరోజు ఈ ప్రభుత్వం ఆ తప్పు చేసిందని ఇంకా చర్యలు తీసుకోలేదని చెప్పడం ఎవర్ని నమ్మించాలి, ఎవర్ని మోసం చేయాలి కరువు గురించి మీరు నిక్కచ్చగా జరుగుతున్న వాస్తవాల్ని గతంలో తీసుకొన్న చర్యలను ఈ రోజు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఒకసారి బేరేజు వేసుకొని మెరుగైన సూచనలు ఇచ్చేదానికి సహకరించమని కోరుతున్నాను. ఈ రోజు కందుకూరు డివిజన్‌లో గతంలో వరిపైరు వేసుకొని మేము ఈ రోజు పేరుకి కోస్తాబెల్టులో ఉన్నప్ప టికి కూడా వరి వేసుకొనేపరిస్థితిలో లేము. మాకు ఉండేది ఒక్క మీడియం ఇరిగేషన్ రాళ్లపాడు ప్రాజెక్టు. దాని ఆయకట్టు సామర్ధ్యం అంతా కల్పుకొని కేవలం 11వేల ఎకరాలు మాత్రమే. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు గత 10 సంవత్సరాల కాలంలో ఏ ముఖ్యమంత్రిగారు గత కొన్ని సంవత్సరాలలో ఏ ముఖ్యమంత్రిగారు స్పందించని రీతిలో వెనువెంటనే స్పందించి 170 కోట్ల రూపాయలతోటి సోమశిల నీటిని ఈ కందుకూరి దుర్భిక్ష ప్రాంతానికి అనుసంధానం చేసిన ఘనత ఈ పార్టీకే దక్కింది. ప్రజల ఎడల ముఖ్యంగా రైతుల పక్షపాతిగా మరొకసారి ఈ ముఖ్యమంత్రిగారు నిరూపించుకున్నారని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలు చూస్తే ప్రకాశం జిల్లాలో పూర్తిస్థాయిలో ఎక్కడ సాగుబడి

జరగలేదు. కేవలం సాగర్ కెనాల్ క్రింద అది కూడా 10,15 సంవత్సరాల నుంచి ఎప్పుడు కూడా తట్టముట్టి తీయనిసాగర్ కాలువల నుంచి ఈ రోజు చేయాలనే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం కేవలం కొన్ని పత్రికలను అడ్డం పెట్టుకొని వాటిద్వారా పబమ్మం గడుపుకొనే విధానంలో ఈ రోజు ఆ కాలువులకు మరమత్తులకు సహకరించని విధానం, చేస్తున్న ధోరణి మానుకోండి . రైతులు సరైన విధానంలో ఇవి అన్ని ఆలోచించి చేసుకొని మనం ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు పోవలసిన ఆవశ్యకత వుందని మనవిచేస్తున్నాను. ఈరోజు మార్కాపురం, కందుకూరు రెవెన్యూ డివిజనల్లో కేవలం పండ్ల తోటల మీద రైతులు బ్రతుకుతున్నారు. అలగే కొన్ని ప్రాంతాలలో నీరు కూడా దొరకని ప్రాంతాలలో, భూగర్బజలాలు పూర్తి స్థాయిలో అడుగంటిపోయిన పరిస్థితిలలో పొగాకును వేసుకొని రైతాంగం జీవనం కొనసాగిస్తున్నారు. ఒక ప్రక్క పొగాకు పంట మానివేయమని చెప్పి అనేక రకాలుగా ప్రభుత్వం దగ్గర నుంచి పంట మార్పిడికి పొమ్మని చెప్పి వస్తావుంటే పొగాకును మానుకొని వేరే పంట వేసుకొనే దానికి సరైన నీటిసౌకర్యం లేక ఈ రోజు ఇబ్బంది పడతావుంటే ఆయ్యా మీరు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇంకుటు గుంటల ఫలితం ఎటు పోయిందో అర్ధం కావడంలేదు. మరి నీరు ఇంకా క్రిందకు దిగజారిపోయిన పరిస్థితి వున్నది . చెక్డ్యామ్‌ల పేరిట మీరు పోసిన మట్టి 4 సంవత్సరాలలో మీరు చెబుతున్న కరువులో గాలిలోకి కొట్టుకుపోయిందో మాకు తెలియదు కాని ఎక్కడ దానికి సంబంధించిన ఆనవాళ్లు మీ జేబుల్లో ఉన్నాయి ఏమో కాని అక్కడ ఎక్కడ ఫీల్డు మీద లేవని చెప్పి నిర్ధ్వంద్వంగా మేము చెప్పగల్గుతున్నాము. ఇవి అన్నిటిని కూడా ఆలోచించుకొని ఈ రోజు ఉన్న కరువు పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఉదారంతో ముందుకు వచ్చిన విధానంలో కొన్ని మార్పులు తీసుకొని వచ్చి ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతమైన ప్రకాశం జిల్లాలో మరింతగా అభివృద్ధి చేసేదానికి ప్రాజెక్టులాంటివి సౌకర్యం లేదు. కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఆ సౌక ర్యం వుంది. మాకు సౌకర్యం లేని మా ప్రాంతంలో రాళ్లపాడు ప్రాజెక్టు లాంటి ఇంకొద్దిగా ఆదునీకరించి స్టోరేజి కెపాసిటి పెంచి ఇప్పుడు ఉన్న ఒక టిఎంసి కెపాసిటి నుంచి 1.5 టిఎంసి సామర్ధ్యానికి పెంచితే ఎలాంటి ముంపు ప్రాంతంలో లేకుండా మా ప్రాంతం కూడా సుమారుగా 40 వేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలు కల్పించే దానికి వీలుపడుతుంది అని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. రైతాంగానికి మనం ఏదో కంటితుడుపు చర్యలు కాకుండా వాళ్లకు పనికి వచ్చే విధంగా చేయాలి. మాకు ఇంకా వర్షాలు రావు, మాకు వర్షాలు అంటే బహుశ అక్టోబరు, నవంబరు నెలల్లో తుఫాన్లు వ స్తే మాకు వర్షాల క్రింద లెక్క. ఈ తుపాన్లు వచ్చిన సందర్భంలో మేము ఎక్కువ నష్టపోతూనే వున్నాము. పోయిన సంవత్సరం వచ్చిన సునామీ నష్టాల నుంచి కోలుకోకముందే మళ్లీ అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకి రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి విడుదల నీటికి ఆ సామర్ధ్యానికి మాయొక్క మున్నేరు ప్రాంతంలో ఉండే చుట్టు ప్రక్కల వుండే గ్రామాలు అన్ని జలదిగ్బంధంలో ఇరుక్కుపోయాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు సంఘటన జరిగిన 48 గంటల్లో ఆ ప్రాంతానికి వచ్చి చూడడం ఆ ప్రాంత ప్రజానీకాన్ని ఓదార్చడం జరిగింది.కాని ఇంకా నష్టానికి సంబంధించిన సరైన వివరణలు, గణంకాలను అధికార యంత్రాంగం సంపూర్ణంగా అందించలేకపోవడంవలన కూడా కొంత నష్టపోయిన మాట వాస్తమని చెప్పి మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. రఘువీరారెడ్డిగారికి, విత్తన అభివృద్ధి క్షేత్రాన్ని బాగుచేయాలని వారు అక్క డికి వచ్చినప్పుడు మేము వారికి చెప్పడం జరిగింది. ఆయ్యా గత 10 సంవత్సరాలలో మొండి గోడలతో పేరుకుపోయిన ఘనత వహించిన అప్పటి పాలకులు దీంట్లో ఇంకా ఏమి మిగల్చలేదు. కనీసం ఈ భూమిని కొంత భాగమైనా పేద ,బడుగు, బ లహీన వర్గాల వారికి ముఖ్యంగా హరిజనులు, వీళ్లకి భూములు ఇస్తే కనీసం వాళ్లు బోర్లు లేకపోతే ఇతర విధానాల ద్వారా ఆ భూమిని సాగుబడిలోకి తెచ్చుకొని నిరుపయోగంగా ఉన్న భూమిని వాళ్లకి జీవన విధానాలను మెర్గు పర్చుకొనే దానికి ఉపయోగించుకుంటారని చెప్పి తెలియపర్చడం కూడా జరిగింది. మ.12.10

కనీసం విత్తనాభివృద్ధి క్షేత్రాన్ని మీరు సంపూర్ణంగాచేసి రెండు జిల్లాలకు ఉపయోగపడే విధంగా చేయంటం లేకపోతే దానిని బడుగు, బలహీనవర్గాలకు ఇవ్వటం అనే నిర్ణయమైనా తీసుకోండి. ఆ కరువు ప్రాంత ప్రజానీకానికి వర్షాలుపడితే ఒక పంటైనా పండించుకోవటానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు క్షేత్రస్థాయి సిబ్బంది అలసత్వంవలన, నిర్లక్ష్యంవలన, పనిచేసేవారిలో కొంతమందికి పనిచేసే దృక్పథం లేకపోవటంవలన అనేక కరువు ప్రాంతాలు ఇబ్బందులుపడుతున్నాయి. ఇవి గత కొన్ని సంవత్సరాలుగా కరువుబారినపడటం జరుగుతోంది. పూర్తిస్థాయిలో సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. పెద్దలు చెప్పినట్లుగా కరెంట్ కూడా ఇస్తున్నాము. నాణ్యమైన కరెంట్ ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నాము. నా నియోజకవర్గానికి సంబంధించి సుమారు 3 సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తిచేయటం, వివిధ దశల్లో పనులు జరుగుతూండటం చూస్తున్నాము. దీనియొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం రైతుకు ఇచ్చే 7 గంటల కరెంట్ లేక 6 గంటల కరెంట్‌లో ఎక్కడా క్వాలిటీలో రాజీపడకుండా మంచి విద్యుత్ విధానాన్ని ప్రవేశపెట్టటం, ఎక్కడా లో ఓల్టేజ్ సమస్య ఉండకూడదనే ఉద్దేశ్యంతో తీసుకుంటున్న చర్యలు గమనించాలి. ముఖ్యమంత్రిగారు ఇంకొకసారి రైతుల పక్షపాతిగా ఆలోచించి ఇంకొక గంట సమయం పెంచితే బాగుంటుందని కోరుతున్నాను. అప్పుడు తీర ప్రాంత ప్రజానీకానికి సంపూర్ణంగా న్యాయంచేసినవారు అవుతారు. మరొక్కసారి దానిని గమనించాలని కోరుతున్నాను. సునామీ వచ్చినప్పుడు మా ప్రాంతంలో జరిగిన ఘోరవిపత్తునుండి ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన డబ్బు సుమారు ఒక కోటి రూపాయలు. ఆ విపత్తువలన రెండు, మూడు నెలలపాటు అల్లాడిన ప్రజానీకానికి డిస్ట్రిబ్యూట్ చేయమని ఇస్తే జిల్లా యంత్రాగానికి అత్యున్నత స్థాయిలో ఉండే కలెక్టర్‌గారు "వారికి ఇచ్చేది ఏమిటి, వారికి ఇవ్వటానికి కుదరదు" అనే వాదనద్వారా ప్రభుత్వానికి పంపించిందంటే, మా జిల్లా కలెక్టర్ చేయవలసిన పనులను సక్రమంగా నిర్వర్తించకపోవటంనల సుమారు కోటి రూపాయలను మేము వినియోగించుకోలేకపోతున్నాము. ఇటీవల ముఖ్యమంత్రిగారి మరియు మంత్రిగారి దృష్టికి ఈ విషయం తీసుకురావటం జరిగింది. వారు సహృదయంతో ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారు. తప్పకుండా ఆ దిశలో మాకు న్యాయం చేయమని కోరుతున్నాను. ప్రకాశం జిల్లా రైతాంగానికి సంబంధించిన సర్‌ఛార్జీలను మాఫీచేయాలని, 100% సబ్సిడీమీద విత్తనాలను సప్లైచేయాలని, కరెంట్ సప్లై ఇంకొక గంటపాటు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్నటువంటి పరిస్థితులమీద జరిగిన చర్చలో గౌరవసభ్యులు శ్రీ కేశవ్‌గారు, శ్రీ మోహన్‌రెడ్డిగారు, శ్రీ గఫూర్‌గారు, శ్రీ చిన్నారెడ్డిగారు, శ్రీ నరేంద్రకుమార్‌గారు, శ్రీ కిషన్‌రెడ్డిగారు, శ్రీ జనార్ధనరెడ్డిగారు, శ్రీ నోముల నర్సింహయ్యగారు, శ్రీ మహీధర్‌రెడ్డిగారు అనేకమైన సూచనలను ప్రభుత్వానికి చేశారు. వారు ఈ చర్చ సందర్భంగా అనేక విషయాలు ప్రభుత్వానికి చెప్పినందుకు వారికి నా ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనం అనేకసార్లు కరువును ఎదుర్కున్నాము. న్యాయంగా కరువు అనేది వర్షపాతంమీద ఆధారపడి ఉంటుంది. ఈ రాష్ట్ర వర్షపాతంలో ప్రధానంగా సౌత్‌వెస్ట్ మాన్‌సూన్ కంట్రిబ్యూషన్ 60% అయితే, నార్త్‌ఈస్ట్ మాన్‌సూన్ కంట్రిబ్యూషన్ 30%, మిగిలిన 10% వర్షపాతం అకాలంగా వచ్చే వర్షాలవల్ల నమోదవుతుంది.

ఈనాడు ఇంకా మనం నైరుతి ఋతుపవనాల కాలంలోనే ఉన్నాము. వచ్చే నెల చివరివరకు, అనగా సెప్టెంబర్ చివరివరకు కూడా ఈ నైరుతి ఋతుపవనాలను లెక్కించటం జరుగుతుంది. అంతవరకు అవకాశం

ఉన్నది. ఇప్పటికే నమోదైన వర్షపాతం మనకు కొంత ఆందోళన కలిగించిన మాట వాస్తవమే. సభ్యులు కూడా ఆ విషయాన్ని వ్యక్తంచేశారు. నార్త్ఈస్ట్ మాన్‌సూన్‌వలన నాలుగు జిల్లాల్లో మనకు వర్షపాతం వస్తుంది. ప్రకాశంలో కొంత పార్ట్, నెల్లూరు, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో వర్షాలుపడతాయి. ఎప్పుడైనా మేజర్ కంట్రిబ్యూషన్, అనగా 60% కంట్రిబ్యూషన్ ఉన్నటువంటి ఈ నైరుతి ఋతుపవనాలు దెబ్బతింటే రాష్ట్రంలోని మెజారిటి పార్ట్ కరువుబారినపడినట్లు అవుతుంది. నేడు చూస్తే 3 జిల్లాల్లో 20% ఎక్కువగా వర్షపాతం నమోదైనది. నార్త్ కోస్టల్ జిల్లాలు, అనగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఇందులో ఉన్నాయి. సాధారణ వర్షపాతం నిజామాబాద్, తూర్పుగోదావరి, హైదరాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో నమోదైనది. ఇవి 7 జిల్లాలు ఉన్నాయి. తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాలు 13. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, మహబూబ్‌నగర్, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, మెదక్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలు ఇందులో ఉన్నాయి. మనం ఈ రాష్ట్రంలో సాధారణంగా అనుసరిస్తున్న పద్ధతి ఏమంటే వచ్చే నెల, అనగా సెప్టెంబర్ చివరివరకు చూసి ఏయే మండలాలు కరువుబారినపడ్డాయో అప్పుడు మనం నిర్ణయించే విధానం సాంప్రదాయకంగా వస్తోన్నది. అందుకు 4 పారామీటర్స్ ఉన్నాయి. రాష్ట్రంలో, దేశంలో సాంప్రదాయకంగా అనుసరిస్తున్న పద్ధతి అది. కరువుబారినపడిన వాటిగా డిక్లేర్ చేయాలంటే ఈ పారామీటర్స్ ఫుల్‌ఫిల్ చేయాలని సభ్యులందరికీ తెలుసు. అయితే కరువుబారినపడతాయనే సూచనలు ఉన్నాయనే సమాచారం ప్రభుత్వానికి ఉన్నది. కరువుబారినపడ్డాయని మాకు ఉన్న నిబంధనల ప్రకారమయితే ఈనాటికే స్పష్టంగా చెప్పలేము. కాని ఆ సూచనలు మనకు కన్పిస్తున్నాయి. వర్షపాతం చూసినప్పుడు, సభ్యులు వ్యక్తంచేసిన ఆందోళన గమనించినప్పుడు ఆ విషయం మనకు స్పష్టంగా అవగతమవుతున్నది. ప్రభుత్వం ఆ దిశగా స్పష్టంగా చర్యలు తీసుకుంటుంది. ఈ సభలో చాలామంది క్రొత్త సభ్యులు ఉన్నారు. కనుక వారి అవగాహనకొరకు చెబుతాను. కరువు ప్రకటించటానికి వర్షపాతం ఒక ప్రధానమైన పారామీటర్. అదేవిధంగా ఆ జిల్లాలో, ఆ ప్రాంతంలో సాగైన విస్తీర్ణము ఎవైలబుల్‌గా ఉన్నటువంటి సాగు విస్తీర్ణంలో 50% కంటే తక్కువగా నాట్లువేసే సమయానికే ఉన్నట్లయితే దానిని కూడా మరొక ప్రధానమైన పారామీటర్‌గా తీసుకుంటారు. వర్షపాతం 21 రోజులకు కనీసం 2.5 మిల్లీమీటర్లకంటే తక్కువగా ఉంటే, డ్రై స్పెల్స్ ఉంటే ఇటువంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అన్నింటికంటే పంట దిగుబడిని ప్రధానమైన పారామీటర్‌గా తీసుకుంటాము. ఇది 50% కంటే తక్కువగా ఉంటే దానిని కూడా పరిగణనలోకి తీసుకుంటాము. ఈ నాలుగు పారామీటర్స్‌లో ఏ రెండైనా ఒక ప్రాంతానికి వర్తిస్తే ఆ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే పద్ధతి మన రాష్ట్రంలో ఉన్నది. సెప్టెంబర్ నెల పూర్తి అయిన తరువాత మాత్రమే లెక్కవేసి ఆ ప్రాంతాన్ని కరువుబారినపడినటువంటి ప్రాంతంగా డిక్లేర్ చేయటానికి అవకాశం ఉంది. ఇప్పుడు కరువుబారినపడిన ప్రాంతంగా డిక్లేర్‌చేయటానికి అవకాశం లేకపోయినప్పటికీ మీరు సూచించినట్లుగా కరువు సూచనలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వపరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అంగీకరిస్తున్నాము. ఆ దిశలో ఇప్పటికే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

మ.12.20

ఇప్పటివరకు వున్న పరిస్థితి చూస్తే 23 జిల్లాల్లోని 120 మండలాల్లో అతి తక్కువ వర్షపాతం అంటే 60 శాతానికంటే తక్కువ వున్నట్లు గుర్తించడం జరిగింది. అలాగే 59 శాతం నుంచి 20 శాతం వరకు తక్కువ వర్షపాతం వున్న మండలాలు 499 వున్నాయని గుర్తించడమైంది. సాధారణ వర్షపాతం కంటే తక్కువ అంటే మైనస్ 19 నుంచి ప్లస్ 19 వరకు వున్న మండలాలు 357 వరకు వున్నాయని నేటివరకు గుర్తించడం జరిగింది. అలాగే 147 మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే 20 శాతం అధికంగా నమోదయ్యింది.

అందువల్ల రేపు రాబోయే రోజుల్లో కరువు ప్రభావం చూపబోయే పరిస్థితి కూడా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో కొంత కన్‌ఫ్యూజన్ వుందని మిత్రులు కేశవ్‌గారు అన్నారు. గౌరవ సభ్యులు గఫూర్ గారు ప్రభుత్వం ఇచ్చిన ఫిగర్స్ హెక్టేర్సా లేకపోతే ఏకర్సా అన్నది తెలియడం లేదన్నారు. ఆ ఫిగర్స్ హెక్టేర్స్ అని ఇవ్వడం జరిగింది. సాధారణంగా ఇలాంటివి హెక్టేర్లలోనే మెన్షన్ చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. అందువల్ల అవి హెక్టేర్లుగానే అందులో క్లియర్‌గా మెన్షన్ చేయడం జరిగింది ఇక రెండవది పర్సెంటేజిలకు సంబంధించి కూడా కొంత కన్‌ఫ్యూజన్ వుందని, తప్పుగా వున్నాయన్నారు. ఇందులో కొంత కన్‌ఫ్యూజన్ వున్న మాట కరెక్టే కాని డిపార్ట్‌మెంట్ ఇచ్చినఈ ఫిగర్స్ మాత్రం తప్పు కాదని మనవి చేస్తున్నాను. ఇందులో కరెస్పాండింగ్ పీరియడ్ అంటే ఆగస్టు 16వ తేదీ నాటికి కాలిక్యులేట్ చేసి డిపార్ట్‌మెంట్ ఆ ఫిగర్స్ ఇచ్చింది. అంటే సౌత్ వెస్ట్ మాన్‌సూన్స్ క్రింద ఇంకా సాగు అవడానికి వచ్చే నెల చివరి వరకు అవకాశమున్నది కాబట్టి ఆ నాటి వరకు లెక్కకట్టారు. అందుచేత కొద్దిగా కన్‌ఫ్యూజన్ వుండొచ్చు. కనుక ఆ వివరాలు మాత్రం తప్పు కాదని మనవి చేస్తున్నాను. అదే విధంగా వచ్చే నెల చివరి నాటికి నాట్లు పెట్టడానికి అవకాశమున్న ప్రాంతాలను కూడా నేటి వరకు పరిగణనలోకి తీసుకొని కరెస్పాండింగ్ పీరియడ్‌కి కాలిక్యులేట్ చేయడం వలన 87 శాతం..... 116 శాతం ... ఫిగర్స్ ఇట్లా వచ్చాయని మనవి చేస్తున్నాను. అందుచేత అంతకంటే ఇందులో కన్‌ఫ్యూజన్ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః నార్మల్‌గా పర్సెంటేజీలు ఇచ్చివుంటే అర్థం చేసుకుంటాము. కాని మీరు ఈ విధంగా ఇవ్వడం వల్ల అర్థం కాకుండా కన్‌ఫ్యూజింగ్ వుంది.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః నేను ఇప్పుడిచ్చిన వివరణ వల్ల క్లారిటీ వచ్చిందనుకుంటున్నాను. నేటివరకు అంటే ఆగస్టు 16వ తేదీ జరిగిన ఎక్స్‌టెన్షన్స్‌ను తీసుకొని పర్సెంటేజీని కాలిక్యులేట్ చేయడం జరిగింది. అందుచేత ఇది కరెస్పాండింగ్ పీరియడ్‌కి కట్టిన కాలిక్యులేషన్ కనుక ఆ విధంగా దానిని పరిగణనలోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని) ః అధ్యక్షా, మంత్రి గారు ఈ రిపోర్టు హౌస్‌లో పెట్టే నాటి వరకు ఫిగర్స్ వున్నాయని అంటున్నారు. పర్సెంటేజీలు మాత్రం ఊహించిన పర్సెంటేజీలు ఇచ్చారు. దానికీ, దీనికీ క్త్వైట్ డిఫరెన్స్ ఉంది. అది మెంబర్స్ అర్థంచేసుకోవటానికి వీల్లేకుండా ఉంది. వారి మనసులో ఉన్నది ఒకటి, ఇక్కడ ఫిగర్స్‌లో ఉన్నది ఒకటి. అసలు ఎంత పర్సంటేజ్ డిఫరెన్స్ ఉంది? మరలా రేపు రాబోయే రోజుల్లో ఇట్లా వస్తుంది కాబట్టి దానికి పర్సంటేజ్ ఇట్లా ఇచ్చామంటే అది కరెక్ట్ కాదు. ఈవిధంగా జస్టిఫై చేసుకోవటం కరెక్ట్ కాదు. అదేవిధంగా రాబోయే రోజుల్లో డ్రౌట్ ఇండికేషన్స్ ఉన్నాయని అంటున్నారు. డ్రౌట్ ఇండికేషన్స్ ఉన్నాయని ఒకవైపు చెబుతూ మరొకవైపు పర్సంటేజ్‌లు ఈ విధంగా వున్నాయని చెబితే దీనికి, దానికి పొంతనలేకుండాపోయింది. దానిని క్లారిఫై చేస్తే బాగుంటుంది. అందుచేత దానిని కరెక్ట్ చేసి మళ్లీ హౌస్‌లో పెడితే బాగుంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేను మొదటే చెప్పాను. డ్రౌట్ డిక్లేర్‌చేయటానికి సెప్టెంబర్ ఎండింగ్‌వరకు సమయం ఉండటంవలననేడు మీకు ఇచ్చిన ఫిగర్స్ కరస్పాండింగ్ పీరియడ్‌వరకే కాలిక్యులేట్‌చేసి ఇవ్వటం జరిగింది. దీనిని మీరు అర్థంచేసుకోవాలని మనవిచేస్తున్నాను. మీకు ఖచ్చితమైన ఫిగర్స్ కావాలంటే సెప్టెంబర్ చివరిలోగాని రావు. అంతవరకు అంటే ఆగస్టు, సెప్టెంబర్ మంత్స్ కంప్లీట్

అయ్యేంతవరకు వెయిట్‌చేయాలి తప్ప ఇప్పుడే ఆ ఫిగర్స్ కావాలంటే కష్టము. అందువలన ఈరోజువరకు జరిగిన శాతాలకు మాత్రమే వాటికి సంబంధించిన కరెస్పాండింగ్ ఫిగర్స్ కాలిక్యులేట్‌చేసి ఇవ్వటం జరిగింది. రాష్ట్రంలో పంటలు వేసినవిస్తీర్ణానికి వస్తే 77.97 లక్షల హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా ఉంది. అయితే ఈరోజువరకు 53.35 లక్షల హెక్టార్లలో సాగు జరిగింది. ఇందులో వరి సాగు యొక్క సాధారణ విస్తీర్ణం 22.77 లక్షల హెక్టార్లు కాగా ఇవాళ్టి వరకు 13.77 లక్షల హెక్టార్ల వరకు సాగయ్యింది. ఇక ఆహారధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం41.32 లక్షల హెక్టార్లు ఉండాలి. అయితే ఈరోజువరకు 25.57 లక్షల హెక్టార్లు కనపడుతోంది. అలాగే డ్రై క్రాప్స్ 52.75 లక్షల హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం అయితే ఇది 31.93 లక్షల హెక్టార్లు నేటివరకు సోన్ ఏరియాలో చూపించటం జరిగింది. ఇవిపంటల విస్తీర్ణానికి సంబంధించి ప్రభుత్వంవద్ద ఉన్న లెక్కలు. అయితే డ్రౌట్ ఇండికేషన్స్ ఉన్నాయని చాలామంది సభ్యులు మాట్లాడుతున్నప్పుడు చెప్పారు. ప్రతి సంవత్సరం నేను కూడా చూస్తున్నాను. గడచిన 10 సంవత్సరాలలో ఉన్న ప్రభుత్వాలలోను, నేటి ప్రభుత్వంలో కూడా చూశాను. కరువు అంటే కేవలం, కరువు వచ్చినప్పుడు వారికి ఏదో కొద్దిగా ఉపాధి కల్పించటమో, నాలుగు పైసలు ఇప్పించటమో లేకపోతే కొన్ని రాయితీలు ఇప్పించే కార్యక్రమాలు చేయటంవల్లనో ఆ ప్రాంత ప్రజల పరిస్థితి మెరుగుపడదు. కనుక ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు ఈ 50 సంవత్సరాలలో చేసింది ఏమి కనపడుతుందంటే కరువు పరిస్థితిలో చేపట్టిన చర్యల వల్లఆ ప్రాంతం తాలూకా ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించి వారిలో ధైర్యాన్ని పెంచితే తప్ప వారి పరిస్థితులు మెరుగుపరచలేమని మనకు కనపడుతుంది. వారికి విశ్వాసాన్ని కల్పించి, వారి తాలూకు పరిస్థితులు మెరుగుపరచాలంటే ప్రాజెక్ట్‌లు కావాలి. ఇక్కడ చాలా మంది సభ్యులున్నారు. ప్రాజెక్ట్‌లను మేము వ్యతిరేకించటం లేదని చాలా స్పష్టంగా కమ్యూనిస్ట్‌పార్టీవారు అన్నారు. అయితే ఆ ప్రాజెక్ట్‌లకు సంబంధించి కొంత క్లారిటీ కావాలని, మొదలు పెట్టండి కాని పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా జరగాలన్నదే తమ ఉద్దేశ్యమని స్పష్టంగా చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. తెలుగుదేశం పార్టీవారు చిన్నచిన్న విషయాలు మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడైనా ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి సంబంధించి ఒక లాంగ్ టర్మ్ స్ట్రాటజీ ఉండాలి. అలా లాంగ్‌టర్మ్ స్ట్రాటజీ ఈవేళ ఈ ప్రభుత్వానికి ఉన్నది. గతంలో ప్రభుత్వానికి అలాంటి లాంగ్‌టర్మ్ స్ట్రాటజీ లేకపోవటంవలన రాష్ట్రంలో దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయని రైతుల బాధలు చూసిన మాకు హృదయం కరిగిపోయిందని కొందరు సభ్యులు చెప్పారు. అనంతపురం జిల్లా సభ్యులు మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ "నీరెందుకు లేదు, కబేళాలకు వెళ్లిపోతున్న పశువుల కళ్లల్లో చూడండి నీరు" అన్నారు. అలాగే "కలకత్తాకు వెళ్లిన కూలీల కళ్లలో చూడండి నీరు" అని చెప్పినప్పుడు ఎవరి హృదయాలైనా ద్రవించక మానవు. అందుచేత ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టుల నిర్మాణం పట్ల ఆసక్తి ఉందని చెప్పినప్పుడు మీరు హాస్యంగా తీసుకున్నారు. ముఖ్యంగా ఈ సభా నాయకునికి, ఈ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాజశేఖరరెడ్డిగారు లాంగ్‌టర్మ్ స్ట్రాటజీ పెట్టుకుని కరువు పరిస్థితుల్లో నలిగిపోతున్న బీదలు, పేదలు, నిరాశ్రయులైనవారికి ఆశలు కల్పించే ప్రయత్నాలు ఈ ప్రాజెక్ట్‌లను నిర్మించటంద్వారా చేయటం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. గతంలో అధికారంలో వున్న వారు దీనిగురించి పట్టించుకోలేదు. కనీసం మేము చేస్తున్నప్పుడు కూడా దానిని వారు అపహాస్యం చేశారు, అసాధ్యమని అన్నారు. కాని ప్రస్తుతం దీనికి మించిన పరిష్కారం వేరొకటి లేదు. రాష్ట్రంలో కరువు పరిస్థితులవల్ల ప్రకృతి విలయతాండవం చేసినప్పుడు చిన్నచిన్న సహాయాలు చేసి వారి పరిస్థితులు గొప్పగా మెరుగుపడ్డాయని అనుకోవటం కరెక్ట్ కాదు. ఆ ప్రాంత ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారానికి అది దోహదపడదని ఇప్పటికైనా మీరు అంగీకరించాలని మనవిచేస్తున్నాను. కాబట్టి ప్రాజెక్ట్‌ల నిర్మాణాన్ని వ్యతిరేకించవద్దని కోరుతున్నాను. పేదప్రజల కళ్లల్లో దైన్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మీరు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నాను.

నీరు మనకు ఉపాథిని చూపించేది. నీరు ఒక సంస్కారం. అన్ని రకాలైన శక్తిని ఇచ్చేది నీరు. నీరు మనకు ఒక కల్చర్‌ను నేర్పుతుంది. ఇది చరిత్ర చెబుతున్నది. అందువలన ఈ ప్రాజెక్ట్‌లను టేకప్ చేయటం అనేది మాయొక్క లాంగ్‌టర్మ్ స్ట్రాటజీ అని మనవిచేస్తున్నాను. జనార్దనరెడ్డిగారు చెప్పినట్లు ఆ విషయాలన్నింటికీ మనకు పరిష్కారాలు ఉన్నాయి. నీరుతీసుకువెళ్లడం ఒకటే ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలకు పరిష్కారం. అందువల్ల నీరు తీసుకెళ్లకుండా ఏ పని చేయటం సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. ఈనాడు కరువు పరిస్థితుల్లో కూడా వర్షాలు రాకపోయినా గుంటూరులో రైతులకు ఆందోళన లేదు. ఎందుచేత? కేవలం నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌ద్వారా రైతులు వారి పొలాలు తడిపి పండించుకునే అవకాశం ఉండటంవలన వారికి ఎలాంటి ఆందోళన లేదు. మరి అనంతపురం జిల్లా పరిస్థితి చూస్తే అక్కడ నీరు లేదన్న ఆందోళన ఉంది. అక్కడ ప్రాజెక్ట్‌లు లేనందున ఆ ప్రాంత రైతులు ఇబ్బందులుపడుతున్నారు. కాబట్టి ప్రాజెక్ట్‌ల నిర్మాణం సాధ్యమౌతుందా, లేదా అనేది మనం తరువాత చర్చించవచ్చు. ప్రాజెక్ట్‌లు నిర్మించటానికి అవకాశం ఉంటే ఎట్లాంటి ప్రాజెక్ట్‌లు కట్టటం అనేది తరువాత నిర్ణయించవచ్చును. కాని ఏవో చిన్న చిన్న సాంకేతిక కారణాల క్రింద ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి ఏర్పడిన అడ్డంకులను అధికారులు చూస్తారు. మనం ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి సహకరించటంలో ఎలాంటి విభేదాలు అవసరం లేదు. కనుక ప్రాజెక్ట్‌లు అవసరం లేదని అనుకునే పార్టీలు ఉంటే ఆ ఆలోచన విరమించుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మ.12.30

అలాంటి ప్రాజెక్టులు అవసరం లేదనే స్టాండుతో ఏవైనా పార్టీలుంటే వారికి ఈ శాసనసభలో ఆవిషయాల మీద మాట్లాడే అర్హత లేదని, వారిని ప్రజలు ఛీ కొడతారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గడచిన పది సంవత్సరాలుగా నీరు లేని ప్రాంతాలకు ఇప్పుడిప్పుడే ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకున్న సుమారు ఏడు లక్షల ఎకరాలకు నీరందించే ప్రయత్నాలు మంత్రులు గాని, గౌరవ ముఖ్యమంత్రి గారు గాని చేస్తున్నారు. ఆ ప్రాంత రైతులో ఎంతో ఆనందం కనిపిస్తోంది. ఎన్నో రకాలుగా సబ్సిడీ, తాత్కాలిక సహాయం అందించినపుడు అంత ఆనందం చూడలేదు. తరతరాలుగా ఎదురు చూస్తూ, నీరు వస్తే పంటలు పండించుకుని తమ స్థితిగతులను మెరుగుపరచుకోవచ్చని సంతోషపడుతున్నారు, అందుకే వారికి సాగునీరు అందించడమన్నది చాలా ఆనందంగా వుంది. రెండున్నర సంవత్సరాలుగా చేపడుతున్న ప్రాజెక్టుల ద్వారా ఈ సంవత్సరం లక్షలాది ఎకరాలకు నీరందిస్తున్నాం . ఇది ఆ ప్రాంతాలలోని రైతుల్లో, కూలీలకు శాశ్వతంగా ఒక రకమైన విశ్వాసాన్ని పెంచగలిగింది .

ఈరోజు 13 జిల్లాలలో జాతీయ ఉపాధి హామీ పథకం అమలు జరుగుతోంది. దానికి సంబంధించి గౌరవ సభ్యులు కొన్ని అభిప్రాయాలు చెప్పారు. వెంటనే ప్రారంభించాలని కొంతమంది సభ్యులు చెప్పారు. ఈ ప్రోగ్రాము ప్రారంభించడం, ఆపించడమన్నది ఉండదని మనవి చేస్తున్నాను. 365 రోజుల్లో కూడా ప్రకటించినటువంటి పదమూడు జిల్లాల్లో ఎవరైతే ఉపాధిలేని వారున్నారో వారికి నోటీసు ఇచ్చిన 15 రోజుల్లో చట్టం ప్రకారం ఉపాధి పొందే హక్కు కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఉపాధి లేక ఇంకొక ప్రాంతానికి వెళ్లే సమస్యే లేదు. ఇలాంటి సంఘటనలుంటే వాటిని లోతుగా పరిశీలించవలసిన అవసరం వుంది. ఇతరత్రా ప్రయోజనకరమైన కూలీ కోసం వెళుతున్నారా, లేక మెరుగైన ఉపాధి కోసం వెళుతున్నారనేది చూడాలి తప్ప ఉపాధి లేదనే మాట ఎక్కడైనా వుందని చెబితే దాన్ని పరిశీలిస్తాం . సంబంధిత అధికారులను శిక్షించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న ఈ పథకం అమలులో

ఆంధ్రప్రదేశ్ ముందుంది. అందరికీ ఆదర్శంగా ఈ పథకాన్ని మన రాష్ట్రం అమలు చేస్తోంది. ఈ పథకానికి సంబంధించి నిధులున్నాయా అని అడిగారు. ఇప్పుడు దీనికి లభ్యంగా వున్న నిధుల గురించి చెప్పదలుచుకున్నాను. ప్రకటించిన పదమూడు జిల్లాలకు సంబంధించి నిధులు సమృద్ధిగా వున్నాయి. జాబ్ కార్డున్న వారికి వారు అడిగిన కూలీ కల్పించే కార్యక్రమం ప్రభుత్వం దగ్గర వుందని మనవి చేస్తున్నాను. గఫూర్‌గారు మాట్లాడుతూ అనుమతి తీసుకుని ఈ పథకాన్ని మళ్లీ ప్రారంభించమని అడిగారు. మళ్లీ ప్రారంభించే సమస్యే లేదు, ఈపథకం ఆన్ లోనే వుంది, దీనికి ఎవరి అనుమతీ అవసరం లేదు. మీ ప్రాంతంలో అటువంటి సంఘటనలేమైనా వుంటే సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లండి. అధికారులు స్పందించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుని ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తామని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో అమలవుతున్న ఈ పథకానికి సంబంధించి ప్రతి జిల్లాకు ఒక రిలీఫ్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు వచ్చే నెలలో ప్రతి జిల్లాకు ఒక రిలీఫ్ ఆఫీసర్ రాబోతున్నారు. వాళ్లు ప్రతిరోజూ 12 అంశాలను మానీటర్ చేసే అవకాశం వుంది. ఈ కరవు బారిన పడిన కుటుంబాలకు అందించే సహాయ కార్యక్రమం మరింత సిస్టమేటిక్‌గా చేయడానికి ఈ అధికారి ద్వారా సాధ్యమవుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇకబోతే త్రాగునీటి సమస్య . త్రాగునీటికి సంబంధించి ఇప్పటికి రాష్ట్రంలో 300393 బోర్‌వెల్స్ ఉన్నాయి. మేము ఇప్పటికి తెప్పించుకున్న స్టాటిస్టిక్స్ ప్రకారం 5600 బోర్‌వెల్స్ డిఫంక్ట్ అయ్యాయి. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లై స్కీముకు సంబంధించి పని చేయని తొమ్మిది స్కీములను గుర్తించాం . ట్యాంకర్స్ ద్వారా నీరు సరఫరా చేయబడుతున్న గ్రామాలు 73 వున్నాయి. వీటికి అవసరమైన రూ. 52 కోట్లు విడుదల చేయడం జరిగింది. వర్షపాతం తక్కువ నమోదై తాగునీటికి ఇబ్బంది పడుతున్న జిల్లాలు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగింది. ఎలాంటి అవసరమొచ్చినా మీట్ కావడానికి మీరు వెనుకంజ వేయవద్దని చెప్పడం జరిగింది. తాగునీరు అందించే విషయంలో ఎలాంటి జాప్యానికి వీలు లేదని అవసరమైన నిధులు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం . ఆ మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ క్రింద రూ. 80 కోట్లు , సిఆర్ఎఫ్ క్రింద మరొక రూ. 8.94 కోట్లు విడుదల చేయడం జరిగింది. అన్ని ప్రాంతాలలో తాగునీటి అవసరాలను తీర్చడానికి నిధుల సమస్య ఉండబోదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జాతీయ ఉపాధి హామీ పథకం గురించి చెప్పాం, దానికి నేనే గాకుండా కన్‌సర్న్డ్ మినిష్టర్‌గారు కూడా వున్నారు. ఎవరికైనా ఇంకా వివరాలు కావాలంటే, ఈ పథకం గురించి ఈ శాసనసభ ద్వారా ప్రజలకు మరింతగా తెలియజేయాలనుకుంటే దీన్ని షార్ట్ డిస్కషన్ క్రింద గాని, రూల్ 304 క్రింద గాని టేకప్ చేసి ఏవైనా అనుమానాలుంటే తొలగించుకునే ప్రయత్నం చేద్దాం .

మ.12.40

అన్నింటికంటె ముఖ్యంగా కొద్ది వారాలుగా ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్న విషయం ఒకటి వుంది. ఒక చిన్న డిస్పారిటీ కనబడుతోంది, కొంతమంది సభ్యులు మాట్లాడుతూ చెప్పారు మాతో, అధికారులతో ముఖ్యమంత్రి గారు చర్చించిన సందర్భాలు ఉన్నాయి. వరద ప్రాంతాలలో నష్టపోయిన వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం అలాగే సీడ్స్ సబ్సిడీ ఇస్తున్నాం. కొన్ని సందర్భాలలో ఇన్సూరెన్స్ కూడా వస్తుంది. కాని, వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఎవరైతే పంట పెట్టుకొని నష్టపోయిన రైతాంగం ఉంటారో వారికి ఎలాంటి ప్రయోజనం అందడంలేదని గమనించిన తరువాత ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నారు. అలాంటి కరవుబారిన పడిన రైతాంగానికి సంబంధించి ఒక

సంతోషకరమైన విషయాన్ని నేను చెప్పదలచుకున్నాను. నిజానికి కేంద్రప్రభుత్వం మన లాంటి రాష్ట్రాలకు విపత్తు కోసం ఇచ్చినటువంటి కెలామిటీ రిలీఫ్ ఫండ్ సరిపోకున్నా ముఖ్యమంత్రి గారు ఇలాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అనంతపురం, మహబూబ్‌నగర్, ప్రకాశం ఇతరత్రా జిల్లాలలో నిరంతరం కరవు బారిన పడే రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని, అవసరమైతే చిత్తూరు జిల్లాకు కూడా, రాష్ట్ర నిధుల నుండే మరింతగా మీట్ కావడానికి నిర్ణయం తీసుకున్నారు. దాని ప్రకారం కరువు ప్రాంతంలో ఉండే రైతాంగానికి సీడ్ సబ్సిడీతోబాటు పంట వేసుకొని నష్టపోయిన రైతాంగానికి ఇన్సూరెన్స్ వచ్చినా రాకపోయినా 5 ఎకరాలకు పరిమితం చేసి ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలనే నిర్ణయం ముఖ్యమంత్రి గారు తీసుకున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. దీని మూలంగా కరవు ప్రాంతాలలో ఉన్న రైతులకు ధైర్యం వచ్చింది. ఎంతో కాలంగా చిన్న తేడా ఉండేది. నేటిఈ నిర్ణయం ద్వారా పంట పోయిన ప్రతిసారి ప్రభుత్వం ద్వారా ఎంతోకొంత అందజేసే అవకాశం వస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, గతంలో అనంతపురం జిల్లాలో పెద్ద రైతులకు కూడా ఇచ్చారు. ఇదేదో కొత్తగా ఇస్తున్నట్లు చెబుతున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఎప్పుడూకూడా ఇన్‌పుట్ సబ్సిడీ అనేది రైతు నష్టాన్ని పూర్తిగా పూడ్చలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కేశవ్ గారు! దయచేసి వినండి. ఏదైనా రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితిలో సభలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేసినప్పుడు ఆనాటి ప్రభుత్వాలు ఆ ఒక్క పరిస్థితులకే స్పందించి ఇచ్చిన పరిస్థితులున్నాయి. నేడు ప్రకటించింది ఒక ప్రాంతానికో, ఒక జిల్లాకో సంబంధించి కాదు. రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయడానికి తీసుకున్న నిర్ణయం అని మనవిచేస్తున్నాను. దీని ద్వారా రాష్ట్రంలో కరవు బారిన పడబోతున్న రైతాంగానికి కొంత ఊరట, విశ్వాసం కలుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉద్యానవనాలు, తోటల పెంపకం గురించి చిన్నారెడ్డి గారు చెప్పారు. ఈ రాష్ట్రంలో ఉన్న బీడు ప్రాంతాలలో కరవు ప్రాంతాలలో కొంత సబ్సిడీ ఇచ్చి కొన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. దీంట్లో రెండు రకాలైన కార్యక్రమాలు ఉన్నాయి. ఒకటి, రాష్ట్ర ఉద్యానవన మిషన్. రెండు, కేంద్ర ఉద్యానవన మిషన్. ఈ రెండూ కలసి ఈ సంవత్సరం 13,549 హెక్టార్లలో పండ్ల తోటల పెంపకానికి, దానికి 21.56 కోట్ల రూపాయల సబ్సిడీ ఇవ్వడానికి మన దగ్గర నిధులు సిద్ధంగా ఉన్నాయి. సాంప్రదాయ పంటల నుండి లాభదాయకమైన ఉద్యానవనాల పెంపకం వైపు డైవర్ట్ చేసి, రైతులను ప్రోత్సహించడానికి శాసనసభ్యులు కృషి చేస్తే తగిన నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలతో ఈ పథకం 18 జిల్లాలలో అమలులో ఉంది. కరవు ప్రాంతాలలోని రైతులను ఇటువైపు మళ్లించే ప్రయత్నం చేసి దీన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకునే విధంగా చెయ్యాలని కోరుతున్నాను.

బిందు సేద్యం మన రాష్ట్రంలో అమలుజరుగుతోంది. చాలా ప్రాంతాలలో ఇది విజయవంతంగా కొనసాగుతుంది. దీని మూలంగా రైతులలో విశ్వాసం పెరిగింది. ఆరేడు సంవత్సరాలుగా 1.2 లక్షలు హెక్టార్లలో 403.17 కోట్ల సబ్సిడీ ద్వారా బిందుసేద్యాన్ని అభివృద్ధి చెయ్యడానికి, ఇందులో 75 శాతం సబ్సి ఇవ్వడానికి నిర్ణయం చేశారు. దీన్ని కూడా అన్ని ప్రాంతాలలో విస్తరించి రైతాంగానికి ప్రయోజనం కలిగేదిగా చేసి కరవు ప్రాంతాలలోని రైతులను సాంప్రదాయక పంటల నుండి ఇటువైపు మళ్లించడానికి ప్రయత్నం చెయ్యాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చిత్తూరు, ప్రకాశం, అనంతపూర్, కర్నూలు, కడప జిల్లాల్లో 5,10,980

హెక్టార్లలో  94687 క్వింటాళ్ల విత్తనాల సరఫరాకు రూ . 21.8 లక్షల సబ్సిడీతో చర్యలు తీసుకోవడం జరుగుతోంది.  ఈ జిల్లాల్లో విత్తనాలు సరఫరాకు సిద్ధంగా వున్నాయి.  ఎక్కడైతే పంట దెబ్బతింటుందో అక్కడ రైతులు దీన్ని ఉపయోగించుకోవలసిందిగా కోరుతున్నాం .   అగ్రికల్చర్ డిపార్టుమెంటు రైతాంగానికి ఏమీ చేయడం లేదని అంటున్నారు.  అన్ని ప్రాంతాలలోని వ్యవసాయ శాఖాధికారులు ఎన్యూమరేషన్ చేసే కార్యక్రమం జరుగుతోంది, కంటిన్‌జెన్సీ ప్లాన్‌ను రైతులు ఉపయోగించుకునే విధంగా, ఏ పంటలు వేయాలి, వారికి  కావలసిన అన్ని రకాల సూచనలు మండల స్థాయిలోని అగ్రికల్చర్ ఆఫీసర్స్  చేస్తున్నారు.  ఉన్నటువంటి సైంటిస్టులు,  జాయింట్ డైరెక్టర్, డెప్యూటీ డైరెక్టర్ , అసిస్టెంట్ డైరెక్టర్లతో  టీములను ఏర్పాటు చేసి, రెస్పాన్సిబిలిటీని పెట్టి విస్తృతంగా రాష్ట్రమంతా పర్యటన చేసి  నేటి పరిస్థితులకు అనుగుణంగా ప్రిపేర్ చేసే కార్యక్రమం వ్యవసాయాధికారులు చేస్తున్నారు.   అందుచేత రైతాంగాన్ని సిద్ధపరచడంలో  వ్యవసాయశాఖ నిర్లక్ష్యం ఉందననే మాట వాస్తవం కాదని మనవి చేస్తున్నాను.

రాయలసీమ జిల్లాల్లో, ప్రకాశం జిల్లాలో  పశుగ్రాసం కొంత తక్కువగా వున్న మాట వాస్తవమే.   దానిన అంచనా వేసి  2.73 లక్షల టన్నుల పశుగ్రాసానికి అవసరమైన  75 శాతం సబ్సిడీ ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాం .  దానికి అవసరమైన నిధులు విడుదల చేయడానికి నిర్ణయం తీసుకున్నాం .  వ్యవసాయానికి సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగింది.  పశుసంపదకు అవసరమైన  గ్రాసాన్ని ఉత్పత్తి చేయడానికి కావలసిన విత్తనాలున్నాయో, వాటికి సంబంధించి  ఇంతకు ముందే కొన్ని సంస్థలను రెడీ చేసి  ఆ విత్తనాల సంస్థల ద్వారా  సరఫరా చేసే విత్తనాలకు  75 శాతం సబ్సిడీ ఇచ్చి ఈ ప్రాంతాలలో పశుగ్రాసాన్ని  తయారుచేయాలనే కంటిన్‌జెన్సీ ప్లాన్ సిద్ధంగా వుందని, దాని ఏర్పాట్లు పశు సంవర్ధక శాఖ చూస్తోందని,  పశుగ్రాసానికి ఇబ్బంది పడే అవసరం లేకుండా  ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సిఆర్ఎఫ్ నార్మ్స్‌ను మీరు రివైజ్ చేయండి,  కొన్ని కొత్త పంటలు తీసుకరండి,  ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీని పెంచమని చెప్పారు.   ఒక కమిటి నివేదిక కూడా అందింది.  అందులో వచ్చిన సూచనల మేరకు ఎక్స్‌పర్ట్స్, సీనియర్ అధికారులు, కొంతమంది ప్రతినిధులతో  ఒక కమిటీని వేశాం .  కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సహాయం, కేంద్రం కేటాయించినటువంటి నిధులు, అదనంగా కొత్తగా వచ్చే సిఫారసులు, ఏమేరకు నిధులు అవసరమున్న విషయాలకు సంబంధించి  నివేదిక అందని తర్వాత  తగిన విధంగా మాన్యువల్ మార్చుకోవడానికి, నార్మ్స్ మార్చుకునే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది .

గౌరవ సభ్యులు మాట్లాడినపుడు అనేక విషయాల గురించి చెప్పారు .  బోర్ల గురించి చెప్పారు, బోర్లను వేయడంలో సమస్య లేదు.  అవసరమున్న అన్ని ప్రాంతాలలో బోర్లు వేయడానికి ప్రభుత్వం నిధులు ఇస్తుంది. తగిన విధంగా స్పందించమని జిల్లా కలెక్టర్లకు చెప్పాం .   తాగునీటి సమస్య ఏ ప్రాంతంలో వున్న పరిష్కారం చేయడానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను.  ఇజిఎస్ పథకం క్రింద  అనంతపురం జిల్లాలో రూ. 11కోట్లు,  ఆదిలాబాదులో రూ. 10కోట్లు, చిత్తూరు జిల్లాలో 17కోట్లు, కడప జిల్లాలో రూ. 13 కోట్లు, కరీంనగర్ జిల్లాలో రూ. 13 కోట్లు, ఖమ్మం జిల్లాలో రూ. 28కోట్ల నిధులు లభ్యంగా వున్నాయి.   అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలో  రూ. 16కోట్లు, మెదక్ జిల్లాలో రూ. 9కోట్లు, నల్గొండ జిల్లాలో రూ. 31కోట్లు, నిజామబాదు జిల్లాలో రూ. 5కోట్లు , రంగారెడ్డి జిల్లాలో రూ. 15కోట్లు, విజయనగరం జిల్లాలో రూ. 18కోట్లు,  వరంగల్ జిల్లాలో రూ. 26కోట్ల నిధులు లభ్యంగా వున్నాయని  ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  అనంతపురం జిల్లాలో శాంక్షన్

చేసిన పనులు 107706 ఉన్నాయి, వీటి విలువ రూ. 408 కోట్లు . కడప జిల్లాలో రూ. 32 కోట్ల విలువైన 7752 పనులను శాంక్షన్ చేశాం . అలాగే చిత్తూరు జిల్లాలో 22310 పనుల శాంక్షన్ చేశాం, వీటి విలువ రూ. 129కోట్లు . వర్క్స్ గ్రౌండ్ అయినవి, నిధుల లభ్యత వివరాలు చెప్పాను. నేను చెప్పిన 13 జిల్లాల్లో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా వారిని చైతన్యవంతులను చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. పని కోసం ఎవరినీ అడగవలసిన అవసరం లేదు. ఆ ప్రాంతంలో ఉండే అధికారి దగ్గరకి పోయి పని కావాలని కోరితే చాలు, చట్ట ప్రకారం పదిహేను రోజుల్లో పని పొందే హక్కు వుంది కాబట్టి దానికి అలవాటు పడేవిధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలి. మనం ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నామన్నది ముఖ్యం కాదు. అవసరమైన వాడికి అందజేశామా లేదా అన్నది ముఖ్యం . గత అనుభవాలను చూస్తే మనం క్వాంటిటీ చూపించామే తప్ప అవసరమైన వాడికి అందించలేకపోయాం . నేడు జరుగుతున్నదేమిటి, అవసరమైన వాడికి అందించగలుగుతున్నాం . ఆమేరకు చిత్తశుద్ధితో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని మనవి చేస్తున్నాను. రైతుల లోన్ల రీషెడ్యూల్ గురించి అడిగారు. రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రిగారు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టుల ప్రాంతంలో వుండే రైతులు, అప్పుల్లో మునిగిపోయిన రైతుల భూములు అక్వైర్ చేసినపుడు, ఆ భూములకు వచ్చినటువంటి నష్టపరిహారాన్ని బ్యాంకులు జమ చేసుకుంటే , ఆల్‌రెడీ భూమి పోయి వచ్చినటువంటి నష్టపరిహారం చేతికందకుండా వుంటే వారికి కొంత వెసులుబాటు కల్పించడానికి నాబార్డుతో మాట్లాడి, రాష్ట్ర ప్రభుత్వం కొంత ముందుకు వచ్చి వారి అప్పుల వడ్డీని పూర్తిగా మాఫీ చేయాలని, దాని గురించి కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకోబోతున్నారు. ఎక్కడ వీలైతే అక్కడ రైతులను రక్షించడానికి, వారికి విశ్వాసం కల్పించడానికి ఈ రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఎవ్వరూ వేలెత్తి చూపలేని విధంగా వున్నాయని మనవి చేస్తున్నాను. ఏడు గంటలు కరెంటు ఇస్తే, ఒక గంట ఎక్కువ ఇవ్వండనే మాట చెబుతున్నారు. ఆ పని మీరు చేయలేకపోయారే ! మీరు ఆ పని చేసి మాకు చెప్పింటే బాగుండేది. కనీసం మీరు ఆనాడు ఆ ప్రయత్నం చేయలేదు. చనిపోయిన రైతు కుటుంబానికి ఏమీ చూపించకుండా గాలికి వదలేశారే ! ఈ ప్రభుత్వం అటువంటి కుటుంబాలకు రూ. 1.50 లక్షల చొప్పున ఇచ్చి మళ్లీ బతుకు సాగించడానికి వారిలో విశ్వాసం కలిగించే ప్రంసత్నం చేస్తోంది. మేము రైతాంగం కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకుంటుంటే మీరు పైనుంచి విమర్శిస్తున్నారు. ప్రాజెక్టులు నిర్మించి రైతాంగాన్ని ఆదుకోమంటే అది అసాధ్యమని తప్పించుకున్నారు. నేడు ఈ ప్రభుత్వం ఆ నిర్మాణాలకు ప్రయత్నం చేసినపుడు , మీరు దెబ్బతింటారు, ఇది సాధ్యం కాదు, మీకు తెలియదు, అనుభవం లేదని అనేకసార్లు ఈ సభలో ప్రతిపక్ష నాయకులు వారించారు. నేడు ఒకవైపు ఈ ప్రాజెక్టులు అయిపోతుంటే మీరు తింటున్నారు, అది చేస్తున్నారు, ఇది చేస్తున్నారని అంటూ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇది కరెక్ట్ కాదు. ప్రభుత్వం ఈ సంవత్సరానికి కంటిన్‌జెన్సీ ప్లానుతో సిద్ధంగా వుంది. కరవు ప్రాంతాలలో శాశ్వతంగా కరవు నివారించడానికి, కూలీల వలసలను ఆపి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి లాంగ్ టెర్మ్ స్ట్రేటజీ వుంది. అందుచేత ఈ విషయంలో ప్రభుత్వం రాజీ పడేది లేదు. ఎట్టి పరిస్థితుల్లో కార్మికులను, రైతు కూలీలను, రైతాంగాన్ని, ఇతర చేతి వృత్తుల వారిని ఆదుకుంటామని మనవి చేస్తున్నాను. ఆయా ప్రాంతాలలో పెన్షన్స్ సరిగా అందుతున్నాయా లేదా మానీటర్ చేయమన్నారు . జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగింది. ఇప్పటికే ఫోర్స్‌లో వున్న పథకాల ద్వారా అందిస్తున్న పెన్షన్స్ ఎప్పుడైనా అందకపోతే తగిన విధంగా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం, ఠంచనుగా అందించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మీరు అడిగిన విషయాలన్నీ నేను ఇప్పుడు చెప్పిన వాటిల్లో వుంటే వుండవచ్చు . ఇంకా ఏవైనా

వుంటె క్లారిఫికేషన్స్‌లో అడిగితే వాటిని మరింత క్లారిఫై చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.50

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, రెవిన్యూ మినిస్టరుగారు చాలా విపులంగా చెప్పారు. నేను కొన్ని విషయాలు కవర్ చేస్తాను. ఈ మధ్యకాలంలో కరువు బాగా ఎక్కువగా వస్తుందని అందరికీ తెలుసు. గడచిన 20 సంవత్సరాలలో 15, 16 సంవత్సరాలు ఎంతో కొంత కరువు వచ్చింది. కరువు వచ్చినప్పుడు శాశ్వతమైన కరువు నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. ఆవిషయం మంత్రిగారు కూడా చెప్పారు. ప్రధానంగా మొన్న వరదలు వచ్చిన జిల్లాల్లో , మొదటి వారంలో వరదలు వచ్చాయి. మరల నెలాఖరు వరకు వర్షాలు లేవు. విపరీతంగా కరెంటుకు సంబంధించిన డిమాండు పెరిగింది. నెంబర్ ఆఫ్ రెయినీ డేస్ జనరల్‌గా తగ్గిపోతున్నాయి. వర్షాలు వస్తే బాగా వస్తున్నాయి. ఎండ వచ్చినప్పుడు 40, 60 రోజుల వరకు వర్షాలు రాక ప్రజలకు చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. దీనికి మార్గం ప్రాజెక్టులు కట్టడం, నీళ్లను నిల్వచేసుకొని ఆ నీటిని అవసరమైన మేరకు వాడుకోవాలి. ఈ మేరకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి రోజు నుండి ఈ విధానాన్ని అమలుపరచి జలయజ్ఞం పేరుతో రాష్ట్రానికి సంబంధించిన అన్ని పెండింగు ప్రాజెక్టులు పూర్తి చేయాలని కృతనిశ్చయంతో ఉన్నాము. మేజర్, మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్సు అన్నీ చేపట్టడం జరిగింది. ప్రాజెక్ట్సు చేపట్టినప్పుడు కేవలం ప్రాజెక్టులే చేపడుతున్నారు, ప్రతి సంవత్సరం ఇన్ని ఎకరాలకు నీళ్లు ఇప్పించే ప్రక్రియలో మీరు అలసత్వం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టులు ఎప్పటికి, ఎలా పూర్తి అవుతాయని కొంతమంది సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లోనే 7లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లు ఇప్పించే కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, ఏ ప్రాజెక్టు క్రింద ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇప్పిస్తామో చెప్పడం జరిగింది. ఆ మేరకు చాలా గట్టిగా ప్రభుత్వాధికారులు, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో సెక్రటరీలు మొదలుకొని జూనియర్ మోస్ట్ ఉద్యోగి వరకు చాలా కమిటెడ్‌గా పనిచేశారు. కాని ఇప్పుడు 1,33,500 ఎకరాలకు ఖరీఫ్‌లో నీళ్లు ఇవ్వడం సాధ్యం కాకుండా పోతుంది. ఆ ప్రాజెక్టులలో కొత్తగా నీళ్లు ఇప్పించే ఏర్పాటు చేయలేకపోయాము కాని ఆల్టర్నేటివ్‌గా మరో ప్రాజెక్టు ద్వారా అయినా నీళ్లు ఇప్పించే ప్రయత్నం అధికారులు గట్టిగా చేశారు. ఇతర ప్రాజెక్టుల ద్వారా 1,36,233 ఎకరాలకు అనుకున్న దానికంటే ఎక్కువగా నీళ్లు ఇప్పించే ఏర్పాటు చేస్తున్నాము. ఈ సీజన్‌లో 7,50,000 ఎకరాలు కాదని, 7,52,733 ఎకరాలకు నీళ్లు ఇప్పించె ఏర్పాటు చేయగలమని గట్టిగా చెబుతున్నాము. ప్రాజెక్టులలో డబ్బు ఖర్చు పెట్టడం ముఖ్యం కాదు, ప్రాజెక్టులలో మెయిన్ కాలువలు కట్టడం కాదు. లేకపోతే ఆనకట్ట, కరకట్ట ప్రాజెక్టు నిర్మించే కార్యక్రమం కాదు. అల్టిమేట్‌గా ప్రాజెక్టులో నిల్వ చేయబడిన నీరు పొలానికి చేరడం ముఖ్యం . రైతు పొలానికి నీరు చేరినప్పుడు సంపూర్ణమైన సార్థకత వస్తుంది. ఆ విధంగా పోయిన రెండు సంవత్సరాలలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఖరీఫ్‌లో ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇచ్చి కొత్త పొటెన్షియల్ క్రియేట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఏడున్నర లక్షల ఎకరాలకు ఖరీఫ్‌లో నీరుఇస్తామని అన్నాము. ఖరీఫ్ అంటే జూలై, ఆగస్టులో ఎందుకు ఇవ్వలేకపోయారు?

(అంతరాయం)

దయాకర్‌రావుగారికి ఏదో అనుమానం ఉన్నట్టుంది ఆయనను క్వశ్చన్ అడగమని చెప్పండి.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట)ః అధ్యక్షా, కరువు గురించి డిస్కషన్ జరుగుతోంది. ఖరీఫ్ గురించి వదిలిపెట్టి వేరే దాని గురించి చెబుతున్నారు. నాకు అనుమానం వస్తుంది. వరంగల్ జిల్లాలో దేవాదుల విషయంలో వారు ప్రమాణ స్వీకారం అప్పుడు ఏమి చెప్పారంటే ఒక సంవత్సరం లోపల లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని అసెంబ్లీలో ఛాలెంజ్ చేసిచెప్పారు. రెండున్నర సంవత్సరాలైంది. ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. అది స్టార్ట్ చేసినప్పుడు ఎలా ఉందో ఇప్పుడలాగే ఉంది. ఈ రోజు నాకు అనుమానం వస్తుంది. రాష్ట్రంలో ఉన్న మోబిలైజేషన్ అడ్వాన్సెస్ అయితే కోట్లకు కోట్లు ఇచ్చారు. ఈ రాష్ట్రంలో అక్కడ, ఇక్కడ డబ్బు దోచుకొచ్చి ఇక్కడ పెట్టారు. ఫౌండేషన్ అడ్వాన్స్ ఎక్కడికి పోయింది? వారు చెబుతుంటే ఈ రాష్ట్రంలో జరుగుతుందా? వేరే రాష్ట్రంలో జరుగుతుందా? అని అనుమానం వచ్చి అడిగాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః దయాకర్‌రావు గారు చెప్పిన విషయాన్ని ఒప్పుకుంటున్నాను. పోయిన అసెంబ్లీలో దేవాదుల ద్వారా 50 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పిన మాట వాస్తవము. వేరియస్ రీజన్సు వల్ల ప్రాజెక్టుకు సంబంధించి క్లియరెన్సులు రాలేదు. ఫారెస్టు క్లియరెన్సులో లేటు అవడం వల్ల చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్సులో మేము చెప్పిన మేరకు నీళ్లు ఇవ్వలేకపోయాము. మీరు మాట్లాడడానికంటే ముందే నేను చెప్పాను. మేము అనుకున్న విధంగా కొన్ని ప్రాజెక్టులలో ఇవ్వలేకపోయామని చెప్పాను. I am only trying to say that how committed the Department. ఏదో ఒక విధంగా రైతుకు పంట పొలానికి నీళ్లు ఇప్పించాలన్నది మా కర్తవ్యం, బాధ్యత . ఆ బాద్యతను గుర్తెరిగి ప్రతి చోట ఎంతెంత నీరు ఇవ్వాలో చూస్తున్నాము. గడచిన రెండు సంవత్సరాలుగానే కాకుండా ఈ ఐదు సంవత్సరాల పీరియడ్‌లో ఎంతెంత ఎప్పుడెప్పుడు నీళ్లు ఇవ్వాలని ఎక్సర్‌సైజ్ మొదలు పెట్టాము.

మ. 1.00

ఆ విధమైన ఎక్సర్‌సైజ్‌లో భాగంగా నేను ప్రాజెక్టుల గురించి డీటెయిల్స్ చెబుతున్నాను. విజయనగరం జిల్లాలో పెద్దగడ్డ ప్రాజెక్టు ద్వారా పది వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అనుకున్నాము. అది ఆగస్టు నెల 19వ తేదీకే తయారయ్యింది. పది వేల ఎకరాలలో ఎనిమిది వేల అయిదు వందల ఎకరాలకు నీళ్లు ఇప్పించే ఏర్పాటుచేశాము.

(అంతరాయం)

నేను చెప్పిన పది వేల ఎకరాలలో, ఇంకా పదిహేను వందల ఎకరాలకు నీళ్లు ఇవ్వలేకుండా పోతున్నాము. అధ్యక్షా, విజయనగరం జిల్లాలో జంఝావతి క్రింద పది వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నాము. పదమూడు వేల ఎకరాలకు నీళ్లు ఇప్పించే ఏర్పాటు చేశాము. అంటే, మూడు వేల ఎకరాలకు అదనంగా ఇచ్చాము. వంశధార ఫేజ్.1, స్టేజ్.2 ద్వారా శ్రీకాకుళం జిల్లాలో ఇరవై వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నాము. పది వేల ఎకరాలకు నీళ్లు ఇప్పించే పరిస్థితి ఈరోజుకి ఉంది, పది వేల ఎకరాలకు షార్ట్‌ఫాల్ ఉంది. విశాఖపట్నం జిల్లా పెద్దేరు క్రింద పది వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నాము. పదమూడు వేల ఎకరాలకు నీళ్లు ఇప్పించే ఏర్పాటు ఇప్పటికే జరిగింది. అంటే మూడు వేల ఎకరాలకు అధనంగా ఇచ్చాము. తూర్పుగోదావరి జిల్లా పుష్కరం ద్వారా యాభైవేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నాము అయితే రెండు వందల ముప్పై మూడు ఎకరాలకు అదనంగా నీళ్లు ఇవ్వగలుగుతున్నాము. అది కూడా సెప్టెంబర్ నెల చివరికి పన్నెండు వేల ముప్పై మూడు ఎకరాలకు,

నవంబర్ నెల చివరికి ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నాము. వెస్ట్‌గోదావరి తాడిపూడి ద్వారా డబ్బై అయిదు వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పాము. ఈ డెబ్బై అయిదు వేల ఎకరాలకు ఈ సీజన్‌లో ఇస్తాము. సెప్టెంబరు నెల పదిహేనవ తేదీకి పన్నెండు వేల మూడు వందల ఎకరాలు, సెప్టెంబరు నెల చివరికి నలభై ఆరు వేల రెండు వందల ఎనభై ఎకరాలు, అక్టోబరు నెల చివరికి పదహారు వేల నాలుగు వందల ఇరవై ఎకరాలకు నీళ్లు ఇవ్వగలిగే ఏర్పాటుచేస్తాము. గుండ్లకమ్మ విషయానికి వస్తే, ముప్పై వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నాము. ఈ ముప్పై వేల ఎకరాలకు అక్టోబరు నెల 20వ తేదీకి నీళ్లు ఇప్పించే ఏర్పాటు చేయగలుగుతున్నాము. సోమశిల క్రింద 58 వేల ఎకరాలకు నీళ్లు ఇప్పించే ఏర్పాటు చేస్తామన్నాము, ఈ 58 వేల ఎకరాలలో 25 వేల ఎకరాలకు మట్టికే ఇవ్వగలుగుతాము అది కూడా అక్టోబరు నెల 25వ తేదీకి ఇవ్వగలుగుతాము. ఇందులో ముప్పై మూడు వేల ఎకరాలకు షార్ట్‌ఫాల్ వచ్చింది. తెలుగు గంగలో కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు ప్రాంతాలలో లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని పోయిన అసెంబ్లీలో చెప్పడం జరిగింది. కాని, మరో ఇరవై వేల ఎకరాలకు అదనంగా నీళ్లు ఇచ్చి, లక్షా డెబ్బై వేల ఎకరాలకు నీళ్లు, సెప్టెంబరు నెల 27వ తేదీకల్లా ఇప్పిస్తాము. కడప జిల్లా వెలిగల్లులో 24 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నాము. ఒకటి, రెండు నెలలు ఆలస్యం అయ్యింది. నవంబరు పదవ తేదీకల్లా నీళ్లు ఇప్పించే ఏర్పాటు చెయ్యగలుగుతాము. ఎస్.ఆర్.బి.సి కర్నూరులో లక్ష ఎకరాలకు నీళ్లు ఇప్పిస్తామని అన్నాము. సెప్టెంబరు నెల 29వ తేదీకల్లా నీళ్లు ఇప్పించే ఏర్పాటు చెయ్యగలుగుతాము. అదిలాబాద్ జిల్లా సుద్ధవాగులో పదకొండు వేల ఎకరాలకు నీళ్లు ఇప్పిస్తామని అన్నాము, ఇప్పటికే పధ్నాలుగు వేల ఎకరాలకు ఇప్పించాము. అంటే, మూడు వేల ఎకరాలకు అధనంగా ఇచ్చాము. అలీసాగర్ నిజామాబాదులో 53 వేల ఎకరాలకు నీళ్లు ఇప్పించే కార్యక్రమం నవంబరు నెల 30వ తేదీకల్లా ఇప్పించే ఏర్పాటు చేస్తాము. గోదావరి వరదలు వచ్చినా కూడా అలీసాగర్‌లో నవంబర్ నెల చివరికల్లా పూర్తి చెయ్యగలుగుతాము. నిజామాబాద్ జిల్లా గుత్పాలో 39 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వవలసి ఉంది. కాని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వడం ఇబ్బంది అవుతోంది. గోదావరి వరదలు వచ్చేసరికి ఒక లెవల్ దాటి నీళ్లు పంప్ నిర్మాణం చెయ్యలేకపోయారు కాబట్టి దానికి ఇవ్వడం కష్టం. ఇంతకు ముందు మన దయాకర్ రావు గారు జె.చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి చెప్పారు. యాభై ఎనిమిది వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నారు. వేరియస్ రీజన్స్ వల్ల ముఖ్యంగా ఫారెస్ట్ రీజన్ వల్ల నీళ్లు ఇవ్వడం కష్టమవుతుంది. ఎ.ఎం.ఆర్.పి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ ప్రాజెక్ట్ నల్గొండలో 50 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నాము. మరొక 25 వేల ఎకరాలకు అధనంగా మొత్తం 75 వేల ఎకరాలకు నీళ్లు ఇప్పించే కార్యక్రమం చేస్తాము. అందులో భాగంగా ఈ నెల చివరికి 50 వేల ఎకరాలకు ఇస్తాము అదే విధంగా వచ్చే నెల చివరికి 25 వేల ఎకరాలకు ఇస్తాము. ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్‌లో ఎన్ని ఎకరాలకు ఇవ్వగలుగుతామో మొన్న అసెంబ్లీలో నేను చెప్పలేదు. ముప్పై నవంబరు కల్లా ఇరవై వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వగలుగుతున్నాము, ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్ 1 లో నవంబరు నెల చివరికల్లా మరో యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వగలుగుతున్నాము. కర్నూలు జిల్లా గురు రాఘవేంద్ర ప్రాజెక్టు క్రింద మూడు వేల ఎకరాలకు నీళ్లు ఇస్తాము. దానిగురించి నేను ఇంతకు ముందు చెప్పలేదు. దీనికి కూడా మూడు వేల ఎకరాలకు అధనంగా నీళ్లు ఇస్తాము. ఆరోజు ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పిన ప్రాజెక్టులలో నీళ్లు ఇవ్వలేనివి లక్షా ముప్పై మూడు వేల అయిదు వందల ఎకరాలైతే, చెప్పిన ప్రాజెక్టులలో అధనంగా ఇచ్చినవి లెక్కవేసుకుంటే లక్షా ముప్పై ఆరు వేల రెండు వందల ముప్పై మూడు ఎకరాలవుతుంది. ఈ సంవత్సరం ఏడు లక్షల యాభై వేల ఎకరాలు అనుకున్నాము. ఏడు లక్షల యాభై రెండు వేల ఏడు వందల ముప్పై మూడు ఎకరాలకు నవంబర్ నెల చివరి లోగా నీళ్లు ఇప్పించే ఏర్పాటు చేస్తాము. ఈ ఏడు లక్షల యాభై రెండు వేల ఏడు వందల ముప్పై మూడు ఎకరాలలో వారికి ఏదైనా అనుమానాలుంటే చెప్పమనండి. విలేజ్ వైజ్‌గా ఏ ఏ గ్రామాలలో ఎంతెంత నీళ్లు ఇవ్వగలుగుతున్నామో ఆ డాటా ఇస్తాము.

అధ్యక్షా, కరువు నివారణకు ఈ ప్రాజెక్టుల నిర్మాణం చాలా అవసరం. అనంతపురం, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలు చాలా పెద్ద జిల్లాలు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవ సుజల స్రవంతి ద్వారా అయితేనేమి, హైలెవల్ కెనాల్ ద్వారా వచ్చే పది టి.ఎం.సిలు అధనపు నీరు ద్వారా అయితేనేమి దాదాపు మూడు లక్షల ఎకరాలకు అధనంగా నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉంది. అనంతపురం జిల్లాలో సాగునీటి విస్తీర్ణం ఇరవై మూడు లక్షల ఎకరాలకు పైగా ఉంది. రాబోతున్న ప్రాజెక్టులు, ఉన్నవి అన్ని కలిపి నాలుగు లక్షల ఎకరాలకు వస్తే, ఇంకా 19 లక్షల ఎకరాలు మెట్ట భూమిగా ఉంటుంది. దీనికి వేరే మార్గం లేదు. నీళ్లు ఎక్కడైనా ఉంటే, తీసుకురావడానికి అవకాశం ఉంటే తీసుకురావచ్చు. మన కళ్ల ముందు విపరీతంగా నీళ్లు శ్రీశైలం ద్వారా, కృష్ణా ద్వారా సముద్రంలో కలిసిపోతుంది. గోదావరి నుండి కలిసిపోయే కార్యక్రమం ఇంకా జరుగుతుంది. ఎంత కష్టపడ్డా ఇంత కంటే ఎక్కువగా తీసుకెళ్లే పరిస్థితి కనపడడం లేదు. అనంతపురం జిల్లాలో ప్రత్యేకంగా బయో డీజిల్ ప్లాంటేషన్స్ వేసే కార్యక్రమాన్ని 23 లక్షల ఎకరాల సాగుభూమిలో నాలుగు లక్షల ఎకరాలకు సంబంధించి నీళ్లు వచ్చే కార్యక్రమాన్ని హంద్రీనీవ సుజల స్రవంతి ద్వారా కానివ్వండి, హైలెవల్ కెనాల్ ద్వారా ఈరెండు మనకు ఉన్న మేజర్ సోర్సెర్. ఈ రెండు మేజర్ సోర్సెస్ ద్వారా వచ్చే విస్తీర్ణం పోయినా మరో పద్దెనిమిది లక్షల ఎకరాలు ఉంటుంది కాబట్టి బాగా మోటివేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము.

మ.1.10

బయోడీజిల్ ప్లాంటేషన్ అనగా కానుగ చెట్లు పెంచే కార్యక్రమం . ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరం అనంతపురం జిల్లాలో లక్ష ఎకరాలు, మరో లక్ష ఎకరాలు మహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టే ప్రయత్నం చేస్తాం . అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం ఉన్న పదమూడు జిల్లాలో కూడా ఇటువంటి కార్యక్రమం ఎంత ఎక్కువగా వీలుంటే అంత ఎక్కువగా మార్జినల్ ల్యాండ్స్‌లో, ఎందుకూ కొరగాని భూముల్లో తప్పనిసరిగా పంట పండుతుందనే నమ్మకంలేని భూముల్లో ఈ కానుగ చెట్లు వేసే కార్యక్రమం చేస్తున్నాం . ఈ కానుగ చెట్లు పెంచే విషయంలో కూడా మొదటి మూడు సంవత్సరాలు కానుగ చెట్లు పెంచడాన్ని కూడా ఆర్ఎల్ఇజిపి ప్రోగ్రాంలో టై అప్ చేసి ఈ మొదటి సంవత్సరాలలో ఒక్కో ఎకరానికి మూడు సంవత్సరాలలో రూ.10,500/-లు ఈ ప్రోగ్రాం ద్వారా వారి పొలాల్లో కానుగ చెట్లు సాగు చేయడానికి, ఫార్మ్ పిట్టింగ్ చేసుకోవడానికి గానీ, లేకపోతే నీరు చిన్నఎత్తున నిల్వ చేసుకోడానికి గానీ, సంపు కట్టుకోడానికి గానీ, లేకపోతే నీరు తోడుకోవడానికి గానీ, నీరు పోసుకోవడానికి గానీ, అదనంగా కూలి ఇచ్చే కార్యక్రమం చేసుకోవడానికి గానీ, వీటన్నింటికి సంబంధించి రూ.10,500/-లు ఒక్కొక్క ఎకరానికి మూడు సంవత్సరాల కాలానికి రూరల్ ల్యాండ్‌లెస్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రాంలో టై అప్ చేయడం జరిగింది . ఆ విధంగా చేసుకోగ లిగినట్లయితే, కనీసం అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ కార్యక్రమం ఎంత ఎక్కువగా చేసుకోగలిగితే అంత అడ్వంటేజియస్‌గా ఉంటుంది. ఇప్పటికైనా మహబూబ్‌నగర్ జిల్లా విషయానికి వస్తే స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి అనగా నిజాం కాలంనుంచి ఇప్పటివరకు లెక్కలోకి తీసుకొంటే అనగా ఆర్డీఎస్ ద్వారా కానీ, లేకపోతే జూరాల ప్రాజెక్టు ద్వారాగానీ ఇప్పటికే ఆ జిల్లాలో క్రియేట్ చేయబడ్డ ఇరిగేషన్ పొటెన్షియల్ తొంబై వేల ఎకరాలు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత గడచిని రెండు సంవత్సరాలలో తీసుకోబడ్డ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా క్రియేట్ కాబడే ఇరిగేషన్ పొటెన్షియల్ రెండు, మూడు, నాలుగు సంవత్సరాలలో 8 లక్షల ఎకరాలు ఉండబోతుంది. స్వాతంత్ర్యం రాకముందు నిజాం కాలంనుంచి క్రియేట్ అయిన ఇరిగేషన్ పొటెన్షియల్ 90 వేల ఎకరాలైతే మేం వచ్చిన రెండు, మూడు సంవత్సరాలలో క్రియేట్ చేయబడ్డ ఇరిగేషన్ పొటెన్షియల్ 8 లక్షల ఎకరాలు అవుతుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

ఈ 8 లక్షల ఎకరాలు ఇరిగేషన్ పొటెన్షియల్ అయినా కూడా ఇంకా పది లక్షల ఎకరాలు ఉంటుంది.

ఛైర్‌పర్సన్ః అన్నీ చెబుతారు కూర్చోండి. లేదంటే, చెప్పకపోతే మీరు క్లారిఫికేషన్‌లో అడగండి. వినండి.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః ఆర్డీఎస్ గురించి చెప్పండి. ఆర్డీఎస్ గురించి ఎవరు చెబుతారు?

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిః ఏం చెప్పాలయ్యా ఆర్డీఎస్ గురించి? ఆయనను అడగమనండి. నేను మాట్లాడిన తరువాత ఆయన రెడీగా ఉన్నారు. ఆయన చెబుతారు. మీరడిగిన ఆర్డీఎస్ విషయం ఆయన దగ్గర రెడీగా ఉంది. ఆయన చెబుతారు. ఈ 8 లక్షల ఎకరాలకు నీరిచ్చినా కూడా ఇంకా మెట్ట ప్రాంతాలు, మార్జినల్ ల్యాండ్స్ చాలా ఉండిపోతున్నాయి. అటువంటి చోట్ల కానుగ చెట్ల పెంపకం బాగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను. ఈ కానుగ చెట్ల పెంపకానికి ఏవిధంగా ప్రయత్నిస్తున్నామంటే జాతీయ ఉపాధి హామీ పథకంలో మూడు సంవత్సరాలలో కానుగ చెట్లు వేసుకోవడానికి రూ.10,500/-లు ఇవ్వడమే కాకుండా బ్యాంకుద్వారా మరో మూడువేల రూపాయలు రుణం ప్లాంట్ మెటీరియల్‌కు ఇప్పించే ఏర్పాటు చేసి, నాల్గవ సంవత్సరంనుంచి కనీసం ఎకరానికి మూడు వేల నుంచి అయిదు వేల రూపాయలు కనీస ఆదాయం వచ్చేట్లు ఏర్పాట్లు చేస్తున్నాం . దానికి కావలసిన కనీస మద్ధతు ధర కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం . కనీస మద్ధతు ధర ఏర్పాటుచేస్తే కరవు వచ్చిన ప్రాంతాలలో ఈ 8 లక్షల ఎకరాలకు నీరిచ్చినాకూడా, మహబూబ్‌నగర్ జిల్లాలో మరొక 8 నుంచి 10 లక్షల ఎకరాలు ఇంకా మెట్ట ప్రాంతం ఉంటుంది. అటువంటి ప్రాంతాలలో కనీసం ఎకరానికి అయిదు వేలు వచ్చినా, నాలుగు వేలు వచ్చినా రైతన్నలు ఇబ్బంది లేకుండా బతకగలుగుతారు. కానుగ చెట్లు ఒకసారి బతికితే ఒకటి రెండు సంవత్సరాల తర్వాత నీరు లేకుండా బతకగలుగుతాయి. ఇది పశువులు తినే చెట్టు కాదు. ఇప్పుడున్న పరిస్థితులలో డీజిల్, పెట్రోలు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్ 70 డాలర్లకు పైగా అమ్ముతోంది. కాబట్టి కానుగ విత్తనానికి కావలసిన రేటు ఉంట ఉంది. కానుగ విత్తనం రేటు తక్కువగా ఉంటే ప్రభుత్వం కనీస మద్ధతు ధర ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడానికి ఏమాత్రం ఇబ్బంది ఉండదు. అనంతపురం, మహబూబ్‌నగర్‌లాంటి జిల్లాలకు ప్రత్యేకమైన కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున చేయడానికి ఇబ్బంది రాదు. అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉన్నటువంటి పరిస్థితి రాయలసీమలోని మిగిలిన జిల్లాలో ఉంది. మరీ ముఖ్యంగా ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతం, నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో ఇదేవిధమైన పరిస్థితి ఉంది. రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో చాలావరకు వర్షాభావ ప్రాంతాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో ఎఎంఆర్‌పి ప్రాజెక్టు వచ్చినా, లేకపోతే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకింద కొంత ఆయకట్టు ఉన్నా జిల్లాలో ఇంకా మెట్ట ప్రాంతం ఉంది. వీటన్నింటికీ కూడా ఒకే ఒక్క సమాధానం వీలైనంత ఎక్కువగా నీరు ప్రాజెక్టులద్వారా ఇప్పించే ప్రయత్నం చేయాలి. మిగిలిన ప్రాంతాలకు సంబంధించి కూడా ఈ విధమైన బయోడీజిల్ ప్లాంటేషన్ కూడా చేయాలి. నాకు బాగా గుర్తు. మేము అక్కడ ఉన్నప్పుడు అంటే దాదాపు 5 సంవత్సరాల క్రితం అక్కడ కూర్చొని ఇటువంటి కార్యక్రమం చేపించమని ఇక్కడ కూర్చొని ఉన్న చంద్రబాబు నాయుడుగారిని చాలా గట్టిగా అడిగాం . ప్రత్యేకమైన ప్యాకేజ్ ఇప్పించండి, ఇటువంటి ప్లాంటేషన్ ఏర్పాటు చేయించండి అని కోరాం . ఆయన చేయాల్సిందే, తప్పకుండా చేస్తాం . దీనికి సంబంధించిన మీటింగ్ కూడా కావాలంటే పెడతాము, మిమ్మల్ని

కూడా పిలుస్తాం అన్నారు అధ్యక్షా. ఆరోజు ఏవిధమైన కార్యక్రమం జరగలేదు. కానీ, ఇవాళ ఇటువంటి కార్యక్రమం ఒక్కొక్క జిల్లాలో కనీసం లక్ష ఎకరాలు సంవత్సరానికి ఇటువంటి ప్లాంటేషన్ చేపించే కార్యక్రమం చేస్తున్నాం . కేవలం చేయడమే కాదు. దానికి సంబంధిరిచి ఒక్కొక్క ఎకరానికి రూ.10,500/-లు వచ్చే మూడు సంవత్సరాలలో ఉచితంగా ఇచ్చే కార్యక్రమం ఇంతకు ముందు ఎప్పుడైనా, ఎవరైనా ఊహించారా అని అడుగుతున్నాను. ఉద్యాన వనాల పెంపకం విషయంలో మా మంత్రిగారు చెబుతుంటే అసలు నీరే లేకుండా ఉద్యానవనాల పెంపకం ఎక్కడ నుంచి వస్తుందని కేశవ్‌గారు అంటున్నారు. మాకు తెలుసు. చీనీ చెట్లు, నారింజ లేక బత్తాయి అంటారు. అలాంటి చెట్లు లేకపోతే సన్న నిమ్మ (లైమ్), నల్గొండ జిల్లాలో సన్న నిమ్మ అంటారు. ఇటువంటి చెట్లకు నీరు చాలా ఎక్కువ అవసరం డ్రిప్ ఇరిగెషన్ పెట్టినా కూడా నీరు అవసరం . బోర్లలో నీరు ఎండిపోయి, ఒక సంవత్సరం నీరు లేకపోయినా చెట్లు ఎండిపోతాయి. అటువంటి చెట్లకు పొమ్మని మేమనడంలేదు. మామిడి లాంటి చెట్లకు పొండి. సీతాఫలంలాంటి చెట్లకు పొండి. ఒక సంవత్సరం నీరు లేకపోయినా కూడా బ్రతికే చెట్లు, మరీ ఎక్కువగా ఇబ్బంది పడని చెట్లున్నాయి. అటువంటి కార్యక్రమం చేసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఏదో ఒక విధంగా మేము మైక్రో లెవెల్‌లో పరిశీలన చేస్తున్నాం . ప్రతి ఎకరం చాలా ముఖ్యం . అల్టిమేట్‌గా ఏదో సామెత చెప్పినట్లు ఏదో కొంత ఏరియాకు మేం లెక్కల ప్రకారం చేశాం, లేదా రాష్ట్రం మొత్తంలో యాభై శాతం తీసుకొన్నాం, బాగా ఎక్కువగా చేశామంటే మిగిలిన 50 శాతానికి సంబంధించి ప్రజల పరిస్థితి ఏమిటి? వారిలో కూడా రెండు ఎకరాలు, మూడు ఎకరాలు ఉన్న రైతులున్నారు. ఆ రెండెకరాలు, మూడెకరాలు ఉన్న రైతుకు తన పొలానికి సంబంధించిన అభివృద్ధి ఏదో ఒక విధంగా జరగకపోతే తన బతుకు బాగుపడదు. ఈ వేళ ఆర్థికంగా మేలు కేవలం కొంతమందికి జరిగితే చాలదు.

మ.1.20

ప్రతి ఒక్కరికి జరగాలనే వుద్దేశం మాది. మేము చేస్తున్న ప్రతి కార్యక్రమం అట్లాగే వుంది. అవసరం వున్న ప్రతి ఒక్కరికి మేలు జరగాలనే ఆలోచన చేస్తున్నాము. అట్లాగే కేంద్రప్రభుత్వానికి సంబంధించి విదర్భ ప్యాకేజ్ వుంది. రైతుల ఆత్మహత్యలు అధికంగా జరిగిన జిల్లాలలో ప్రత్యేకమైన మేళ్లు జరగవలసిన అవసరం వున్నది. మాటలు చెప్పడం కాదు, కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సోనియా గాంధీ వచ్చారు. యుపిఎ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఆమె అనంతపురం జిల్లాకు వచ్చారు. ఈ పరిస్థితులను ఆమె కూలంకషంగా గమనించారు. అందుకే జాతీయ ఉపాధి హామీ పథకం లాంటి పథకాన్ని ఏర్పాటు చేసి కూడా దానితో తృప్తిపడలేదు. దానితో తృపిపడకుండా రైతులు ఆత్మహత్యలు చేసుకున్న జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటించాలనే వుద్దేశంతో బాగా ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. శరద్‌పవార్ గారు ప్రత్యేకంగా హైదరాబాదులో మీటింగ్ ఏర్పాటు చేశారు. 1997 నుండి ఈనాటి వరకు, గడిచిన ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలుగా ఆత్మహత్యలు అధికంగా జరిగిన జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌లో 16 వున్నాయి. కర్నాటకలో 6 జిల్లాలు, మహారాష్ట్రలో 6 జిల్లాలు, కేరళలో 3 జిల్లాలు, మొత్తం 31 జిల్లాలు కలిపి ప్రత్యేక ప్యాకేజ్ యిప్పించే ప్రయత్నం చేశారు. అది ప్రాసెస్‌లో వుంది. చాలా త్వరగా అమలుకాబోతున్నది. ఈ ప్యాకేజ్ ప్రకారం ఈ 16 జిల్లాలలో రైతుల అప్పులకు సంబంధించిన వడ్డీలు పోయిన జూన్ నెల చివరి వరకు పూర్తిగా తీసివేసే కార్యక్రమం జరగబోతున్నది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అంతే కాదు, వున్న బాకీని పక్కకు పెట్టి మరలా కొత్తగా రుణం యిప్పించే ఏర్పాటు చేసి రైతు రుణానికి మూడు సంవత్సరాలు మారిటోరియం యిచ్చి ఆ మారిటోరియం తరువాతనే వసూలు చేసే ఏర్పాటు జరగబోతున్నది. అంతే కాకుండా ఈ జిల్లాలలో సీడ్ రిప్లేస్‌మెంట్ ద్వారా ప్రొడక్టివిటీ పెంచడం జరుగుతుంది. వేరుశనగ కానీయండి వరి కానీయండి వేసేటప్పుడు సీడ్ రిప్లేస్‌మెంట్ బాగా జరిగితే ప్రొడక్టివిటీ డవ ఆ మేరకు పెరుగుతుంది. మేము అధికారంలోకి వచ్చేనాటికి సీడ్ రిప్లేస్‌మెంట్ రేషియో 30 శాతం మాత్రమే వుంది. ఈ రెండు సంవత్సరాల్లో దాన్ని 45 శాతానికి తీసుకువచ్చాము. నూటికి నూరు శాతం కాకపోయినా 90 నుండి 95 శాతం వరకు సీడ్ రిప్లేస్‌మెంట్ చేసుకోగలుగుతే , కొత్త మేలైన విత్తనం మరలా విత్తనంగా వేసుకోగలుగుతే రైతు ప్రొడక్టివిటీ లెవెల్ బాగా పెరుగుతుందనే విషయం అందరికీ తెలుసు. కేంద్రప్రభుత్వం సీడ్స్ రిప్లేస్‌మెంట్‌కి సంబంధించి విదర్భ ప్యాకేజ్‌లో, రైతుల ఆత్మహత్యలు జరిగిన జిల్లాలకు యిచ్చే ప్రత్యేక ప్యాకేజ్‌లో ప్రత్యేక కార్యక్రమం చేస్తున్నారు. అంతే కాకుండా కరువు వచ్చినప్పుడు పశు సంపద బాగా ఉపయోగపడుతుంది. గొర్రెలు, మేకలు, మరీ ముఖ్యంగా డైరీయింగ్, పాల ఉత్పత్తి ద్వారా వచ్చే మేళ్లు చాలా వున్నాయి. గడచిన కొన్ని సంవత్సరాలుగా చిత్తూరు జిల్లాలో వ్యవసాయం వల్ల వచ్చిన ఆదాయం కంటే పశు సంపద ద్వారా వచ్చే ఆదాయం ఎక్కువగా వుంది. కరువు పీడిత జిల్లాలు తెలంగాణా ప్రాంతంలో 3 జిల్లాలు, రాయలసీమలో 4 జిల్లాలు, కోస్తా ఆంధ్రలో 2 జిల్లాలు, తెలంగాణాలో హైదరాబాదు తప్ప తెలంగాణాలోని అన్ని జిల్లాలు కవర్ అయినాయి. రాయలసీమలో 4 జిల్లాలు , కోస్తా ఆంధ్రలో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలు కవర్ అయినాయి.ఇవి ఆత్మహత్యలు ఎక్కువగా జరిగిన జిల్లాలు కనుక ఈ విధంగా తీసుకోబడినాయి. ఈ జిల్లాలలో వచ్చే రెండు సంవత్సరాల కాలంలో వెయ్యి ఆవులు లేదా పశువులు లేదా వెయ్యి దూడలు యిచ్చి , ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల వారు వీటివల్ల ఎక్కువగా లబ్ది పొందే విధంగా చేసి వారిని శాశ్వతంగా ఆదుకునే ప్రయత్నం చేయడం జరుగుతోంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

విదర్భ ప్యాకేజ్‌లో యిది ఒక భాగం . డ్రిప్ యిరిగేషన్‌కు సంబంధించి వచ్చే మూడు సంవత్సరాల్లో వీలుంటే 20 లక్షల ఎకరాల్లో లిఫ్ట్ యిరిగేషన్, స్ప్రింక్లర్ యిరిగేషన్ యిప్పించే ప్రయత్నం, వీలైనంతవరకు నీటిని పొదుపు చేసే ప్రయత్నం చేస్తున్నాము. అంతే కాకుండా చిన్న నీటి వనరులు, మైనర్ యిరిగేషన్ ట్యాంక్స్, వీటిని అభివృద్ధి చేసే కార్యక్రమానికి ఎక్కువగా సొమ్ము కేటాయించే కార్యక్రమం చేస్తున్నాము. యాక్సిలరేటెడ్ యిరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రామ్ క్రింద 30 శాతం డబ్బు సిడబ్ల్యుసి క్లియరెన్స్ దొరికిన ప్రతి ప్రాజెక్టుకు యిప్పించే ఏర్పాటు చేస్తున్నాము. ఈ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రం మరొక మాట చెప్పింది. వీటి ద్మారా ఎంత ఎక్కువగా వీలవుతే అంత ఎక్కువగా సొమ్ము కేంద్రం నుండి రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నాము. మేజర్ అండ్ మీడియం యిరిగేషన్ కాకుండా కనీసం 16 వేల కోట్ల రూపాయలు ఆత్మహత్యలు ఎక్కువగా చేసుకున్న 16 జిల్లాలకు వచ్చే అవకాశం వుంది. ఇది వెనువెంటనే జరగబోతున్నది. వీటితోబాటు ఈసంవత్సరం మేఘమధనం చేసే కార్యక్రమం కేంద్రప్రభుత్వాన్ని చేయవలసిందిగా కోరాము. పోయిన సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం చేసిన మేఘమధనం కార్యమంలో అన్యాయం జరిగిందని, యింకొకటి జరిగిందని విమర్శలు చేసే కార్యక్రమం జరుగుతూ వుంటే, ఈసంవత్సరం మేఘ మధన కార్యక్రమం కేంద్రప్రభుత్వం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్, మహరాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలోని వర్షాభావ ప్రాంతాలలో చేయవలసిందిగా కోరాము. వారు చేస్తారని ఎక్స్‌పెక్ట్ చేశాము. వారు ప్రాసెస్ చేయడంలో లేట్ అయ్యే పరిస్థితి కనబడింది. మనకు ఈ సంవత్సరం కొన్ని జిల్లాలలో విపరీతమైన వర్షాలు, వరదలు వచ్చాయి. కొన్ని జిల్లాలలో విపరీతమైన వర్షాభావ పరిస్థితి వుంది. వర్షాభావ ప్రాంతాలలో మేఘ మధన కార్యక్రమం ఆలశ్యంగా మొదలుపెట్టగలిగాము.

దానికి సంబంధించిన ప్రొసీజర్ జరుగుతోంది. సెప్టెంబర్ 7వ తేదీ నుండి ఈ కార్యక్రమం చేస్తాము అధ్యక్షా. జెయన్‌టియులో నిపుణులకు సంబంధించిన ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయించాము. వివిధ దేశాల నుండి ఎక్స్‌పర్ట్స్‌ను కాల్‌ఫర్ చేశాము. ఈ ప్రక్రియ వచ్చే నెల 7వ తేదీ నాటికి పూర్తయి మేఘమధనం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ప్రతి చోట ఎక్కడెక్కడ ఏవిధమైన మేళ్లు చేయగలుగుతామో ప్రతి మేలు చేసే విషయంలో ఈ ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడదు. ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం . రైతు కూలీ పక్షపాతి ప్రభుత్వం . గ్రామాల స్థితిగతులు బాగుపడాలని చూసే ప్రభుత్వం . అహరహం గ్రామసీమల మేలు గురించి కృషి చేసే ప్రభుత్వం . ఇంతకుముందు మా మంత్రిగారు చెప్పినట్లు కరువు పీడితప్రాంతాలకు యిన్‌పుట్ సబ్సిడీ సగటున ఎకరానికి రు.800కి తక్కువ కాకుండా వస్తున్నది. ఇంత పెద్ద ఎత్తున యిన్‌పుట్ సబ్సిడీ కరువు వచ్చి పొలం ఎండిపోయిన చోట, వరదలు వచ్చిన చోట యిస్తున్నాము. కరువు వచ్చినా, వరదలు వచ్చినా యిన్‌పుట్ సబ్సిడీ యిచ్చే కార్యక్రమం చేస్తాము. ఇంతకు ముందు రాష్ట్రంలో ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విషయంలో , రైతును ఆదుకునే విషయంలో వెనక్కిపోదు అని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

శ్రీ యన్. చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈరోజు కరువు గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడినా, రెవిన్యూ మంత్రిగారు మాట్లాడినా చాలావరకు రాబోయే రోజుల్లో దీర్ఘకాలికంగా ఏమి చేస్తారో చెబుతున్నారే తప్ప ఈ రోజు రైతుబ పడుతున్న బాధలను గురించి చాలా తక్కువగా చెప్పడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో కరవు చాలా ఎక్కువగా వున్నట్లుగా వారు యిచ్చిన స్టేట్‌మెంట్ ద్వారా తెలుస్తోంది. అదే విధంగా రెయిన్ ఫాల్‌కి సంబంధించి కొన్ని జిల్లాలలో 46 శాతం డీవియేషన్ వుంది. వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి వచ్చింది. రైతులు పెట్టుబడిని పూర్తిగా నష్టపోతున్నారు. రెయిన్‌ఫాల్‌కి సంబంధించి నల్గొండ జిల్లాలో 41 శాతం, మహబూబ్‌నగర్ జిల్లాలో 41 శాతం, అనంతపురం జిల్లాలో 43 శాతం, కడప జిల్లాలో 41 శాతం ఈ విధంగా డీవియేషన్ వుంది.

మ.1.30

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నేను ఈ రోజు సమస్య చెపుతుంటే, ఎప్పుడో అయిదేళ్ల తరువాత తీసుకుంటామని చెపుతున్నారు. ఇప్పుడు రైతుల కడుపులు కాలుతుంటే ఎప్పుడో తీసుకొంటామంటే ఏమిటి లాభం? పత్రికల్లో చూస్తుంటే, " అనంతపురం జిల్లాలో కరవు, రైతు శ్వాస ఆగింది, ఒకే రోజు ముగ్గురు మృతి " అంటూ వచ్చాయి

(అంతరాయం )

ముఖ్యమంత్రి irrelevant గా ఏది మాట్లాడిన మేము మాట్లాడలేదు. కనీసం మేము చెప్పింది ఎంతవరకు చేయగల్గుతారో ఆలోచించుకోండి. అంతేగాని, అడిగే దానికి కూడా ఎదురు దాడి చేయడం మంచిది కాదు. ఆ విషయం గుర్తు పెట్టుకోమంటున్నాను. మా సభ్యులందరూ చెప్పారు--అనంతపురం జిల్లాలో ఈ కరవులో 47 మంది చనిపోయారని, ఒకే రోజు ఏడు మంది చనిపోయారని, చాలా దారుణంగా ఉందని. ఆ విషయాల్ని మళ్లీ ఒకసారి సభ దృష్టికి తీసుకుని రావాలని చెప్పి చెపుతున్నాను. చాలా భయంకరమైన పరిస్థితి ఉంది. నేను ఇటీవల చిత్తూరు జిల్లాకు వెళ్లినపుడు చూశాను. చెరుకు తోటలు, వేరు శనగ పంట, సోయాబీన్ పంటలు మొత్తం ఎండిపోయాయి. ఈ విధంగా పెట్టిన పంటలన్నీ ఎండిపోయినపుడు వాటిని ఏ విధంగా

కాపాడుకోవాలో ఆలోచించి, రైతుల్ని ఏ విధంగా ఆదుకుంటామో ప్రభుత్వం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఇంకొక ప్రక్క చూస్తే, ప్రభుత్వం దగ్గర ఎప్పుడూ ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది. అనంతపురం జిల్లాలో ఆగస్టు వరకు 89 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదయింది. అదే విధంగా చిత్తూరు, కడప జిల్లాల్లో అయితే జూలై, ఆగస్టు నెలల్లో అయితే 10 శాతం శాతం కూడ వర్షం పడలేదు. ఈ పరిస్థితులన్నీ చూసినపుడు, వెంటనే ఏ విధంగా ఆదుకోవాలో ఆదుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు జట్రోఫా గురించి మాట్లాడారు. ఇప్పుడు గానుగ గురించి చెపుతున్నారు. మీరు దీర్ఘకాలికంగా ఏమి చేస్తారో చేయండి. రెండున్నర సంవత్సరాలయింది. మీరు జట్రోఫా ఎంత వేశారు, గానుగ ఎంత వేశారో మీకు తెలుసు. రైతులు పెట్టిన పెట్టుబడులు పోతున్నాయి. ఆ విషయాన్ని ఆలోచించకుండా, మళ్లీ ఇప్పుడు గానుగ వేయిస్తామని చెపుతున్నారు. ప్రస్తుతం ఏమి చేస్తారో చెప్పమని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఇన్‌పుట్స్ సబ్సిడీని గతంలో రైతులకు మేము ఇవ్వలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రైతులందరికీ ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇచ్చాము. 2004 లో అయితే .

(అధికార పక్షం నుండి అంతరాయం )

అనంతపురం జిల్లాకు మీరు హామి ఇచ్చారు. కాని చేయలేదు.

ఛైర్‌పర్సన్ : క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : క్లారిఫికేషనే అడుగుతున్నాను. 2005లో కూడా మీరు అనంతపురం జిల్లాకు ఇస్తామని హామి ఇచ్చారు. ఇవ్వలేదు. ఎప్పటిలోగా ఇన్‌పుట్స్ సబ్సిడీని ఇస్తారు? రెండవది, రికార్డ్సు చూడండి, రైతులందరికీ ఇచ్చాము. అయితే పెద్ద రైతుల విషయంలో 5 ఎకరాలని లిమిట్ పెట్టాము. అంతేగాని ఇవ్వకుండా ఎక్కడా లేదు. నేను అందుకే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను--కరవు వచ్చినపుడు అన్నీ పోతాయి, కాబట్టి రైతులందరికీ ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

ఇక విత్తనాల విషయానికి వస్తే అధ్యక్షా, ఇదే మాదిరిగా కరవు వచ్చినపుడు, వరదలు వచ్చినపుడు, గతంలో రాయలసీమ ప్రాంతంలో 90 శాతం ఇచ్చిన సందర్భాలున్నాయి. ఇప్పుడు కూడా 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఈ రోజున రైతులు పెట్టుబడులు పెట్టారు. మీరు ఇచ్చే రూ.800 లు సరిపోదు. నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను--ఇంకా కొంచెం ఎక్కువ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఈ రోజు చూస్తే, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, సోయాబీన్ పంటలకు మనం ఇచ్చే రూ.1575 చాలదు. కనీసం నాలుగు వేల రూ.లు ఇవ్వాలి. వేరుశనగ, పత్తి, చెరుకు, కూరగాయల పంటలకు హెక్టారుకు రూ.5 వేలు ఇవ్వమని, జొన్నలు, సజ్జలకు మూడు వేల రూ.లు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే రైతులు ఎకరానికి ఏడెనిమిది వేల రూ.ల దాకా ఖర్చు పెడుతున్నారు. అంత పెట్టినపుడు కనీసం మనం ఒక వేయి, రెండు వేల రూ.లు అయినా ఇవ్వకపోతే, చాలా ప్రాబ్లమ్ వస్తుంది. అది ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాను.

ఇక ఇంటరెస్టు రిబేట్ విషయానికి వస్తే, వడ్డీని ఎప్పుడో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తుందని చెపుతున్నారు. అప్పటిలోగా కనీసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి తీసుకున్న రుణాలపై ఇప్పటి వరకు ఉన్న

వడ్డీని మాఫీ చేయండి. మీరు అసలు మాఫీ చేయగల్గితే చాలా సంతోషం. రైతులు పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకునిపోయారు. మీరు వడ్డీ కాకుండా అసలు కూడా మాఫీ చేస్తే చాలా బాగుంటుంది. కనీసం వడ్డీ అయినా మాఫీ చేసి, అసల్ని అంతా రీ-షెడ్యూల్ చేసి, లిమిట్ పెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

కరెంటు విషయంలో రైతాంగం అంతా ఆందోళనగా ఉంది. ఈరోజున ప్రాజక్టులన్నీ ఫుల్‌గా ఉన్నాయని. హైడల్ పవర్ వస్తోంది. పేపర్లో చూస్తున్నాము, మీరు అమ్మాలన్నా, వేరే రాష్ట్రాలు కొనే పరిస్థితిలో లేవు. మీ దగ్గర విద్యుచ్ఛక్తి ఉంది. కాని రైతులకు ఇవ్వాలంటే మనసు రావడం లేదు. నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది, ఈ కరవు కాలంలో 12 గంటల పాటు కరెంటు ఇచ్చి రైతుల్ని ఆదుకోండి.

అదే విధంగా కరవు వల్ల చాలా మంది పనిచేసే పరిస్థితిలో లేరు. కాబట్టి కరవు ఫించన్లు ఇచ్చి వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఆ విధంగా రాష్ట్రంలో ఒక ఇరవై లక్షల కరవు పించన్లు ఇచ్చి ఆదుకోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అదే మాదిరిగా కొంత మంది ముసలి వాళ్లు పనులు చేయలేకపోతున్నారు. గతంలో అటువంటి 20 లక్షల మందికి నెలకు 10 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా ఇచ్చాము. నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను--పనులు చేయలేని పేద వారు ఎవరైతే ఉన్నారో, వారికి ఈ ఏడెనిమిది నెలలపాటు నెలకు పది కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇచ్చి, ఆదుకోమని.

మీరు ఒప్పుకోవడం లేదు, రాష్ట్రమొత్తం చికున్ గన్యా వ్యాధి వచ్చింది. మీ మెంబర్స్‌కు వచ్చింది, వారి కుటుంబ సభ్యులకు వచ్చింది. ఈ వ్యాధి వచ్చినపుడు పనులు చేయలేరు. జ్వరం అయితే వారం రోజుల్లో తగ్గుతుంది కాని, 40,50 రోజుల పాటు శారీరకంగా పనిచేయలేకపోతున్నారు. చాలా బలహీన పడుతున్నారు. అలాంటి వారిని ఆదుకోవాలంటే కనీసం పది కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇచ్చి, వారికి ఆ విధంగా పౌష్టికాహారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. దయచేసి దీనిని కన్సిడర్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈవేళ బి.పి. ఎల్. ఫ్యామిలీస్ ఉన్నాయి. ఎక్కడయితే పనులు లేవో, ఎక్కడయితే సమస్యలు ఉన్నాయో, అక్కడ ఉన్న అటువంటి కుటుంబాలకు పది కిలోల చొప్పున బియ్యం ఇచ్చి ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

అదే మాదిరిగా National Employment Guarantee Scheme అన్ని జిల్లాల్లో లేదు. కొన్ని జిల్లాల్లో ఉంది, కొన్ని జిల్లాల్లో లేదు. ఏ జిల్లాల్లో అయితే ఈ స్కీమ్ లేదో, అక్కడ మీరు కరవు పనులు క్రియేట్ చేయండి. ఎక్కువ నిధులు ఇచ్చి, ఆదుకోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఫాడర్ విషయం గురించి చెప్పారు. దానిని స్థానికంగా రేయిజ్ చేయవలసిన అవసరం ఉంది. దీని మీద శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.

తాగునీటికి కొంత డబ్బులిచ్చామన్నారు. ఆ వర్క్సును కూడా చేయాలి.

కరవు పీడిత ప్రాంతాల్లోని విద్యార్థుల ఫీజులన్నింటిని మాఫీ చేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

నేను ఒక్క విషయాన్ని ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఈ రోజున మీరు తాత్కాలికంగా ఏమి చేయాలో చేసి, దీర్ఘకాలికంగా మీరు ఏమి చేయదలచుకున్నారో చెప్పండి. మాకు సంతోషం. ఈ రోజున మీరు మాట్లాడుతూ, పదే పదే ఇరిగేషన్ ప్రాజక్టులకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం అని ప్రచారం చేస్తున్నారు..

(అవును అవును అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు అనసాగారు )

మేము చాలా స్పష్టంగా చెపుతున్నాము.

ఛైర్‌పర్సన్ : మీకేమి కావాలో ప్రభుత్వాన్ని అడగండి. అంతేగాని ఉపోద్ఘాతం వద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మాకేమి కావాలో అదే చెపుతున్నాను. తెలుగుదేశం పార్టీ ఇరిగేషన్ ప్రాజక్టులకు వ్యతిరేకం కాదు. కాని వారు చెప్పుకుంటున్న ప్రాజక్టుల పనులన్నింటిని మేమే ప్రారంభించాము...

(అంతరాయం )

జంజావతి గాని, వంశధార గాని, పుష్కరం గాని, తాటిపూడి, అదే మాదిరిగా సూరంపాలెం, గుండ్లకమ్మ, తెలుగు గంగ, వెలిగల్లు, ఎస్.ఆర్.బి.సి., అలీ సాగర్, గుత్ప, ఎ.ఎం.ఆర్. ప్రాజక్టు, దేవాదుల, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2, గుడి రాఘవేంద్ర స్వామి ప్రాజక్టులు . ఈ ప్రాజక్టులు ఏవో కొత్తగా ప్రారంభించినవి కాదు. ఆ ప్రాజక్టుల పనులు మొదలుపెట్టినపుడే 18 నెలల్లో వాటిని పూర్తి చేయాలని చెప్పాము. అవన్నీ ఒక స్టేజ్‌కు వచ్చాయి. తరువాత టెండర్లు పిలిచాము. అయితే పనులు ప్రారంభించిన తరువాత సకాలంలో నీళ్లు ఇవ్వలేకపోయాము. గతంలో మీ ప్రభుత్వం చెప్పింది 16 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని. అది తరువాత 10 లక్షలు అయింది, ఇప్పుడు ఏడున్నర లక్షల ఎకరాలు అంటున్నారు. ఏవయితే ఆ రోజున పనులు ప్రారంభించి, పూర్తి చేసి ఇవ్వకుండా ఉన్నామో, వాటిని పూర్తి చేసి నీళ్లు ఇచ్చామని మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎస్.ఆర్.బి.సి. ఆ రోజునే పూర్తి చేస్తే, ఈ రోజున మీరు నీళ్లు ఇస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నారు.

మ.1.40

అదే విధంగా ఎస్ఆర్ఎస్‌పి-2లో కూడా అదే మాదిరిగా పనులు అయ్యాయి. తెలంగాణాలో అయితే పనులు అన్నీ పూర్తి చేశాక, మేము నీళ్లు ఇస్తామని గొప్పలు చెప్పుకునే పరిస్థితి.

ప్రాజెక్టులకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదు. ప్రాజెక్టులు కావాలి. కాని మీరు చేసే అవినీతిని మాత్రం వ్యతిరేకిస్తాము. ఇప్పుడు కూడా వ్యతిరేకిస్తున్నాము. మీరు ఒకసారి ఆలోచించండి. పోలవరం ప్రాజెక్టు కట్టకుండా లెఫ్ట్ కెనాల్ కడతారు. తాడిపూడికి పేరలల్‌గా రైట్ కెనాల్ కడతారు. ప్రాజెక్టు మాత్రం పూర్తి కాలేదు. కాంట్రాక్టర్లకు లాభం చేకూరే విధంగా పనులు చేపడుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఒకటి గుర్తుంచుకోవాలి. మీరు గవర్నమెంటులో ఉన్నారు. పనులు చేయండి. సమర్థిస్తాము. అవినీతి ఉంటే ఎక్కడికక్కడ ఫైట్ చేస్తాము. అవినీతి పైన రాజీలేని పోరాటం చేస్తాము. మీరు ప్రాజెక్టులు చేపడితే పూర్తిగా సహకరిస్తామని తెలియజేసుకుంటున్నాను.

ఇరిగేషనుపై డిమాండ్సు పెట్టండి. చర్చ చేద్దాము. మాకేం అబ్జెక్షను లేదు. ఏ ఏ ప్రాజెక్టుల నుంచి గోదావరి నుంచి, కృష్ణ నుంచి ఎక్కడెక్కడ నుంచి ఏఏ ప్రాజెక్టులు కావాలో ఎలొకేషను చేశాము ఆ రోజు. కాని ఈ రోజు మీరు కన్ఫ్యూజ్ చేస్తున్నారు. చాలా సమస్యలున్నాయి. రాష్ట్రంలో వాటర్ పాలసీని ఎనౌన్సు చేయమని చెప్పాం. ఇంతవరకూ వాటర్ పాలసీని ఎనౌన్సు చేయలేదు. కథలు చెబుతున్నారు, అది మంచిది కాదు. ఇరిగేషను వరకూ చర్చ పెట్టండి. మేము కూడా సిద్ధంగా ఉన్నాం. డిస్కస్ చేద్దాము.

ఆర్డిఎస్ ప్రాజెక్టు గురించి కూడా చెప్పారు. రాష్ట్రం అంతా ప్రాజెక్టులు ఏమయ్యాయో, ఏం జరిగాయో చర్చ చేద్దాం. ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం. రైతులు బాధలలో, అవస్థలలో ఉన్నారు. పెట్టిన పెట్టుబడులు పూర్తిగా పోయాయి. చేతి వృత్తుల వారు అవస్థలలో ఉన్నారు. చేనేత కార్మికులు బాధలు పడుతున్నారు. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఆకలి చావులు పెరుగుతున్నాయి. తాత్కాలికంగా వీరికి ఏం చేయగలుగుతారు? ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం, సీడ్ ఇవ్వడం, పెన్షన్సు ఇవ్వడం వంటివి చేసి, పేద రైతులను ఆదుకోవాలని మరొకసారి డిమాండు చేస్తున్నాము.

శ్రీమతి జి. చరిత (నందికొట్కూరు) : అధ్యక్షా, మా నందికొట్కూరు నియోజకవర్గంలో మొదట వర్షాలు బాగా ఉన్నందున రైతులు దాదాపు 1500 ఎకరాలలో మినప పంటను వేసుకున్నారు. మినప పంటకు సంబంధించి, టి-9 విత్తనాలను ఎ.పి. సీడ్స్ వాళ్లు సప్లయి చేయడం జరిగింది. ఆ విత్తనాలు వేశాక రైతులు నాలుగు సార్లు నీళ్లు పెట్టారు. మందులు వేశారు. మొక్కలు బాగా వచ్చాయి గానీ, 70 రోజులైనా పూత రాలేదు. కాయలు కూడా లేవు. సైంటిస్టులు పరీక్షించి, ఈ విత్తనాలు ఫెయిల్ అయ్యాయని డిసైడ్ చేయడం జరిగింది. కరువుతో వచ్చిన నష్టం అయితే అది ప్రకృతి కలిగించిన నష్టం అని అనుకుంటాము. కాని మా నందికొట్కూరు నియోజకవర్గంలో రైతులకు కలిగిన నష్టం ఎ.పి. సీడ్స్ కార్పొరేషన్ వారి వల్ల జరిగింది. ఒక్కొక్క రైతుకు దాదాపు ఎకరానికి రూ.8 వేలు నష్టం వచ్చింది. కాబట్టి ప్రభుత్వం వారు స్పందించి, మా రైతులకు ఎకరానికి కనీసం రూ.5 వేలు నష్టపరిహారం చెల్లించి, రైతులందరినీ ఆదుకుని, న్యాయం చేయాలని మీ ద్వారా గౌ. మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు) : అధ్యక్షా, నందికొట్కూరుకే కాదు, ఆళ్లగడ్డ, కర్నూలు, నంద్యాల ఇలా అన్ని చోట్లా వేలాది ఎకరాల పొలాలను దున్నుకుని ఎరువులు వేసుకుని, 70 రోజులు ఆశతో ఎదురు చూస్తే, పూత రాకుండా, పంట రాకుండా రైతులకు చెంపదెబ్బతో బాటు గోడ దెబ్బ కూడా తగిలినట్లు అయింది. అందువల్ల వారికి రూ.5 వేలు నష్టపరిహారం చెల్లించాలి. ఎందుకంటే, మేము మల్టీ నేషనల్ సీడ్ గురించి చెప్పడం లేదు. అవి ఎ.పి. సీడ్స్ కార్పొరేషను నుంచి ఇచ్చారు.

మా కె.సి. కెనాల్ నుంచి కొన్ని మండలాలకు నీరు పారుతూ ఉంటే, మరి కొన్ని మండలాలు కరువుతో ఉండి రైతులు దైన్య పరిస్థితిలో ఉన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కర్నూలు జిల్లాకు కూడా వర్తింప జేసి, అక్కడ ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు సీడ్ కార్పొరేషను ద్వారా కొనుగోలు చేసిన విత్తనాలు పూత కూడా రాలేదని అన్నారు. బిల్లు ఉంటే ఎక్కడ సీడ్ కొన్నప్పటికీ దాని ద్వారా రైతు నష్టపోతే వారికి నష్ట పరిహారం ఇప్పించడానికి ప్రభుత్వం తయారుగా ఉంది. సీడ్ కార్పొరేషను అయినప్పటికీ దానికి మినహాయింపు

లేదు. సీడ్ కార్పొరేషను నుంచి సప్లయి చేపట్టి, నష్టపోతే ఆ వివరాలు తీసుకుని ఖచ్చితంగా నష్టపరిహారం ఇప్పిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Sri Komireddy Ramulu (Metpally) : Hon'ble Speaker Madam, now there are only one or two issues laid before the Government. There are in all 57 Mandals in Karimnagar. Out of 57 Mandals, 56 Mandals are declared as dought hit Mandals except Metpalli. Only Metpalli was not declared as drought hit Mandal. Whether that would be declared this time or not, has to be clarified first.

For drinking water, I have sent some representation to forward to the Hon'ble Chief Minister. Kindly forward the same. As far as Rural Employment Generation Scheme is concerned, this is an excellent programme. This has to be implemented in toto, I request the Hon'ble Revenue Minister to get this implemented in my Constituency. As far as the Rural Migration is concerned, now the Government has to depend mostly on Government of India. Let there be some Railway Projects and some other Government of India projects be taken up here for example, laying of railway line from Karimnagar to Nizamabad via Metpally Railway line. if that is started migration would be stopped. I request that as far as migration is concerned, you must create employment. For employment creation we have to depend upon the Government of India. I request the Hon'ble Chief Minister through you Madam, that if you take up the this side of the Ring Road you can also take up that side. About Metpalli Rural Water Supply in Karimnagar district, Mr.Parthasarathy, the then District Collector has really done a good job . 5 కోట్ల రూపాయలు డ్యూస్ ఉండేవి. అవి పే చేయమని మనవి చేస్తున్నాను. 57 మండలాల్లో 56 మండలాలలనే డిక్లేర్ చేశారు. Only one mandal has not been declared . What is the scientific method involved is no known. Thank You .

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) : స్పీకర్ సర్, తెలంగాణా ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో కరువుకు గురై అష్టకష్టాలు పడుతున్న రైతాంగానికి ఎకరానికి రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకూ నష్ట పరిహారం చెల్లించాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

రెండవది, కరువు ప్రాంతంలో ఉండే విద్యార్థులకు గతంలో ఉండే ఫీజు డ్యూస్ క్లియర్ చేయాలి. ఈ సంవత్సరం కరువుకు గురైన మండలాల్లో విద్యార్థులకు ఫీజు మాఫీ చేయాలని డిమాండు చేస్తున్నాను.

మూడవది, గతంలో కరువు వచ్చిన చోట డ్రింకింగ్ వాటర్‌ను యుద్ధ ప్రాతిపదిక మీద ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే విధంగా ఈ సారి కూడా పనులు చేపట్టాలి. గతంలో ఉన్న డ్యూస్‌ను అన్నిటినీ క్లియర్ చేయాలని మనవి చేస్తున్నాను.

నాల్గవది, కరువు ప్రాంతాలలో చెరువులు, కుంటలు మరమ్మతులు చేయడానికి ఈ సారి అవకాశం ఉంది. లేకపోతే ఒకే వర్షానికి నిండిపోయి, తెగిపోయే అవకాశం ఉంది. కాబట్టి అటువంటి కుంటల మరమ్మతు యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలి.
మ . 1 . 50

5 వ విషయం . మనం కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేస్తున్న మండలాల్లో, గ్రామాలలో ఒకేసారి 30, 40 సెంటీమీటర్ల వర్షం పడినపుడస వర్షపాతం మీద ఆధారపడిన కరువుప్రాంతాలుగా డిక్లేర్ చేస్తున్నారు .

అయితే అక్కడ పంటలు పండుతున్నాయా లేదా అనే విషయం మీద ఆధారపడి కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను . చివరగా ఈ కరువు ప్రాంతాలలో రైతాంగానికి ఇచ్చిన రుణాల మీద వడ్డీ, అంటే గతంలో ఉన్న వడ్డీ కూడా టోటల్‌గా మాఫీ చేయాలనీ, రీ షెడ్యూల్ చేయాలనీ, ఫ్రెష్‌గా లోన్స్ ఇవ్వాలని తమరిద్వారా మనవిచేస్తున్నాను .

శ్రీ ఎస్ మారుతి (చొప్పదండి) : మేడమ్, ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని ఎనౌన్స్ చేసినందుకు, ఆ ఫిగర్స్‌ను సరిపెట్టుకోడానికి చెప్పినమాటేగానీ, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌లో నవంబరులో తాడిపూడిగానీ, పుష్కర, అలీసాగర్ గానీ ఇప్పుడు 53 వేల ఎకరాలకు అలీసాగర్‌కు నవంబరు ఎండింగ్‌కు ఇస్తామని అంటున్నారు . లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఖరీఫ్‌లో తీసుకుంటామని చెప్పారు . ఖరీఫ్‌లో లేకపోతే వచ్చే ఖరీఫ్‌కు అంటే బాగుండేది, సెకండ్ క్రాప్‌కు ఇస్తామని అంటున్నారు . దీనివలన ఎస్ఆర్ఎస్‌పి మొదటిస్టేజ్‌కు ఎఫెక్ట్ అవుతుందా లేదా ? అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఫార్ములేట్ చేసింది ఖరీఫ్ సీజన్‌లో నీళ్లు ఇవ్వడానికి మాత్రమే . ఇప్పుడు నవంబరు ఎండ్‌లో సెకండ్‌క్రాప్‌కు అంటున్నారు . అదే మాదిరిగా సెకండ్‌క్రాప్ గోదావరి ఏరియాకు కూడా ఎఫెక్ట్ అవుతుంది కాబట్టి నెక్స్ట్ క్రాప్‌కు ఇస్తే బాగుంటుంది . ఒక ఇంజనీర్‌గా లేట్ అయినందుకు నేను అర్థం చేసుకోగలను . ఈ ఫిగర్స్ ఏడున్నర లక్షల ఎకరాలకు ఇస్తామని చెప్పింది చేపట్టడానికి చెప్పారు గానీ ఇది కరక్టు కాదు . ఏ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అయినా ఖరీఫ్‌లోనే చేపట్టాలి . దానివలన ఎస్ ఆర్ ఎస్ పి , మొదటి స్టేజ్‌కు ఎఫెక్ట్ అవుతుంది, తాడిపూడి పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ నవంబరు నెలలో మీరు తీసుకుంటే గోదావరి సెకండ్ క్రాప్‌కు ఎఫెక్ట్ అవుతుంది కాబట్టి దానికి క్లారిఫికేషన్ ఇవ్వాలని నేను కోరుతున్నాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఖరీఫ్ మీద మంత్రిగారు సుదీర్ఘంగా సమాధానం చెప్పారు . అయితే కరువు బారిన పడి ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు, వాళ్లకు సంబంధించిన అంశాల మీద వారి సమాధానంలో ఏదీ చెప్పలేదు . వరదలలో కొట్టుకుపోయి, చనిపోయిన వారికి ముఖ్యమంత్రిగారు రు 50 వేలు, ప్రధానమంత్రిగారు రు . 1 లక్ష ప్రకటించారు . ఈ కరువు వలన ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లకు సంబంధించి నిన్న, మొన్న రెండు మూడు రోజులు మా సిపి ఐ ప్రతినిధి బృందం రాష్ట్రంలో తిరిగి అనంతపూర్‌లో 11, కర్నూలులో 7, చిత్తూరులో 1 కరువు వాతన పడి ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా సమాచారం తేవడం జరిగింది . ఈ రకంగా కరువుకు బలైన వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తుందా ? రెండవ పాయింట్ కొంతమంది విత్తనాలు వేసుకోలేదు . వారికి సంబంధించి ఉపాధి కల్పించడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారు ? విత్తనాలు వేసుకుని నష్టపోయిన వాళ్లకు నష్టపరిహారం ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఏ రకమైన ప్రణాళిక ఆలోచిస్తున్నారు ? మూడవ పాయింట్ పెట్టిన పెట్టుబడులు నష్టపోయారు, అప్పుల పాలయ్యారు . మన రాష్ట్రంలో ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న విషయం నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు . ఇప్పుడు మనం ఆగష్టు ఆఖరులో ఉన్నాము . వర్షాలు పడవు అని చెప్పడానికి వీలులేదు . వర్షాలు పడడానికి అవకాశం ఉండవచ్చు . వర్షం పడితే పెట్టుబడి సమకూర్చుకోడానికి , ఇచ్చిన అప్పులు రీ షెడ్యూల్ చేసి కొత్తగా అప్పులు, పెట్టుబడికి సరిపడే విధంగా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందా ? అని తమద్వారా అడుగుతున్నాను . కంటిన్యుయస్‌గా మూడు నాలుగు సంవత్సరాల నుండి కరువుగా ఉన్న ప్రాంతాలలో రైతుల అప్పులు రద్దుచేయడం ద్వారా ఇది రైతు ప్రభుతం అనే నిర్వచనాన్ని రుజువు చేసుకోడానికి ఈ ప్రభుత్వం

ప్రయత్నం చేయాలని తమరిద్వారా కోరుతున్నాను . 23 జిల్లాల్లో కరువు ఉంది, నిజంగానే 13 జిల్లాల్లో తీవ్రంగా ఉంది . మిగతా 3, 4 జిల్లాల్లో తప్ప 19 జిల్లాల్లో కరువు ఉన్న పరిస్థితి ఉంది . ఇప్పుడే కరువు నిర్ధారణ చేయలేమని మంత్రిగారు చెప్పారు కాబట్టి ఆ విషయంలోకి లోతుగా వెళ్లదలచుకోలేదు . కాబట్టి కరువు ఉందని ఒప్పుకోవాలి . నిర్ధారణ చేయడానికి టైం ఉంది కాబట్టి ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుని ఆల్‌పార్టీ మీటింగ్స్, జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసి కరువు అంచనా వేయడానికి సీరియస్‌గా ప్రయత్నం చేస్తే మంచిది . పశు గ్రాసానికి విత్తనాలు సరఫరా చేస్తున్న పరిస్థితి తెలుసుకున్నాను . దానికి సంబంధించి ప్రయత్నం చేయాలనీ, చేతివృత్తుల వారు, కూలీలకు సంబంధించి పని కల్పించడానికి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 13 జిల్లాల్లో అమలు అవుతున్నాయి . దానికి కొన్ని అవరోధాలు , నిబంధనలు అడ్డుగా వున్నాయి . కొన్ని చెక్ డ్యాంలు, కాంటూర్స్ కందకాలు వంటివి మాత్రమే ఉన్నాయి, రహదారులు, రోడ్లు వంటివి లేకపోవడం వలన కూలీలకు కావలసిన పని దొరికే పరిస్థితి లేదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయి కాబట్టి జాతీయ గ్రామీణ ఉఫాధి పథకం ద్వారా అందరికీ కూలి కావాలని ఇచ్చే పధ్ధతిలో రెవ్యూ చేశాను . దానిని అందరికీ ఉపయోగ పడే విధంగా ఆల్‌పార్టీ సలహాలు తీసుకుని చర్యలు తీసుకుంటే బాగుంటుంది . లేని జిల్లాల్లో దీనిని వర్తింపచేయడానికి అవసరమైన ఉపాధి కూలీలకు కలుగజేసి వారిని ఆదుకోడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ? మంచినీటికి ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో సమస్యలు ఉత్పన్నం కావడం జరిగింది . కొన్ని జిల్లాల్లో బోర్లు 5 వేల పైన డ్రై కావడం జరిగింది . ఇంకా చాలా ఎండిపోతున్నాయి . వాటర్ సప్లయి స్కీములు కూడా బావులు ఎండిపోతున్నాయి కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని, గతంలో నేను రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రశ్న వేశాను . ముఖ్యమంత్రిగారిని కలిసి వివరణ ఇచ్చాము . మొదటి ప్రజాపథంలో 2005 లో వర్క్స్ కంప్లీటెడ్, బిల్స్ నాట్ పెయిడ్ ఏదయితే ఉన్నాయో కొన్ని జిల్లాల్లో పెండింగ్ బిల్స్ ఇప్పటివరకు ఉన్నాయి . అప్పటి కరువు బిల్స్ ఇవ్వని పరిస్థితి ఉంది కాబట్టి ఆ బిల్స్ తక్షణమే ఇవ్వకపోతే ప్రభుత్వంపైన విశ్వాసం ఉండదు . ఇప్పుడు కూడా బిల్స్ ఎప్పటికప్పుడే పేమెంట్ చేసే విధంగా ఉండాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను . విద్యార్థులు ఫీజులు ఏదైతే చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారో వారికి కూడా ఫీజు మాఫీ చేయాలని కోరుతున్నాను . కరంటు 7 గంటలు ఇస్తున్నామని అంటున్నారు . రాత్రి 4 గంటలు, పగలు 3 గంటలు ఇస్తున్నారు, ఈ టైమింగ్స్ వలన ఇబ్బందుల పాలవుతున్నారు . దీనిని కనీసం 9 గంటలు పెంచడానికి , గతంలో 9 గంటలు ఉండేది, ఆ ప్రభుత్వకాలంలో వచ్చింది కాబట్టి కొనసాగిస్తున్నారు, ఇప్పటికైనా కొన్నిచోట్ల భూగర్భజలాలు వచ్చి రైతాంగానికి వెసులుబాటు ఉన్నచోట ప్రభుత్వం తప్పకుండా టైం పెంచాలని అడుగుతున్నాను . ఈ రకమైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా డ్రౌట్ మీద సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది . వరదలు అకస్మాత్తుగా కనపడతాయి . కరువు కనిపించదు . ఒకరకంగా మనిషికి హై బిపి వరదలయితే, లో బిపి కరువు లాంటిది, లో బిపి కనపడదు, మనిషి చనిపోయే వరకు తెలియదు . హై బిపికి వెంటనే సింప్టమ్స్ తెలుస్తాయి . కాబట్టి నేను కోరేది, వరదను సీరియస్‌గా తీసుకున్నట్లు గానే కరువు విషయంలో సీరియస్‌గా తీసుకుని, రైతాంగం, కూలీలు, చేతివృత్తుల వారికి సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి తమరిద్వారా నేను చెప్పిన డిమాండ్స్‌కు సమాధానం ఇప్పించాలని కోరుతున్నాను .

మ.2.00

( సి.పి.ఎం . సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, ఇప్పుడు మంత్రిగారు మాట్లాడిందీ నిజమే, ముఖ్యమంత్రి గారు మాట్లాడిందీ నిజమే. కాని వారు చెప్పిన దాంట్లో క్లారిటీ రాలేదు. ముఖ్యమంత్రి గారు దీర్ఘకాలిక కరువు నివారణా చర్యల గురించి చెప్పారు. దాని మీద ఒకటి రెండు క్లారిఫికేషన్లు రావాలి. మంత్రిగారేమో తాత్కాలిక చర్యల గురించి చెప్పారు. అయితే అవి కాగితాల మీదా లేవు, క్షేత్ర స్థాయిలోనూ లేవు, ఎక్కడా లేవు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రణాళిక తయారైందని మంత్రిగారు చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి, వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన జిల్లాలలో అవి ఎక్కడున్నాయి ? మేము నిన్న డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో చర్చించాము, గ్రామాలలో తిరిగాము, కాని అవి ఎక్కడా కనపడలేదు. మాటలు మాత్రం కోటలు దాటుతాయి కాని, రైతుకు పని కావడం లేదు. దాని గురించి చెప్పాలి.

ఇక విత్తనాలకు సంబంధించి, కల్తీ విత్తనాల గురించి కాని, ప్రత్యామ్నాయ విత్తనాల గురించి కాని వ్యవసాయాధికారుల దగ్గర ఆవగింజంత ఆలోచన లేదు. ఏమి చెప్పినా, పొద్దుతిరుగుడు గురించే చెబుతారు. ఎవరికి కావాలి ? దాదాపుగా 90 శాతం వ్యవసాయ మంత్రి గారి జిల్లాలోనే విత్తనాలు వెయ్యలేదు. దానికేమి చెబుతారు ? రాష్ట్రంలో సుమారుగా 30 నుంచి 35 శాతం భూమిలో రైతు నాగలి కట్టలేదు. దానికేమి చెబుతారు ?

చేతి వృత్తులకు సంబంధించి, ప్రత్యేకంగా నేత, గీత, కంసాలి, రజక వృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి అంత్యోదయ కార్డులు తేవడానికి వీలుంది. కరువు వాత పడిన చేతి వృత్తుల వారికి ఇవ్వడానికి వీలుంది. ఆ పని ప్రభుత్వం చేస్తుందా లేదా ? 13 జిల్లాలలో కరువు వుందని అంటున్నారు. మీరు చెప్పని జిల్లాలలో కరువు వుంటే ఏమి చేస్తారు ? ఆ జిల్లాలను ఏ విధంగా వాడుకుంటారు ? వారికి కరువు పెన్షన్లు ఇస్తారా లేదా ? కరువు పెన్షన్లను వెంటనే ఇప్పించే ఏర్పాట్లను చేయించాలని కోరుతున్నాను.

విద్యార్థులకు సంబంధించి ఫీజుల గురించి ఆలోచిస్తున్నారట. వారి తల్లితండ్రుల దగ్గర ఐదు పైసల బిళ్ల లేదు. మీరు రీ-ఎంబర్స్‌మెంట్ చేస్తున్నారా లేదా ? ప్రైవేటు కాలేజీలలో చదువుకునే వారి గురించి ఏమి చేస్తారు ? వారిని ఆదుకుంటారో లేదో చెప్పాలని కోరుతున్నాను. ఇక విద్యుత్ గురించి 7 గంటలు నిరంతరాయంగా ఇస్తామని చెబుతున్నారు. విద్యుత్ శాఖా మంత్రి గారు ఇక్కడే వున్నారు. మనం రైతు రాజ్యమని చెబుతున్నాము. విద్యుత్ కొనే పరిస్థితే లేదు. విద్యుత్ సరఫరాను కనీసం 4 గంటల పాటు పెంచడానికి మీకేమి ఇబ్బందండీ ? వెసులుబాటు వున్న చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ప్రభుత్వం ఆలోచన. వీలున్న చోట్ల ఇవ్వడానికి మీకేమి బాధ ?

ఉన్న కరువు జిల్లాలను ఎనాలిసిస్ చేసి, రెవిన్యూ, అగ్రికల్చర్ అధికారులతో పూర్తిగా విశ్లేషణ జరిపి, మండలాలవారీగా ఇవ్వాలి. మొత్తం రిపోర్టు తప్పుల తడక అని చెబితే మంత్రిగారు ఒక్క మాటా చెప్పలేదు. దీర్ఘకాలిక చర్యల గురించి మంత్రిగారు చాలా విషయాలను గురించి చెప్పారు. ముఖ్యమంత్రి గారికి ఒక్క మాట విన్నవిస్తున్నాను. ముఖ్యమంత్రి గారి వెనుకనే వున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని అడగమని చెబుతున్నాను. ఎస్.ఎల్.బి.సి. కి సంబంధించి కనీసం 30 చెరువుల ద్వారా దాదాపు 10000 ఎకరాలకు నీరు రాకుండా అడ్డంకిగా వున్నది ఎవరు ? ఉదయ సముద్రానికి షట్టర్స్ పెట్టకుండా ఆ ఎం.ఎల్.ఎ. అడ్డం పడుతున్నారని నిన్న డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో చెప్పిన పరిస్థితి వుంది.

ప్రొద్దున్న లేచిన దగ్గర నుంచీ ఆయన ముఖ్యమంత్రి గారి దగ్గరే వుంటాడు. ఇంత చిన్న విషయంలోనే ఈ మాదిరిగా వుంటే, పోలవరం ప్రాజక్ట్‌ను తీసి పారేస్తామని అంటే, కూట్లో రాళ్లు తీయలేనివాళ్లు ఏట్లో రాళ్లు తీస్తారా ? విమర్శించడానికి కాదు. ఎస్.ఆర్.ఎస్.పి. కి సంబంధించి, తెలుగుదేశం కాలంలో పెద్ద కాల్వలు త్రవ్వించారు. తుంగతుర్తి, సూర్యాపేటకు సంబంధించి, 2 కిలో మీటర్లు మేరకు ప్రభుత్వం రాక్ తీయలేని పరిస్థితులలో వుంది. డబ్బు మొత్తం వారే ఇచ్చి పోయారు. వేలాది ఎకరాలకు నీరు రాకుండా పోయింది. క్షేత్ర స్థాయిలో నిజాలు ముఖ్యమంత్రి గారికి చేరడం లేదు. కాగితాల మీద లెక్కలే ముఖ్యమంత్రి గారికి చేరుతున్నాయి.

జలయజ్ఞంలో డబ్బులు తీసుకెళుతున్నారు కాని, పనులు కావడం లేదు. అందుకు కారణాలు ఏమిటి ? ఇంతకు ముందు ఐ.డి.బి. మీటింగ్ వుండేది. అసలు ఆ రెవ్వ్యూయే వుండడం లేదు. అధికారులైతే కొంతమంది కూర్చుంటారు, ఎవరెవరికి ఎంతెంత వచ్చింది, ఎంత పోయిందీ అనే లెక్కలే తప్ప, ప్రాజక్ట్‌లకు సంబంధించి దీర్ఘకాలికంగా జరుగవలసిన పనులు జరగడం లేదు. ఈ రకంగా అవరోధం వుంది, ప్రాజక్ట్‌లను గురించి పట్టించుకోని పరిస్థితి వుంది. ప్రాజక్ట్‌లలో అవకతవకలు జరుగుతున్నాయి. దీర్ఘకాలికంగా తీసుకున్న చర్యలను గురించి చెప్పవలసిన పరిస్థితులు వున్నాయని, ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ) : అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లుగా ఆ గ్రామాన్ని వెకేట్ చేయించడానికి గ్రామస్తులు కూడా ఒప్పుకున్నారు, రీహాబిలిటేషన్ కూడా ఆ గ్రామంలో ఇప్పించాము. నోముల నర్సింహయ్య గారి పార్టీకి సంబంధించిన నాయకులు ఆ గ్రామస్తులు అందరినీ తీసుకొనిపోయి, కలెక్టర్ ఆఫీస్ దగ్గర సమావేశ పరచి, కొత్త ప్యాకేజ్ ఇప్పిస్తామని చెప్పి, ఆ గ్రామాన్ని ఖాళీ చేయించకుండా చేసారు. ఇక్కడకు వచ్చి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆపాడని అంటున్నారు. వారు ఎంత అబద్ధాలకోరో ఇప్పుడు తెలిసిపోయింది. నేను బయట టి.వి.లో చూసి వచ్చాను. ఇంతకంటే అబద్ధాలకోరు వుండరు. మేము నేరుగా ఆ గ్రామానికి వెళ్లాము. వారికి రీహాబిలిటేషన్ కొరకు ఒక గ్రామం ఏర్పాటు చేసాము. వారిని షిఫ్ట్ చేయడానికి ఒప్పించిన తరువాత మొన్న జరిగిన లోకల్ ఎలక్షన్లకు ముందర ముఖ్యమంత్రి గారు నాగార్జునసాగర్ వస్తే, అక్కడకు వారి నాయకులు రైతులను తీసుకొచ్చి రిప్రజెంటేషన్ ఇప్పించారు. పరిశీలిస్తామని చెప్పిన తరువాత కూడా వారు రైతుల చేత అక్కడ వంటలు వండించారు. నోముల నర్సింహయ్య గారు ఈ రకంగా మాట్లాడడం నాకు చాలా బాధనిపిస్తోంది. ముఖ్యమంత్రి గారు కొత్త ప్యాకేజ్ ఇచ్చారు. క్రింది వరకూ నీరు వెళ్లడం లేదు కాబట్టి శాశ్వత పరిష్కారానికై శ్రీశైలం ద్వారా సొరంగ మార్గాన్ని నిర్మిస్తున్నాము. అది గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, వెంకటరెడ్డి గారి గురించి నేను అదనంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇరిగేషన్ పనులకు సంబంధించి, ఆయన ఏమైనా మాట్లాడితే, తిరిగి మాట్లాడడం నాకే మంచిది కాదనిపిస్తుంది. ఆ రకమైన పనుల గురించి, కాంట్రాక్ట్‌ల గురించీ నేను మాట్లాడను. ఇప్పుడున్న విషయానికి సంబంధించి, నిన్ననే మంత్రి జానారెడ్డి గారు వచ్చారు, మా జిల్లా ఇంచార్జ్ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గారు వచ్చారు. కలెక్టర్ గారినీ, ముఖ్యమంత్రి గారినీ అడగుమంటున్నాము, ఆ షట్టర్స్ బిగించడానికి అవరోధంగా ఎవరున్నారు ? మీరు అనౌన్స్ చేసిన 10000 ఎకరాలకూ నీరు రాకపోవడానికి కారణం ఆ షట్టర్స్

బిగించకపోవడం అవునా కాదా ? నేను ఒకటే చెబుతున్నాను, అసత్యాలు కాని, అబద్ధాలు కాని చెప్పవలసిన అవసరం లేదు.

ఎ.ఎమ్.ఆర్. ప్రాజక్ట్‌కు సంబంధించి, అనేక రకాలుగా తప్పుడు పనులు జరుగుతూ వుంటే, కమ్యూనిస్ట్ పార్టీ వాటిని బయట పెడుతోంది. మేము వారి కాలంలోనూ చెప్పాము, మీ కాలంలోనూ చెబుతున్నాము. పంచాయతీ పెట్టుకున్నది నల్గొండ నియోజక వర్గం, మునిగేది నక్రేకల్లు నియోజక వర్గం. మాకు నీరు రాకుండా పోయింది.
మ.2.10

నీరు మొత్తం ఏట్లో పడి సముద్రపాలవుతోంది. 10 కి.మీ దగ్గరకు వచ్చి నా నియోజకవర్గంలో రాకుండా ఏట్లో పడుతున్నాయి. కలెక్టర్‌గారిని అడిగితే నేను ఏమీ చేయలేను, ఇది ఏమైనా ప్రభుత్వం పరిశీలించాలని చెబుతున్నారు. ఆ విషయం వాస్తవమా కాదాఅనేది ముఖ్యమంత్రిగారు కలెక్టర్‌గారితో మాట్లాడాలి. దామోదర్ రెడ్డిగారు, వెంకయ్యగారు మాట్లాడారు. రెండు కి.మీ. రాయి త్రవ్వకపోవడం వల్ల శ్రీరాంసాగర్‌కి సంబంధించి లక్షలాది క్యూసెక్కులు తుంగతుర్తి, సూర్యాపేట, నక్రేకల్‌లో కొంతభాగానికి రాకుండా పోయాయి. నేను చెప్పేది అసత్యమా? మంత్రులు, అధికార పార్టీ యం.ఎల్.ఏలు ఉన్నారు. దీర్ఘకాల చర్యలకు సంబంధించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఏమి చేస్తున్నారని అనడం కాదు. ఎటు పోతున్నారని అనడం కాదు. క రువుకి అల్లాడుతున్నారు, తుంగతుర్తి, సూర్యాపేటలో నీరు సముద్రంలో కలుస్తున్నాయి. నక్రేకల్లు నియోజకవర్గంలో, నల్గొండ జిల్లాలో ఏ.ఎమ్.ఆర్., నీరు సముద్రంలో కలుస్తున్నాయి. ఇప్పుడు మంత్రిగారు లేరు. లో లెవెల్ కెనాల్ పూర్తి చేయడానికి విఫలమవుతున్నారు. ఎస్.ఎల్.బి.సి, లో లెవెల్ కెనాల్ ముట్టుకోవడం లేదు.నికి లేదు. పైసా లేకుండా 20,000 ఎకరాలకు నీరు వస్తుంది. దానిని పరిశీలించాలని చెబుతున్నాము. కాగితాల మీద పెట్టడం కాదు. క్షేత్ర స్థాయిలో నిజం తెలుసుకోమంటున్నాను. దయచేసి అర్థం చేసుకోకుండా ఏది పడితే అది మాట్లాడడం మంచిది కాదని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) ః ఇన్‌పుట్ సబ్సిడి గురించి చెప్పారు. కొత్తగా అనౌన్స్‌మెంట్ లేదు. 2001నుండి రాష్ట్రంలో అమలు చేస్తున్న విషయం వాస్తవం అవునా, కాదా? గతంలో ఎకరానికి రు.750 చొప్పున 5 ఎకరాలకు రు.3,750 ఇచ్చిన సాంప్రదాయం ఉందా, లేదా? ఇప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి కొత్త రూల్స్ ఫ్రేమ్ చేశారు. దీని కారణంగా రైతులు నష్టపోయే అవకాశం ఉందా, లేదా? ఈ రోజు ఒక్క అనంతపురం జిల్లా తీసుకుంటే గత ఏడాది రు.620 కోట్లు రైతులకు రుణాలు ఇచ్చారు. ఈ సంవత్సరం రు.540 కోట్లు టార్గెట్ పెట్టుకున్నారు. కరీఫ్ సీజన్ లోపల రు.540 కోట్లు బ్యాంకులు అప్పులు ఇవ్వాలనుకుంటే ఇప్పటివరకూ రు.200 కోట్లు ఇచ్చారు. ఇంకా మూడు రోజులు మాత్రమే ఉంది. మిగిలిన రు.240 కోట్లు బ్యాంకులు ఏ విధంగా అప్పులు ఇస్తాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను. రాయలసీమ జిల్లాలో వర్షాలు తక్కువగా వచ్చాయి కాబట్టి క్రాప్ లోన్ ఇవ్వవద్దని అధికారులు బ్యాంకులను బలవంతం చేసిన విషయం వాస్తవం అవునా, కాదా? బిందు సేద్యం గురించి మంత్రిగారు చెప్పారు. 90 శాతం ఉన్న సబ్సిడీని 70 శాతానికి తగ్గించిన విషయం వాస్తవమా? ప్రత్యుమ్నాయ పంటలు వేయడం కోసం చెబుతున్నారు. దానికి సంబంధించి ఈ సంవత్సరం విత్తనాలు ఇచ్చారా, లేదా? కేంద్ర ప్రభుత్వ సహాయం గత సంవత్సరం రు.1200 కోట్లు అడిగాము. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ఎంత సహాయం తెచ్చిందో చెప్పవలసిన అవసరం ఉంది.

కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు చెప్పారు. ఏ.పీ. సీడ్స్ కార్పొరేషన్ నకిలీ విత్తనాలు అందచేసిందని అన్నారు. ఏ.పీ. సీడ్స్ అధికారులు కార్పొరేషన్ వారి మీద నకిలీ విత్తనాలు సరఫరా చేసినందుకు సరైన అజమాయిషీ లేనందుకు ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. రైతుల ఆత్మహత్యలు గత రెండున్నర సంవత్సరాలలో ఎన్ని జరిగాయి? మీరు ప్రకటించిన ప్యాకేజ్ ఎంత మంది చనిపోయిన రైతు కుటుంబాలకు ఇచ్చారు? ఈ సంవత్సరం ఎంత మంది చనిపోయారో సభకు చెప్పవలసిన అవసరం ఉంది. ఇప్పటివరకూ ఈ సంవత్సరం ఎంత పంట నష్టం జరిగింది. ఎన్ని వేల కోట్లు నష్టపోయాము. నష్టపోయింది ప్రభుత్వం గుర్తించిందా? ఇన్‌పుట్ సబ్సిడీ కొత్త నిబంధన 5 ఎకరాలలో పెట్టారు. దానిని తొలగించవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీమతి ఎల్. లలితకుమారి (పలమనేరు) : నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. కరువు అంశం మీద మంత్రిగారు తమ ప్రసంగంలో పశు గ్రాసం కోసం ఆ విత్తనాలు సబ్సిడీలో ఇస్తామని ప్రకటించడం జరిగింది. దానిని కూడా ఈ నెలాఖరు వరకూ చూసి ఆ తరువాత కరువు జిల్లాలుగా ప్రకటించేప్పుడు ఈ ప్రకటన చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతపురం జిల్లా నుండి ఒక సోదర సభ్యులు మాట్లాడారు. పశువుల కబేళాలకు తరలి వెళ్లిపోతున్నాయి. నీరు లేక అల్లాడుతున్నాయి. ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు తరలి వెళ్లిపోతున్నాయి. నా మనసును కలిచివేసిందని చెప్పడం జరిగింది. మంత్రిగారు తమ ప్రసంగంలో ఎవరయితే పాడి పశువుల మీద ఆధారపడి ఉన్నారో అటువంటి రైతులకు ముఖ్యంగా మహిళలకు అన్నారు. మనం మహిళలను ప్రోత్సహిస్తున్నాము. ముఖ్యంగా ఆర్థికంగా దెబ్బతిన్న మహిళలను డ్వాక్రా గ్రూపులలో చేరిన వారికి, పొదుపు చేసుకొని దాచుకున్న డబ్బులతో వారు పాడి పశువులను కొని పోషించుకొనే పరిస్థితిలో ఉన్నవారికి భరోసా ఇచ్చే విధంగా మంత్రిగారు పశు పోషణా శిబిరాలను ఏర్పాటు చేస్తామని అంటారని ఆశగా ఎదురు చూసాము, రైతులు ఎదురు చూస్తున్నారు. కానీ వారిని క్రుంగ తీసే విధంగా విత్తనాలు మాత్రమే సబ్సిడీలో సప్లయి చేస్తామని చెప్పారు. ఇది శోచనీయమైనది. అయితే ఈ రోజు పశు పోషణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని చెప్పకపోవడం ఒక కారణం కాగా, మరొకటి ఎకరాలు ఎకరాలు భూములున్న రైతుల పరిస్థితి అటు ఉంచితే ఒక్క సెంటు భూమి లేని మహిళల పరిస్థితి , రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నాను? వారికి ఏ విధంగా భరోసా ఇచ్చారు? ఒక్క సెంటు భూమి లేని వారు ఆ కుటుంబ పోషణఎలా చేసుకోవాలి, పాడి పోషణ ఎలా చేసుకోవాలి? అటువంటి వారికి, రైతులకు మంత్రిగారు ఏ విధమైన సమాధానం చెప్పలేదు? ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడూ చెప్పలేదు. మా జిల్లా మంత్రిగారు రఘువీరారెడ్డిగారు ఏదో వచ్చి చేతులు దులిపి వారితో సమీక్షా సమావేశాలు జరిపామని ఊరికే తూ తూ మంత్రం చేశారుతప్ప , ముందుగా సమాచారం ఇచ్చి, క్యాలికులేటెడ్‌గా ఎంత ఇవ్వాలని అంటారని అనుకున్నాము. ఎం.ఎల్.ఏల వద్ద సమాచారం తీసుకొని భరోసా ఇస్తారని అనుకుంటే అందరినీ క్రుంగతీసే విధంగా సబ్సిడీలో విత్తనాలు ఇస్తామని చెప్పారు. ఒక్కసెంటు భూమి లేని వారికి, రైతులకు, మహిళలకు ఎటువంటి భరోసా ఇస్తారో చెప్పవలసిన అవసరం ఉంది. చిత్తూరు జిల్లాలో తీవ్రంగా కరువు ఉన్న ప్రాంతంలో పశు పోషణ శిబిరాలు ఏర్పాటు చేయాలని తమద్వారా వారిని కోరుతున్నాను. వర్షాభావ పరిస్థితులు ఉన్న ఈ రోజుల్లో ముఖ్యంగా కరువు అంటే వర్షం లేని ప్రాంతాల్లో బావులు, బోర్లలో నీరు లేనప్పుడు ఏ విధంగా విత్తనాలు వేస్తారు? ఏ విధంగా పశుగ్రాసాన్ని పెంచుకోవాలనేదే నా సందేహం. ఖచ్చితంగా ప్రభుత్వం పశు పోషణా శిబిరాలు ఏర్పాటు చేసి రైతులను, మహిళా రైతులను ఆదుకొనే విధంగా ప్రకటించాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి ఈ అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః జవాబు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో కరువు ప్రాంతాలను ప్రకటించడానికి మనం అనుసరిస్తున్న నిబంధనలుకానీ, ఇప్పటివరకూ ఫోర్స్‌లో ఉన్న నిబంధనలుకానీ వచ్చే నెల చివరకు పరిస్థితులను అంచనా వేసి కరువు మండలాలను ప్రకటించడం జరుగుతుంది. సభ్యులు ఏమైతే సూచనలు చేశారో వాటిని పరిగణనలో తీసుకుంటాము. చేనేత కార్మికులు,వ్యవసాయ కార్మికులు, ఇతరత్రా కొన్ని రాయితీల గురించి ప్రస్తావన చేశారు. గత రెండు సంవత్సరాల నుండి ఇవన్నీ అమలుచేస్తున్నాము. నేడు పరిస్థితులు అంచనా వేసి ఫైనల్ నివేదక అయిన తరువాత తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎవరూ ఆందోళన చెందే అవసరం లేదు. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు సంబంధించి రెండు రకాల కార్యక్రమాలు భారీ ఎత్తున సాగుతున్నాయి. 13 జిల్లాల్లో ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్ జరుగుతుంది. ఫలానా ప్రాంతంలో అక్కడ వర్క్ శాంక్షన్ చేయాలని ఎవరూ అడగవలసిన అవసరం లేదు. ఆ ప్రాంతంలో ఉపాధి లేని కూలీలకు జాబ్ కార్డ్ కోసం అప్లయి చేస్తే చాలు. వారు కోరిన 15 రోజుల్లో పని ఇవ్వడానికి వీలవుతుంది. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం లేదు. అన్ని జిల్లా కలెక్టర్ల దగ్గర నిధులు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించుకునే వారుంటే ఉపయోగించుకునే ప్రయత్నం చేయవలసిన అవసరం యంత్రాంగం మీద ఉంది. అనేక విషయాలు చెప్పారు. పశు గ్రాసం గురించి సభ్యులు చెప్పారు. ఒక స్ట్రాటర్జీని ఇప్పటికే తయారుచేశాము. అవసరమైన విత్తనాలు తయారుచేయడానికి 75 శాతం సబ్సిడీతో ఇవ్వాలనే ప్రయత్నంతో ఆదేశించాము. సంబంధించిన విత్తనాల సంస్థల దగ్గర ప్రొక్యూర్ చేయడం జరుగుతుంది. అన్ని ప్రాంతాలకు సప్లయి చేయబడతాయి. కాంపిటెంట్ ప్లాన్ సిద్ధంగా ఉంది. రైతులకు సంబంధించి ఏమి చేస్తున్నామో స్పష్టంగా చెప్పాము. దీర్ఘకాలిక ప్రణాళిక ఉంది. కరువును ఎదుర్కొనే కార్యక్రమం ఉంది. ఒకవైపు నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్ ఉంది. ఇంకో వైపు రేపు వస్తున్న ప్యాకేజ్‌లో రైతాంగాన్ని భారీ ఎత్తున అడగడానికి అవకాశం ఉంది. అందులో గతంలో చిరిగిపోయిన కుటుంబాలను ఆదుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం రిప్రజెంట్ చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

మ. 2.20

ఈ శాసనసభా సమావేశాలు ముగిసిన తరువాత ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళుతున్నారు. అప్పుడు ఫైనల్ షేప్ వస్తుంది. 16 జిల్లాలను పెద్దఎత్తున ఆదుకోడానికి మొత్తం వస్తుంది.

డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించి అన్ని చర్యలు తీసుకొని, అవసరమైన నిధులను కేటాయిస్తున్నాము. జిల్లాకలక్టర్‌లకు స్వేచ్ఛ ఇచ్చాము. అవసరమైతే ట్రాన్స్‌పోర్టేషన్ చేసైనా నీరు ఇవ్వమని చెప్పాము. ఈ విషయాలన్నింటిలో ప్రభుత్వం శ్రద్ధతో పనిచేస్తోంది. కాంటిన్‌జంట్ ప్లాన్ ఉంది.

ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి సభ్యులు ప్రస్తావించారు. గత శాసనసభ సమావేశాల్లో క్రొత్తగా మీరు ఏమి చేయబోతున్నారని అడిగారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు క్యాటగారికల్‌గా 71/2 లక్షల ఎకరాలకు ఖరీఫ్‌లో నీరు ఇస్తామని, ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తోందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేడు ఆ కార్యక్రమం జరిగింది. జరిగిన తరువాత అది మేమే చేసిన కార్యక్రమమే అని మీరు చెప్పుకొంటున్నారు. రెండున్నర సంవత్సరాల తరువాత, వేలాది కోట్ల రూపాయల ఖర్చు చేసిన తరువాత, ఈనాడు సాగులోకి వచ్చిన భూమికి సంబంధించిన ఆ క్రెడిట్ కూడా మాకు రావాలన్న విధంగా మీరు తాపత్రయపడడం ఆశ్చర్యంగా ఉంది. బయట జనాలు చూస్తున్నారు. ఆశ్చర్యపోతారు. మీ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయి. మీరు అడిగితే

ప్రొద్దున్నే చెప్పడం జరిగింది. రేపు రాబోయే ఖరీఫ్‌కి 71/2 లక్షల ఎకరాలకు భూమి సాగు తీసుకు వచ్చేందుకు చేసే ప్రయత్నమే ఇదని తెలియజేస్తున్నాను.

మారుతి గారు మాట్లాడుతూ, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు ఇందులో పెడుతున్నారు. ఆయకట్టు దెబ్బ తింటుందేమో అని అన్నారు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు. తప్పనిసరిగా ఆలోచిస్తాము. ఆయకట్టు దెబ్బతినకుండా ఉండేట్లు ప్రయత్నాల్ని టెక్నికల్ పీపుల్‌తో కూర్చొని సంబంధిత మంత్రి ప్లాన్ చేస్తారు. ఇవన్నీ అభ్యంతరాలు కావు. స్పష్టంగా ఒక సీజన్‌కి ఇంత ఆయకట్టు ఇస్తామన్న సందర్భంలో, ఇవ్వలేదంటే ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకొంటున్న ఇరిగేషన్ రంగం ఎంత ఖచ్చితంగా అమలు చేస్తుందో అని చెప్పడమే తప్ప, ఒక ఎకరం తగ్గింది, ఒక ఎకరం పెరిగింది అన్నది కాదు. ఈ ప్రభుత్వం ఏదైతే పెద్ద ప్రాధాన్యత పెట్టుకొందో స్పష్టంగా మేము వేసుకొన్న అంచనాల ప్రకారం, ఖర్చు చేస్తున్నమేరకు, లక్ష్యంలో కూడా చేరుతున్నామన్న విషయాన్ని చెప్పే ప్రయత్నంగానే నేడు ప్రధానంగా సభానాయకుడు చెప్పడం జరిగింది. ఆయకట్టు ఎక్కడైనా దెబ్బతింటోందన్న విషయన్ని మీరు గుర్తిస్తే, తప్పకుండా సంబంధిత మంత్రి ఉన్నారు. అధికారులతో కూడా మాట్లాడదాము. ఎక్కడా ఒక్క ఎకర ఆయకట్టు కూడా దెబ్బతినకుండా చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను. డ్రౌట్ వన్స్ డిక్లేర్ చేసిన తరువాత, మీరు చెప్పిన అనేక మెజర్స్ తీసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఉంది. తప్పకుండా, అన్ని విధాల అన్ని వర్గాల వారిని ఆదుకోవాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తోందని మనవి చేస్తున్నాను.

ఛైర్‌పర్సన్ :- ప్రొటెస్ట్ చెపుతారా. చంద్రబాబునాయుడు గారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మా ప్రొటెస్ట్‌పైన వారు ప్రొటెస్ట్ చేసే విధంగా ఉన్నారు. కరువు బాధితులను ఆదుకోమని మంత్రి గార్కి ఎన్నిసార్లు చెప్పినా, ముఖ్యమంత్రి గార్కి ఎన్నిసార్లు రిక్వెస్ట్ చేసిన లాభం లేకపోయింది. వర్షాలు పడుతాయని చెప్పారు. ఇప్పుడు వర్షాలు పడినా పంటలు తిరిగి రావు. వేరుశెనగ మళ్లీ వేయలేరు. ఎండిపోయిన చెరకు పంట మళ్లీ రాదు. అందుకని స్పష్టంగా చెపుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ ఐదు ఎకరాల ఉన్న అందరికి ఇస్తుండేవారు. దానిని మీరు తీసివేశారు.

ఛైర్‌పర్సన్ :- మీరు ప్రొటెస్ట్ చెప్పండి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- రైతులందరికీ 5 ఎకరాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విషయంలో ఎటువంటి అభ్యంతరం లేదు. Already, instructions have been given. అందరు రైతులకు పెద్ద రైతులకు కూడా up to a level of Ac.5 ఇస్తున్నాము.

ఛైర్‌పర్సన్ :- మీరు ప్రొటెస్ట్ చెప్పండి. లేకపోతే అడ్జర్న్ చేయాల్సి వస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ముఖ్యమంత్రి గారు ఒప్పుకొన్నందుకు సంతోషం. అబినందిస్తున్నాము. 2004వ సంవత్సంలో అనంతపూర్‌లో గాని, 2005లో రాష్ట్రమంతా ఇన్‌పుట్ సబ్సిడీ చాలా వరకు పెండింగ్ ఉంది. అది ఇవ్వాలని కోరుతున్నాము. దాని విషయంలోచెప్పలేదు. మేము వడ్డీ మాఫీ

పూర్తిగా చేయమని రిక్వెస్ట్ చేశాము. అది చేయనందుకు నిరసన తెలియజేస్తున్నాను. అలాగే విద్యుత్‌ని ఇతర రాష్ట్రాలకు అమ్ముదామనుకొంటున్నా దాన్ని కొనే వారు లేరు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిశాయి. హైడల్ విద్యుత్ వచ్చింది. ఈ కరువు కాలంలో కనీసం 12 గంటలపాటు విధ్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నాను. అలా చేయడానికి మీరు ఒప్పుకోనందుకు నిరశన తెలియజేస్తున్నాను. అలాగే కరువు వచ్చింది. రోశయ్య గారు చికెన్ గున్యా లేనే లేదని అంటున్నారు. చికెన్ గున్యా చాలా తీవ్రంగా ఉంది. చాలా మంది అవస్థపడుతున్నారు. వారు పనిచేసే పరిస్థితిలో లేరు. వారికి కనీసం పది కేజీల బియ్యం చొప్పున ఇవ్వాలి. 20 లక్షల పెన్షన్స్ ఇవ్వమన్నాము. కరువు పెన్షన్స్ కోసం పేద కుటుంబాల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ కొన్ని జిల్లాలకు ఉంది. కర్నూలు జిల్లాకు ఆ స్కీమ్ లేదు. కనీసం పేద వారిని ఆదుకోనందుకు నిరసన తెలియజేస్తున్నాను.

ఛైర్ పర్సన్ :- ప్రొటెస్ట్ చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- రాష్ట్రంలోపేద విద్యార్థులు ఉన్నారు. వారి ఫీజు మాఫీ చేయాలని చెప్పాము. రైతులకు కొంత వరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేదే ఇస్తున్నారు తప్ప కొత్తగా ఇవ్వడం లేదు. ఇంట్రస్ట్ మాఫీ చేయడం లేదు. కరెంటు ఇవ్వకపోవడానికి నిరసనగా, పేద వారికి ఉపాధి కల్పించడం కోసం ........

CHAIRPERSON : The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 2.27 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 29th August, 2006.)